ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698



తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

సోమవారం 01.12.2025 | సంపుటి :12 సంచిక : 132 | పేజీలు :12 వెల : రూ. 4/-

RNI NO.TELTEL / 2013 /50370

హైదరాబాద్ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్









తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ విజన్ - 2047 డాక్యుమెంట్‌ను ఆవిష్కరిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్‌బాబు, ఉత్తమ్, దామోదర రాజనర్సింహా, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు



## అద్భుతమైన విజన్ డాక్యుమెంట్‌తో రాష్ట్రం

# దూసుకెళ్తోంది

**లక్షలాది మందిని భాగస్వాములను చేస్తున్నాం**

**దేశంలో మన వాటా పది శాతం చేరేలా చర్యలు**

- గత అనుభవాల నుంచి భవిష్యత్తు ప్రణాళికలు రూపొందిస్తున్నాం
- 2047 నాటికి 3 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం
- పారదర్శక విధానలతో అద్భుతమైన పాలసీ
- తెలంగాణను 3 విభాగాలుగా విభజించి ప్రణాళికబద్ధమైన అభివృద్ధికి చర్యలు
- తెలంగాణ రాష్ట్రానికి మరిన్ని విమానాశ్రయాలు రానున్నాయి
- హైదరాబాద్ - మచిలీపట్నం వరకు గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేకి కేంద్రం సూత్రప్రాయంగా అంగీకారం
- డిసెంబర్ 8, 9 తేదీల్లో తెలంగాణ రైజింగ్ సదస్సు
- డిసెంబర్ 9వ తేదీన విజన్ డాక్యుమెంట్ విడుదల
- వివరాలు వెల్లడించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

### ప్రధాని మోదీ, రాహుల్‌ను ఆహ్వానిస్తున్నాం

- స్వయంగా ఆహ్వానించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- అన్ని రాష్ట్రాల సీఎంలు, పారిశ్రామికవేత్తలు, క్రీడాకారులు, ఇతర రంగాల ప్రముఖులను కూడా..
- ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో ఆహ్వాన కమిటీ

2 లో..

**హైదరాబాద్(జనంసాక్షి):**గత అనుభవాల నుంచి నేర్చుకున్న పాఠాలతో భవిష్యత్తు ప్రణాళికలు రూపొందిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పారదర్శక విధానలతో అద్భుతమైన పాలసీని జాతికి అంకితం చేయనున్నట్లు తెలిపారు. తెలంగాణ బలమైన ఆర్థిక రాష్ట్రంగా నిలదొక్కుకునేందుకు విజన్ డాక్యుమెంట్‌ను తయారు చేస్తున్నట్లు వెల్లడించారు. మిగతా 2లో..

### తెలంగాణలో 66 సివిల్ జడ్జి పోస్టుల భర్తీకి

# నోటిఫికేషన్



**దరఖాస్తులు ఆహ్వానించిన హైకోర్టు • గడువు డిసెంబర్ 29**

**హైదరాబాద్(జనంసాక్షి):**తెలంగాణలో 66 సివిల్ జడ్జి పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది. ఈ పోస్టుల కోసం డిసెంబర్ 8 నుంచి 29వ తేదీ వరకు తెలంగాణ హైకోర్టు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానించనుంది. అర్హులైన అభ్యర్థులు డిసెంబర్ 29న రాత్రి 11.59 గంటల వరకు దరఖాస్తు చేసుకోవచ్చని అధికారులు తెలిపారు. నియామక పరీక్ష తేదీలు, సమయం, హాల్‌టికెట్ల డౌన్‌లోడ్, కంప్యూటర్ ఆధారిత పరీక్షకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని త్వరలోనే హైకోర్టు అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచనున్నారు. అందువల్ల అభ్యర్థులు ఎప్పటికప్పుడు వెబ్‌సైట్‌ను చెక్ చేసుకోవాలని సూచించారు.

# నేటి నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు


## 'సర్',ఢిల్లీ పేలుడుపై చర్చ జరగాల్సిందే..

- విదేశాంగ విధానం, రైతుల సమస్యలు, దిల్లీ వాయు కాలుష్యంపై మోదీ మౌనం వీడాలి
- పార్లమెంటు శీతాకాల సమావేశాల నేపథ్యంలో విపక్షాల డిమాండ్



**న్యూఢిల్లీ(జనంసాక్షి):**సోమవారం నుంచి జరిగే పార్లమెంటు శీతాకాల సమావేశాలు వాడీవేడిగా సా గడం ఖాయంగా కనిపిస్తోంది. కేంద్ర ప్రభుత్వం మొత్తం 14 బిల్లులు ప్రవేశపెట్టేందుకు సిద్ధంకాగా, ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై నిలదీస్తామని విపక్షాలు ప్రకటించాయి. దిల్లీ పేలుడు నేపథ్యంలో జాతీయ భద్రత, రైతు సమస్యలను ప్రస్తావిస్తామని స్పష్టం చేశాయి. డిసెంబర్ ఒకటి నుంచి 19వ తేదీ వరకూ మొత్తం 15 రోజులపాటు ఉభయసభలు సమావేశం కానున్నాయి. శీతాకాల సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం వివిధ రంగాల్లో భారీ సంస్కరణల ఎజెండాను ముందుకు తీసుకురానుంది. వీటిలో అణు ఇంధనం, సెక్యూరిటీస్ మార్కెట్స్ కోడ్, ఉన్నత విద్యా కమిషన్ ఏర్పాటు, కార్పొరేట్, బీమా, జాతీయ రహదారులు, మధ్యవర్తిత్వం-రాజీ చట్టాల సవరణ బిల్లులు ఉన్నాయి. అణు ఇంధన బిల్లు ద్వారా కేంద్ర ప్రభుత్వం అణువిద్యుత్ ఉత్పత్తి రంగం మిగతా 2లో..

## 'సర్' గడువు పొడిగింపు



మరో ఏడు రోజులు కొనసాగిస్తూ ఈసీ నిర్ణయం

2లో..

# కొండగట్టులో భారీ అగ్ని ప్రమాదం

## 32 దుకాణాలు అగ్నికి ఆహుతి

- విద్యుత్ షాట్ సర్క్యూట్ కారణంగానే ఘటన
- విచారం వ్యక్తం చేసిన మంత్రి పొన్నం, కేటీఆర్
- బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి హామీ
- కేంద్రమంత్రి బండి సంజయ్ ఆరా

**జగిత్యాల బ్యూరో(జనంసాక్షి):**ప్రముఖ పుణ్యక్షేత్రం జగిత్యాల జిల్లా కొండగట్టు స్టేజీ సమీపంలో శనివారం రాత్రి భారీ అగ్నిప్రమాదం సంభవించింది. విద్యుత్ షాట్ సర్క్యూట్ కారణంగా సుమారు 32 దుకాణాలు మంటల్లో కాలిపోయాయి. జగిత్యాల నుంచి కొండగట్టు చేరుకున్న అగ్నిమాపక వాహనంలో నీటి కొరత వల్ల సహాయక చర్యలు ఆలస్యం అయ్యాయి. భారీ స్థాయిలో మంటలు చెలరేగడంతో మిగతా 2లో..



### పరిశోధన రంగంలో

# ముందున్నాం

## అంగారకుడి తరహా వాతావరణంలోనూ డ్రోన్లను ఎగరేశారు

- యువత శక్తిపై మోదీ ప్రశంసలు
- పుణె యువత వీడియోను చూడగానే 'చంద్రయాన్-2' గుర్తుకొచ్చిందని వెల్లడి
- హైదరాబాద్ ఇన్ఫినిటీ క్యాంపస్‌తో అంతరిక్ష రంగానికి ప్రయోజనం
- ప్రపంచంలోనే అతిపెద్ద లీప్ ఇంజిన్ ఎంఆర్‌ఓ
- యువత అసమాన శక్తి, బలమైన సంకల్పంతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తోంది
- మన్‌కీబాత్‌లో ప్రధాని మోదీ



**న్యూఢిల్లీ(జనంసాక్షి):**అంగారకుడి (మార్స్) తరహా గ్రహ వాతావరణంలోనూ డ్రోన్లను ఎగురవేసినందుకు పుణెకు చెందిన యువజనుల టీమ్‌కు ప్రధానమంత్రి నరేంద్రమోదీ అభినందనలు తెలిపారు. ఆ వీడియోను చూస్తే చంద్రయాన్-2 గుర్తుకొచ్చిందని పేర్కొన్నారు. భారతదేశ యువత, ప్రత్యేకించి జెన్-జీ కొత్త ఆలోచనలు, ఆవిష్కరణలు, యువశక్తి అభినందనీయమన్నారు. ఆదివారం 'మన్ కీ బాత్' 128వ రేడియో షోలో ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ఈ మేరకు పేర్కొన్నారు. ఇస్రో నిర్వహించిన డ్రోన్ కాంపిటీషన్‌కు సంబంధించిన ఒక వీడియోను తాను ఇటీవలే సోషల్ మీడియాలో చూసినట్లు ప్రధాని మోదీ పేర్కొన్నారు. మార్స్ తరహా వాతావరణంలోకి పుణె యువజనుల టీమ్ వదిలిన డ్రోన్ చాలాసార్లు పడిపోయిందని, అయినా వాళ్లు పట్టు విడవకుండా ప్రయత్నించి కొంతసమయం పాటు డ్రోన్ ఎగిరేలా చేయగలిగారని మోదీ తెలిపారు. వరుస వైఫల్యాల తర్వాత కొత్త ఆత్మ విశ్వాసం మొగ్గ తొడగడం ఆ యువజనుల కళ్లలో తనకు స్పష్టంగా కనిపించిందన్నారు. ఈ వీడియోను చూడగానే ఇస్రో నెట్‌వర్క్ నుంచి దారితప్పిన చంద్రయాన్-2 ల్యాండర్ విక్రమ్ తనకు గుర్తుకొచ్చిందని ప్రధాని చెప్పారు. చంద్రయాన్-2 వైఫల్యం తర్వాతే చంద్రయాన్-3 విజయవంతమైందని ప్రధాని గుర్తు చేశారు.'2019 సంవత్సరంలో చంద్రయాన్-2 మిషన్ ఫెయిల్ కావడంతో శాస్త్రవేత్తలు నిరాశకు లోనయ్యారు. ఆనాడు విక్రమ్ మిగతా 2లో..

# తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం



**రెండు ఆర్టీసీ బస్సులు ఢీకొని 11 మంది మృతి.. 40 మందికి గాయాలు**

## మృతుల్లో 9 మంది మహిళలు

**చెన్నై (ప్యారిస్):** తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రెండు ఆర్టీసీ బస్సులు ఎదురెదురుగా ఢీకొన్న ప్రమాదంలో 9 మంది మహిళలతో సహా 11 మంది మృతి చెందిన ఘటన తమిళనాడులోని శివగంగ జిల్లాలో చోటుచేసుకుంది. శివగంగ జిల్లా తిరుపత్తూర్ సమీపంలోని కారైక్కుడి నుంచి దిండుక్కల్ వెళ్తున్న బస్సు, తిరుప్పూర్ నుంచి కారైక్కుడి వెళ్తున్న బస్సు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ఘోర ప్రమాదంలో డ్రైవర్ తో సహా ఎనిమిది మంది ఘటనా స్థలిలో మరణించగా తీవ్రంగా గాయపడిన మరో ముగ్గురు తిరుపత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారుమరో 40 మంది గాయపడ్డారు. క్షతగాత్రులంతా తిరుపత్తూరు, మదురై, కాయకుడి ప్రభుత్వ ఆసుపత్రులలో చికిత్స పొందుతున్నారు.

### దంతేవాడలో 37 మంది మావోయిస్టుల

## లొంగుబాటు



### నేషనల్ హెరాల్డ్ కేసులో రాహుల్, సోనియాపై


## కొత్త ఎఫ్ఐఆర్

2 లో..



# దూసుకొస్తున్న 'దిత్వా'

- తుపాను ప్రభావంతో ఏపీ అతలాకుతలం
- తిరుమలలో ఎడతెరిపిలేని వర్షం
- దక్షిణ కోస్తాపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం



**విశాఖ(జనంసాక్షి):** నైరుతి బంగాళాఖాతం, శ్రీలంక తీరంలో దిత్వా తుపాను కొనసాగుతోంది. ఉత్తర వాయవ్య దిశగా ఇది కదులుతోంది. పుదుచ్చేరికి దక్షిణ ఆగ్నేయంగా 150 కి.మీ దూరంలో, దక్షిణంగా చెన్నైకి 250 కి.మీ దూరంలో కేంద్రీకృతమై ఉంది. గడిచిన 6 గంటల్లో 5 కి.మీ వేగంతో ఇది కదులుతోంది. మరికొన్ని గంటల్లో ఇది తీవ్రవాయుగుండంగా మారే అవకాశం ఉంది. ఈ కారణంగా నేడు దక్షిణ కోస్తాపై తుపాను తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. దక్షిణ కోస్తాలోని నెల్లూరు, చిత్తూరు, తిరుపతి, కడప జిల్లాల్లో అతి భారీ వర్షాలు పడనున్నట్లు చెప్పారు. డిసెంబర్ 1న దక్షిణ కోస్తా ప్రాంతాలకు మోస్తరు వర్షసూచనను మిగతా 2లో..



### డిసెంబర్ 3న సీఎం బహిరంగ సభను

# విజయవంతం చేయండి

**హుస్నాబాద్‌ను ఉత్తర తెలంగాణ కోనసీమగా తీర్చిదిద్దుతాం: మంత్రి పొన్నం**


**హుస్నాబాద్(జనంసాక్షి):** హుస్నాబాద్ నియోజకవర్గాన్ని ఆదర్శంగా, ఉత్తర తెలంగాణ కోనసీమగా తీర్చిదిద్దుతామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. డిసెంబర్ 3న హుస్నాబాద్‌లో జరిగే బహిరంగ సభకు సీఎం రేవంత్‌రెడ్డి హాజరుకానున్న నేపథ్యంలో సభా స్థలిని పరిశీలించిన మంత్రి పొన్నం.. ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. హుస్నాబాద్‌లో పలు అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేస్తారని తెలిపారు."సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన సందర్భంగా.. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళా సంఘాలకు బస్సులు ఇస్తాం. విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేయనున్నాం. హైదరాబాద్ నుంచి హుస్నాబాద్‌కు ఎక్స్‌ప్రెస్ బస్సులు ప్రారంభిస్తాం. హుస్నాబాద్‌లో రింగురోడ్డు, కబడ్డీ అకాడమీ, తాగునీటి సౌకర్యం, స్టేడియం అభివృద్ధి, డిగ్రీ కాలేజీ సమీపంలోని స్థలంలో పార్క్, మార్కెట్‌యార్డ్, కాటన్ మార్కెట్ మిగతా 2లో..

### పుట్టిన రోజు వేడుకలపై

# తూటాల వర్షం



**దుండగుల కాల్పుల్లో నలుగురి మృతి • కాలిఫోర్నియాలో దుర్ఘటన**




**న్యూయార్క్(జనంసాక్షి):**అమెరికాలోని మళ్లీ కాల్పులు కలకలం సృష్టించాయి. కాలిఫోర్నియాలోని స్టాక్‌టన్‌లో శనివారం రాత్రి జరిగిన ఓ బాలుడి పుట్టినరోజు వేడుక విషాదంగా మారింది. ఓ విందు హాల్‌లో జరిగిన ఈ వేడుకలో దుండగులు జరిపిన కాల్పుల్లో నలుగురు మృతిచెందగా, 19 మందికి గాయాలయ్యాయి. బాధితులను చికిత్స నిమిత్తం స్థానిక ఆసుపత్రులకు తరలించారు. ఈ ఘటనపై శాన్ జోక్విన్ కౌంటీ షెరీఫ్ కార్యాలయం దర్యాప్తు ప్రారంభించింది. నిందితులు పరారీలో ఉన్నారని తెలియవచ్చింది. ఈ ఘటనపై శాన్ జోక్విన్ కౌంటీ షెరీఫ్ కార్యాలయం 'ఎక్స్'లో వివరాలు అందించింది. లూసిల్ అవెన్యూలోని 1900 బ్లాక్‌లో కాల్పులు జరిగినట్లు తెలిపారు. ఈ ఘటన దరిమిలా డిప్యూటీలు మిగతా 2లో..

# సాఫ్ట్‌వేర్ సమస్య పరిష్కారమైంది

**ఏ320 విమానాల్లో సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ చేసుకున్న భారతీయ ఎయిర్‌లైన్స్ సంస్థలు: డీజీసీఏ**

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** భారత్ ఎయిర్‌లైన్స్ వాడే ఎయిర్‌బస్ ఏ320 విమానాల్లో సాఫ్ట్‌వేర్ సమస్యను పరిష్కరించినట్లు డీజీసీఏ ఆదివారం వెల్లడించింది. మొత్తం 323 విమానాల్లో సాఫ్ట్‌వేర్‌ను అప్‌డేట్ చేసినట్లు పేర్కొంది. భారత్ మిగతా 2లో..



# నాకు క్షమాభిక్ష ప్రసాదించండి

**అవినీతి ఆరోపణల నేపథ్యంలో అధ్యక్షుడిని క్షమాభిక్ష కోరిన నెతన్యాహు**

**టెల్‌అవీవ్(జనంసాక్షి):**అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు తనకు క్షమాభిక్ష ప్రసాదించాలని కోరుతూ అధ్యక్షుడు ఐజక్ హెర్జోగ్‌కు అధికారికంగా విజ్ఞప్తి చేశారు. ప్రధాని కార్యాలయం ఈ విషయాన్ని వెల్లడించింది. క్షమాభిక్ష కోసం ఆయన అధ్యక్ష మిగతా 9లో..



### పుట్టిన రోజు వేడుకలపై

# తూటాల వర్షం



మరిన్ని వివరాలను సేకరించే పనిలో ఉన్నారని పేర్కొన్నారు. ప్రారంభ నివేదికల్లో కాల్పులు డైరీ క్వీన్ రెస్టారెంట్ సమీపంలో జరిగాయని తెలిపారు. ఈ ఘటనపై స్టాక్‌టన్ వైస్ మేయర్ జాసన్ లీ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లల పుట్టినరోజు పార్టీ జరుపుకునే ప్రదేశం.. ప్రజలు తమ ప్రాణాల కోసం భయపడే ప్రాంతంగా మారడం విచారకరమన్నారు. ఘటనా స్థలంలో ఏమి జరిగిందో తెలుసుకునేందుకుప్రజా భద్రతా అధికారులతో సంప్రదిస్తున్నానని వైస్ మేయర్ తెలిపారు. బాధిత కుటుంబాలను ఆదుకుంటామన్నారు. ఈ లక్షిత దాడిలో పాల్గొన్న అనుమానితుడి గురించి అధికారులు ఇప్పటివరకు ఎలాంటి నిర్దిష్ట వివరాలను విడుదల చేయలేదు. అయితే దర్యాప్తు చురుకుగా కొనసాగుతోంది. గాయపడిన బాధితుల పరిస్థితిపై తాజా సమాచారం తెలియాల్సి ఉంది. స్థానికులు పంచుకున్న వీడియోలు, కథనాల ప్రకారం, పిల్లల పుట్టినరోజు వేడుకలో ఒక్కసారిగా కాల్పుల శబ్దాలు వినిపించాయి. దీంతో వేడుకల్లో పాల్గొన్నవారు తీవ్ర భయాందోళనతో పరుగులు తీశారు. ఈ ఘటన జరిగిన డైరీ క్వీన్ రెస్టారెంట్ సమీపంలోని ప్రాంతాన్ని పోలీసులు చుట్టుముట్టారు. కాగా రెండు రోజుల క్రితంఅమెరికాలోని వాషింగ్టన్ డీసీలో వైట్ హౌస్‌కు కొద్ది దూరంలో ఇద్దరు నేషనల్ గార్డ్ సైనికులపై కాల్పులకు జరిగాయి. వీరిని వెస్ట్ వర్జీనియా నేషనల్ గార్డ్ సభ్యులుగా గుర్తించారు. వీరి పరిస్థితి విషమంగా ఉందని ఎఫ్‌బీఐ డైరెక్టర్ కాష్ పటేల్, వాషింగ్టన్ మేయర్ మురియెల్ బౌసర్ తెలిపారు. ఈ కాల్పుల ఘటనకు సంబంధించి ఒక అనుమానితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల కస్టడీలో ఉన్న అనుమానితుడికి కూడా ఈ ఘటనలో గాయాలయ్యాయి. అయితే అవి ప్రాణాపాయం కాని గాయాలని చట్ట అమలు అధికారులు తెలిపారు. అనుమానితుడి ఉద్దేశ్యం ఏమిటి? అతను గార్డ్ సభ్యులనే లక్ష్యంగా చేసుకున్నాడా? అనే విషయాలపై దర్యాప్తు అధికారులు దృష్టి సారించారు. ఈ ఘటన గురించి గవర్నర్ పాట్రిక్ మోరిస్సే స్పందిస్తూ 'దర్యాప్తు కొనసాగుతున్నందున మేము సమాఖ్య అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నాం' అని అన్నారు.

## సాఫ్ట్‌వేర్ సమస్య పరిష్కారమైంది

ఎయిర్ బస్‌కు చెందిన ఏ320 రకం 338 విమానాలను వినియోగిస్తోంది. ఇవి ప్రధానంగా ఇండిగో, ఎయిర్ ఇండియా, ఇండియా ఎక్స్‌ప్రెస్ వద్ద ఉన్నాయి. వీటిల్లో 323 మాత్రమే ప్రస్తుతం విధుల్లో ఉండగా.. ఆరు మెయింటెనెన్స్‌లో ఉన్నాయి. మరో తొమ్మిది విమానాలకు ఎటువంటి అప్‌గ్రేడ్ అవసరంలేదని డీజీసీఏ అధికారులు తెలిపారు. సూర్యుడి వేడి కారణంగా ఎయిర్‌బస్ ఏ320 విమానాల్లో సాఫ్ట్‌వేర్ వ్యవస్థను దెబ్బతింటున్నాయి. తత్ఫలితంగా సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయి. ఇటీవల ఎయిర్‌బస్‌కు చెందిన జెట్ బ్లూ ఏ320 అనే విమానానికి ఇలాంటి పరిస్థితే ఎదురైంది. దీంతో ఈ సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేసుకోవాలని ఎయిర్‌బస్ కీలక హెచ్చరికలు జారీ చేసింది. సాఫ్ట్‌వేర్ దెబ్బతినడానికి తీవ్రమైన సోలార్ రేడియేషన్ కారణమని అధికారులు తాజాగా తేల్చారు. ఏ320 మోడల్ విమానాల్లో నియంత్రణకు సంబంధించిన కీలక డేటా దెబ్బతిందని, అందువల్ల సాఫ్ట్‌వేర్‌లో మార్పులు సూచిస్తున్నామని ఎయిర్‌బస్ పేర్కొంది. భారత్‌తో సహా ప్రపంచవ్యాప్తంగా 6 వేల ఎయిర్‌బస్ విమానాలకు సాఫ్ట్‌వర్ అప్‌గ్రెడేషన్ అవసరమని పేర్కొంది. ఈ పరిణామాల నేపథ్యంలో ఏ320 విమానాల రాకపోకలపై తీవ్ర ప్రభావం పడింది. ఈ క్రమంలో భారత్‌లోని అన్ని విమాన సంస్థలు ఆ మేరకు చర్యలు చేపట్టాలని పౌర విమానాల నియంత్రణ సంస్థ(డీజీసీఏ) ఆదేశాలు జారీచేసింది. ఎయిర్‌బస్ ప్రకటన నేపథ్యంలో తమ విమాన సర్వీసులకు సంబంధించి ముందస్తు చర్యలు చేపట్టినట్లు ఎయిర్‌ఇండియా, ఇండిగో, ఎయిర్‌ఇండియా ఎక్స్‌ప్రెస్ తెలిపాయి.

## నేషనల్ హెరాల్డ్ కేసులో రాహుల్, సోనియాపై కొత్త ఎఫ్‌ఐఆర్

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** నేషనల్ హెరాల్డ్ కేసులో ఢిల్లీ ఈవోడబ్ల్యూ కాంగ్రెస్ అగ్రనేతలపై సహా మరికొందరిపై కొత్త ఎఫ్‌ఐఆర్ నమోదు చేసింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఇచ్చిన సమాచారంతో ఎఫ్‌ఐఆర్‌లో సోనియా గాంధీ, రాహుల్ గాంధీలతో పాటు మరో ఆరుగురిపై నేరపూరిత కుట్ర అభియోగాలు నమోదు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ కేసులో కాంగ్రెస్ నేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, మోతీలాల్ వోరా, ఆస్కార్ ఫెర్నాండెజ్, సుమన్ దూబే, శ్యామ్ పిట్రోడాలతోపాటు యంగ్ ఇండియా సంస్థ కూడా కుట్ర, మనీలాండరింగ్‌కు పాల్పడినట్టు ఈడీ ఆరోపిస్తోంది. వీరందరూ కుట్రపూరితంగా కేవలం రూ.50 లక్షలు మాత్రమే చెల్లించి.. అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఏజేఎల్)కు చెందిన రూ.2వేల కోట్ల విలువైన ఆసులపై అధికారాన్ని పొందారని ఆరోపించింది. కాగా మోతీలాల్ వోరా 2020లో మృతిచెందగా.. ఆస్కార్ ఫెర్నాండెజ్ 2021లో మృతిచెందారు. నేషనల్ హెరాల్డ్ పత్రికను ప్రచురిస్తున్న అసోసియేటెడ్ జర్నలిస్ట్స్ లిమిటెడ్ (ఏజేఎల్)కు కాంగ్రెస్ పార్టీ రూ.90 కోట్ల రుణం అందించి దాని ఆస్తుల్ని ఆధీనంలోకి తీసుకోగా.. రాహుల్, సోనియాకు మెజార్టీ వాటా ఉన్న యంగ్ ఇండియా రూ.50 లక్షలు మాత్రమే కాంగ్రెస్ పార్టీకి చెల్లించి ఏజేఎల్‌ను సొంతం చేసుకొన్నట్లు అభియోగపత్రంలో ఈడీ పేర్కొంది. ఎన్నికల్లో పార్టీ టికెట్లు కేటాయిస్తామని, పదవులకు ఎంపికచేస్తామని, వ్యాపారాలకు రక్షణ కల్పిస్తామంటూ వివిధ వ్యక్తుల నుంచి పార్టీ సీనియర్ నేతల ద్వారా అక్రమార్జనకు పాల్పడ్డారని తెలిపింది.



# అద్భుతమైన విజన్ డాక్యుమెంట్‌తో రాష్ట్రం దూసుకెళ్తోంది

సంక్షేమ పథకాల అమలుకు విజన్ డాక్యుమెంట్ రూపకల్పన చేస్తున్నామని, విజన్ డాక్యుమెంట్–2047లో రెండు ప్రధాన అంశాలుగా విజన్, స్ట్రాటజీ ఉన్నాయని సీఎం రేవంత్ తెలిపారు. ప్రణాళికబద్ధమైన అభివృద్ధికి పారదర్శక పాలసీలు ఉండాలని పేర్కొన్నారు. పాలసీలకు పెరాలసిస్ వస్తే పెట్టుబడులకు రక్షణ లేకుండా పోతుందన్నారు. విజన్ డాక్యుమెంట్‌లో లక్షలాది మందిని భాగస్వాములను చేస్తున్నట్లు తెలిపారు. ఐఎస్‌బీ, నీతిఆయోగ్ సంస్థల సహకారంతో విజన్ డాక్యుమెంట్ రూపొందిస్తున్నామని చెప్పారు. గ్రేటర్ హైదరాబాద్‌లో 4 రకాలుగా స్థానిక సంస్థల పాలన జరిగేదని రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణను 3 విభాగాలుగా విభజించుకున్నట్లు తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపలి ప్రాంతాలపై ప్రణాళికబద్ధమైన అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ ప్రాంత అభివృద్ధికి చర్యలు చేపడుతున్నామన్నారు. నెట్ జీరో సిటీ, కాలుష్య రహిత నగరంగా హైదరాబాద్‌ను మార్చాలని ఆయన పేర్కొన్నారు. కోర్ అర్బన్ రీజియన్‌లో సంక్షోభాల నివారణకు చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. కోర్ అర్బన్ రీజియన్ ప్రాంతాన్ని సర్వీస్ సెక్టార్‌గా మారుస్తున్నామని, దీన్ని యూనిట్‌గా పరిగణనలోకి తీసుకుని చర్యలు తీసుకుంటున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవేలు, బుల్లెట్ రైళ్ల కోసం కేంద్రాన్ని ఒప్పిస్తున్నామన్నారు. తెలంగాణకు మరిన్ని విమానాశ్రయాలు రావాల్సి ఉందన్నారు. తెలంగాణలో మరో 4 విమానాశ్రయాలు తీసుకువస్తున్నట్లు తెలిపారు. వరంగల్, ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, రామగుండంలో ఎయిర్‌పోర్టులు త్వరలో రాబోతున్నాయన్నారు.

**క్యూర్, ప్యూర్, రేర్ పాలసీలు :**

హైదరాబాద్ నుంచి మచిలీపట్నం వరకు గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే కోసం కేంద్రం సూత్రప్రాయంగా అంగీకారం తెలిపిందని రేవంత్ రెడ్డి అన్నారు. హైవేలు, పోర్టులు, ఎయిర్‌పోర్టు కనెక్టివిటీ ద్వారా పెట్టుబడులను ఆకర్షించనున్నట్లు తెలిపారు. తెలంగాణ అభివృద్ధిలో రైతులను భాగస్వాములను చేస్తామని, కొత్తగా క్యూర్, ప్యూర్, రేర్ పాలసీలు తీసుకువస్తున్నట్లు వెల్లడించారు. మూడు అంశాలతో తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్‌ను తయారు చేస్తున్నామన్నారు. ఆదాయం పెంచి పేదలకు పంచే విధానంతో బలమైన ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తయారు చేస్తామన్నారు.

**ఉప్పల్ స్టేడియంలో మెస్సీ ఫుట్‌బాల్**

డిసెంబర్ 10, 11, 12 తేదీల్లో విజన్ డాక్యుమెంట్ స్టాళ్లను నిర్వహిస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రకటించారు. విజన్ డాక్యుమెంట్ స్టాళ్లను పెద్దఎత్తున ప్రజలు సందర్శించేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. డిసెంబర్ 13న ఫుట్‌బాల్ దిగ్గజం మెస్సీ హైదరాబాద్ వస్తున్నారని, ఉప్పల్ స్టేడియంలో ఫ్రెండ్లీ ఫుట్‌బాల్ మ్యాచ్‌లో ఆయన ఆడతారని తెలిపారు.

## కొండగట్టులో భారీ అగ్ని ప్రమాదం

అర్ధరాత్రి స్థానికులు పరుగులు తీశారు. మంటలను అదుపు చేసేందుకు అధికారులు, పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. ఈ అగ్ని ప్రమాదం చిరు వ్యాపారులకు తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. అభయ హనుమాన్ విగ్రహం దారిలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ మూలంగా చెలరేగిన మంటలతో వరుసగా 32 దుకాణాలు దగ్ధమయ్యాయి. మేడారం సమ్మక్క–సారలమ్మ జాతరకు భక్తులు ఎక్కువ సంఖ్యలో వస్తారనే అంచనాతో తమ దుకాణాల్లో పూజా సామగ్రి, ఆట వస్తువులు ఎక్కువగా నిల్వ చేసుకున్నామని, ఒక్కొక్కరి దుకాణంలో సుమారు రూ.15 లక్షల విలువైన వస్తువులు కాలి పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. కట్టుబట్టలతో మిగిలిపోయామని అగ్ని ప్రమాదం బాధిత దుకాణదారులు వాపోయారు. కొండగట్టులో అర్ధరాత్రి భారీ అగ్ని ప్రమాదంపై మంత్రి పొన్నం ప్రభాకర్ విచారం వ్యక్తం చేశారు. జగిత్యాల జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు. బొమ్మల దుకాణాల్లో అగ్ని ప్రమాదంతో ఆస్తి నష్టం జరిగిందని అధికారులు తెలిపారు. ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని సందర్శించాలని కలెక్టర్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కొండగట్టు స్టేజీ సమీపంలో అగ్ని ప్రమాదంపై కేంద్రమంత్రి బండి సంజయ్ ఆరా తీశారు. దుకాణాలు దగ్ధమైన ఘటనపై జగిత్యాల జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అగ్నిప్రమాదంపై సమాచారం అందిన వెంటనే ఫైర్ సిబ్బంది అక్కడికి వెళ్లారని తెలిపారు. బాధితులకు అండగా ఉండాలని కలెక్టర్‌కు కేంద్రమంత్రి సూచించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కొండగట్టు అగ్ని ప్రమాద ఘటనపై బీఆర్‌ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

## ప్రధాని మోదీని, రాహుల్‌ను ఆహ్వానిస్తున్నాం

- స్వయంగా ఆహ్వానించనున్న సీఎం రేవంత్ రెడ్డి
- అన్ని రాష్ట్రాల సీఎంలు, పారిశ్రామికవేత్తలు, క్రీడాకారులు,
- ఇతర రంగాల ప్రముఖులను కూడా..
- ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో ఆహ్వాన కమిటీ

**హైదరాబాద్(జనంసాక్షి):** భారత్ ఫ్యూచర్ సిటీలో డిసెంబరు 8, 9వ తేదీల్లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు జాతీయ, అంతర్జాతీయ ప్రతినిధులను ఆహ్వానించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, విపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా కలిసి ఆహ్వానించనున్నారు. కేంద్ర మంత్రులు, అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు, దిగ్గజ పారిశ్రామికవేత్తలు, ప్రముఖ ఆర్థికవేత్తలు, క్రీడాకారులు, మీడియా ప్రముఖులు, దౌత్యవేత్తలు, వివిధ రంగాల నిపుణులను రాష్ట్ర ప్రభుత్వం ఆహ్వానించనుంది. సదస్సుకు ఆహ్వానించే వారి స్థాయికి తగినట్లు రాష్ట్ర మంత్రులు, ఉన్నతాధికారులు ఆహ్వానాలు అందించనున్నారు. ఇందుకోసం ఆహ్వాన కమిటీని నియమించనున్నారు. ఈ ఆహ్వాన కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా వెబ్‌సైట్‌ను ఏర్పాటు చేస్తారు. ఎవరిని ఆహ్వానించారు.. ఎవరు ఆహ్వానించారు.. వారి రాకను నిర్ధారించడం, వచ్చే వారికి తగిన వసతులు కల్పించడంతో పాటు వారికి లైజనింగ్ చేసేందుకు ఉన్నతాధికారుల నియామకం అన్నింటిని ఆహ్వాన కమిటీ నిర్ధారించనుంది. ఈ ఆహ్వాన కమిటీని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్ సమన్వయం చేయనున్నారు. ఆహ్వానాలకు సంబంధించి వివరాలను డ్యాష్‌బోర్డ్ ద్వారా సీఎం పర్యవేక్షించనున్నారు. వివిధ రంగాలకు సంబంధించి ఇప్పటికే 4,500 మంది ప్రతినిధులకు ఆహ్వానాలు పంపామని.. అందులో వెయ్యి మంది ఇప్పటికే తమ రాకను నిర్ధారించారని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ తెలిపారు.

## 'సర్' గడువు పొడగింపు

లోకి ప్రైవేటు, ప్రభుత్వేతర సంస్థలకు తలుపులు తెరుస్తోంది. అత్యంత సున్నితమైన అణు ఇంధన రంగంలోకి ప్రైవేటు వారిని ఆహ్వానించడం ఎంత వరకు సురక్షితమనే ప్రశ్న ఉత్పన్నమవుతుండగా ఈ అంశంలో ప్రతిపక్షాలు ప్రభుత్వంపై విరుచుకుపడడం ఖాయంగా కనిపిస్తోంది. ఉన్నత విద్యారంగంలో అతిపెద్ద సంస్కరణగా చెప్పుకొనే 'హయ్యర్ ఎడ్యుకేషన్ కమిషన్ బిల్లు'కూడా దుమారం రేపే సూచనలున్నాయి.

## దంతేవాడలో 37 మంది మావోయిస్టుల లొంగుబాటు

**చర్ల(జనంసాక్షి):** ఛత్తీస్‌గఢ్‌లోని దంతేవాడ జిల్లాలో ఆదివారం 37 మంది మావోయిస్టులు జనజీవన స్రవంతిలోకి వచ్చారు. జిల్లా ఎస్పీ గౌరవ్ రాయ్ ఎదుట వీరంతా సరెండర్ అయ్యారు. లొంగిపోయిన మావోయిస్టుల్లో 12 మంది మహిళలు ఉన్నారు. వీరిపై రూ.67 లక్షల మేర రివార్డు ఉన్నట్లు ఎస్పీ తెలిపారు. లొంగిపోయిన మావోయిస్టులకు ప్రభుత్వ పాలసీ ప్రకారం తక్షణ సాయం కింద రూ.50 వేలు చొప్పున నగదు సాయం అందించనున్నారు.

## డిసెంబర్ 3న సీఎం బహిరంగ సభను విజయవంతం చేయండి

అభివృద్ధి చేయాలని ఈ సందర్భంగా సీఎంను కోరనున్నాం. ప్రజాప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ బహిరంగ సభను విజయవంతం చేయాలి"అని మంత్రి పొన్నం విజ్ఞప్తి చేశారు.

# నేటి నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు

ప్రస్తుతం సాధారణ, సాంకేతిక విద్యారంగాలను నియంత్రిస్తున్న యూజీసీ, ఏఐసీటీఈ, ఎన్‌సీటీఈల స్థానంలో కొత్తగా ఉన్నత విద్యా కమిషన్ ఏర్పాటు చేయబోతోంది. దీని వల్ల ఉన్నత విద్యారంగంపై కేంద్రం ఆధిపత్యం పెరిగి రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గిపోతుందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. ఇప్పుడున్న సెబీ, డిపాజిటర్స్, సెక్యూరిటీ కాంట్రాక్ట్ చట్టాల్లోని నిబంధనలన్నింటినీ విలీనం చేసి ఏకీకృత కోడ్‌ను తీసుకురావడానికి కేంద్రం 'సెక్యూరిటీస్ మార్కెట్స్ కోడ్ బిల్లును ప్రవేశపెడుతోంది. ఈ బిల్లు కారణంగా అధికారాలన్నీ సెబీ చేతుల్లో కేంద్రీకృతమవుతాయనే ఆరోపణలు ఉన్నాయి. ఇటీవల నోటిఫై చేసిన లేబర్ కోడ్‌లను దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు వ్యతిరేకిస్తున్న నేపథ్యంలో విపక్షాలు వాటిపైనా చర్చకు పట్టుబట్టే వీలుంది. మరోవైపు ఎన్నికల సంఘం చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై పార్లమెంటులో చర్చించాలని మెజార్టీ విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ మేరకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలో జరిగిన అఖిలపక్ష సమావేశంలోనూ విపక్షాలు ఈ అంశాన్ని ప్రస్తావించాయి. ఢిల్లీ పేలుడు ఘటన నేపథ్యంలో దేశ భద్రత, విదేశాంగ విధానం, రైతుల సమస్యలు, ఢిల్లీలో వాయు కాలుష్యంపైనా చర్చించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. కేంద్ర ప్రభుత్వం మాత్రం ఈ అంశాలపై చర్చించేందుకు సుముఖంగా లేదనే విషయం అఖిలపక్ష సమావేశంలో అర్థమైందని కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్ వ్యాఖ్యానించారు. ఎస్‌ఐఆర్‌పై చర్చ చేపట్టాల్సిందేనని తృణమూల్ కాంగ్రెస్ కూడా డిమాండ్ చేసింది.

**ఎస్‌ఐఆర్ విషయంలో 40 మంది చనిపోయారు!**

"ఎస్‌ఐఆర్ అంశాన్ని విపక్షాల్లో ప్రతిఒక్కరూ ప్రస్తావిస్తున్నారు. విపక్షాలు ప్రస్తావించిన అనేక అంశాలపై చర్చిస్తున్నప్పుడు ఎస్‌ఐఆర్‌పై ఎందుకు చర్చించరు. మీకు ఈ విషయం తెలుసా? కొద్దిరోజులుగా ఎస్‌ఐఆర్ విషయంలో 40 మంది చనిపోయారు. పది నుంచి 12 మంది పరిస్థితి విషమంగా ఉంది. ఇది చాలా తీవ్రమైన అంశం. దీనిపై చర్చించాల్సిన అవసరం ఉంది. ఓటరు జాబితాలో పేర్లు తొలగించే విషయంలో ఎస్‌ఐఆర్ ప్రక్రియ ఏకపక్షంగా సాగడానికి వీల్లేదు. గతంలో వీలైనన్ని ఎక్కువ పేర్లను ఓటర్ల జాబితాలో చేర్చాలనే ఉద్దేశం ఎన్నికల సంఘానికి ఉండేది. ఇప్పుడేమో వీలైనన్ని ఓట్లు తొలగించాలని చూస్తోంది. ఈ వ్యవహారంపై చర్చించాలి" అని టీఎంసీ సభ్యుడు కల్యాణ్ బెనర్జీ డిమాండ్ చేశారు. మరోవైపు శీతాకాల సమావేశాలు సజావుగా సాగేందుకు విపక్షాలు సహకరించాలని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు కోరారు. ఈ విషయంలో విపక్షాలతో సంప్రదింపులు కొనసాగిస్తామని ఆయన తెలిపారు. "విపక్షాలు అనేక అంశాలను ప్రస్తావించాయి. అందులో ఎస్‌ఐఆర్ ఒకటి. ఎస్‌ఐఆర్ అంశంపై పార్లమెంటును సాగనివ్వబోమని ఏ పార్టీ కూడా చెప్పలేదు. ఎవరైనా బయట చెప్పి ఉంటే దానిని సామూహిక ప్రకటనగా భావించడానికి వీల్లేదు. శీతాకాల సమావేశాలు సజావుగా సాగుతాయని నేను విశ్వసిస్తున్నాను. ఈ మేరకు ప్రభుత్వం కోరింది. విపక్షాలు కూడా అనేక మంచి సలహాలు ఇచ్చాయి. అంతా కలిసి శీతాకాల సమావేశాలను సజావుగా నడపాలనే అభిప్రాయంతో ఉన్నాం." అని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు పేర్కొన్నారు.

# పరిశోధన రంగంలో ముందున్నాం

ల్యాండర్‌తో ఇస్రోకు కమ్యూనికేషన్ తెగిపోయింది. ఈ వైఫల్యం ఇస్రో శాస్త్రవేత్తలను నిలువరించలేకపోయింది. వైఫల్యం ఎదురైన రోజు నుంచే వారు చంద్రయాన్–3 భావి విజయం కోసం పక్కా ప్రణాళిక రచించడం మొదలుపెట్టారు. చివరకు చంద్రయాన్–3 సక్సెస్ అయింది. యువత, శాస్త్రవేత్తల బలమైన సంకల్పమే వికసిత భారత్‌కు పెద్ద బలం' అని ప్రధాని మోదీ చెప్పారు.

**'వందేమాతరం'తో స్వాతంత్ర్య కాంక్ష రగిలింది**

జాతీయ గేయం వందేమాతరం 150వ వార్షికోత్సవాలు, పార్లమెంటు సెంట్రల్ హాల్‌లో జరిగిన రాజ్యాంగ దినోత్సవం, అయోధ్య రామ మందిరంలో జరిగిన ధర్మ ధ్వజారోహణ కార్యక్రమం గురించి కూడా 'మన్ కీ బాత్'లో మోదీ ప్రస్తావించారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో 'వందేమాతరం' గేయం పోషించిన కీలక పాత్రను ఆయన వివరించారు. ఆ గేయం దేశభక్తుల్లో ఆత్మగౌరవాన్ని, స్వాతంత్ర్య కాంక్షను రగిల్చిందని తెలిపారు. నేటికీ ఆ గేయం ప్రతీ భారతీయుడి మదిలో సగర్వంగా నిలిచి ఉందన్నారు. భారత రాజ్యాంగ పరిరక్షణే పరమావధిగా పనిచేస్తామని మోదీ చెప్పారు. పరిశోధన రంగంలో భారత్ దూసుకుపోతోంది: మోదీ పరిశోధన రంగంలో భారత్ దూసుకుపోతోందని ప్రధాని మోదీ అన్నారు. ప్రపంచంలో ఏదైనా సాధించే సత్తా భారత్‌కు ఉందన్నారు. మన్ కీ బాత్ 128వ ఎపిసోడ్‌లో ప్రధాని ప్రసంగించారు. మన యువత అసమాన శక్తి, బలమైన సంకల్పంతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తోందని పేర్కొన్నారు. గత 11 ఏళ్లలో విజ్ఞానం, క్రీడలు, సామాజిక సేవ, సంస్కృతి వంటి వివిధ రంగాల్లో యువత అద్భుతమైన ప్రతిభ కనబరిచారని ప్రశంసించారు. కష్టతరమైన వాటిని కూడా భారత్ సాధిస్తోందని.. మహిళల అంధుల క్రికెట్ జట్టు ప్రపంచకప్ గెలిచి చరిత్ర సృష్టించిందని అన్నారు. స్టార్టప్ ఇండియా, స్కిల్ ఇండియా, డిజిటల్ ఇండియా, వంటి సంస్కరణలతో భారత యువత వికసిత్ భారత్ కలను సాకారం చేస్తారని తాను బలంగా విశ్వసిస్తున్నట్లు ప్రధాని వ్యాఖ్యానించారు. కొద్ది రోజుల క్రితం సోషల్ మీడియా లోని ఓ వీడియో తన దృష్టిని ఆకర్షించిందన్నారు. అందులో అంగారక గ్రహంపై ఉన్న వాతావరణ పరిస్థితులను కృత్రిమంగా రూపొందించిన చోట డ్రోన్లను ఎగరవేయడానికి మన యువత ప్రయత్నించారన్నారు. వాటికి జీపీఎస్ మద్దతు లేకపోవడం వల్ల డ్రోన్లు నేలకూలుతున్నప్పటికీ.. పుణెకు చెందిన విద్యార్థుల బృందం పట్టుదలతో పలుమార్లు యత్నించి డ్రోన్లు కొంత సమయం ఎగిరేలా చేసినట్లు వెల్లడించారు.

**ప్రపంచంలోనే అతిపెద్ద లీప్ ఇంజిన్ ఎంఆర్‌ఓ**

'కొన్ని రోజుల క్రితమే నేను ప్రపంచంలోనే అతిపెద్ద లీప్ ఇంజిన్ ఎంఆర్‌ఓ కర్మాగారాన్ని హైదరాబాద్‌లో ప్రారంభించాను. విమానాల మరమ్మతులు, పునరుద్ధరణ, నిర్వహణ విభాగానికి అది ఊతమిస్తుంది. గత వారమే ఐఎన్‌ఎస్ మాహీ నౌకను భారత నేవీకి అందించాం. భారత నౌకాదళం శక్తిని మరింత పెంచే దిశగా కసరత్తు జరుగుతోంది. ఈవిషయంలో అస్సలు రాజీపడం. మనదేశ యువత, శాస్త్రవేత్తల నిబద్ధత, సంకల్పశక్తిని చూస్తే నాకు చాలా గర్వంగా, ఉత్సాహంగా అనిపిస్తుంది. తేనెటీగల పెంపకం (ఏపీకల్చర్)పైనా ఇప్పుడు మన రైతులకు ఆసక్తి పెరుగుతోంది. 2030 కామన్వెల్త్ గేమ్స్‌కు ఆతిథ్యమిచ్చే బిడ్‌ను భారత్ గెలవడం సంతోషకరం' అని మోదీ తెలిపారు.

**ఇన్ఫినిటీ క్యాంపస్‌తో అంతరిక్ష రంగానికి ప్రయోజనం**

'హైదరాబాదీ స్టార్టప్ స్కైరూట్ ఏరోస్పేస్‌కు చెందిన ఇన్ఫినిటీ క్యాంపస్ వల్ల భారతదేశ అంతరిక్ష రంగానికి ప్రయోజనం కలుగుతుంది. భారత యువత ఆలోచనలో వచ్చిన మార్పుకు, యువశక్తి పెరిగిన తీరుకు ఈ మార్పులు నిదర్శనాలు. శాటిలైట్లు, జీపీఎస్, నావిగేషన్ సౌకర్యాలు లేని కాలాన్ని ఒక్కసారి ఊహించుకోండి. ఆ టైంలోనూ నావికులు భారీ నౌకలతో సముద్ర మార్గాల్లో రాకపోకలు సాగించేవారు. అత్యంత కచ్చితత్వంతో గమ్యస్థానాలకు చేరుకునేవారు. ఇప్పుడు ప్రపంచ పరిస్థితులు మారాయి. అయినప్పటికీ ఇంకా కొన్ని సవాళ్లు, ప్రశ్నలు మిగిలే ఉన్నాయి' అని ప్రధాని మోదీ చెప్పుకొచ్చారు.

# దూసుకొస్తున్న 'దిత్వా'

వాతావరణ శాఖ జారీ చేసింది. మధ్య కోస్తా జిల్లాలో భారీ వర్షాలు పడతాయని.. గంటకు 40 కిలోమీటర్లు వేగంతో ఈదురు గాలులు వీస్తాయని తెలిపింది. సరిగ్గా నెల క్రితం మొంథా తీవ్ర తుపాను అక్టోబర్ 28, 29, 30 తేదీల్లో ప్రభావం చూపిస్తే.. దిత్వా తుపాను కూడా నవంబర్ 28, 29, 30 తేదిల్లో ప్రభావం చూపిస్తోంది. నెల్లూరు, తిరుపతి జిల్లాల ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ సూచించారు. అత్యవసర సహాయక చర్యల కోసం నెల్లూరు, కడపలో 2 ఎన్డీఆర్‌ఎఫ్ బృందాలు, వెంకటగిరిలో 3 ఎస్డీఆర్‌ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. అదనంగా మరో 3 బృందాలు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. 'దిత్వా' తుపాను దృష్ట్యా దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల విద్యుత్ శాఖ అధికారులను మంత్రి గొట్టిపాటి రవి అప్రమత్తం చేశారు. అధికారులు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూడాలని దిశానిర్దేశం చేశారు. ముందు జాగ్రత్త చర్యలతో ఎలాంటి నష్టం జరగకుండా చూడాలని సూచించారు.

తిరుమలలో ఎడతెరిపిలేని వర్షం!

దిత్వా తుపాను ప్రభావంతో తిరుమలలో ఎడతెరిపిలేని వర్షం కురుస్తోంది. దీంతో శ్రీవారి భక్తులు ఇబ్బంది పడుతున్నారు. వసతి గదులను చేరుకోవడంలోనూ ఇక్కట్లు తప్పడం లేదు. వర్షాల కారణంగా పాపవినాశనం, శ్రీవారి పాదాల మార్గాలను తితిదే అధికారులు మూసివేశారు. ఘాట్ రోడ్డులో ప్రయాణించే వాహన చోదకులను అలిపిరి వద్ద తితిదే భద్రతా సిబ్బంది అప్రమత్తం చేస్తున్నారు. తితిదే ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు తుపాను ప్రభావాన్ని అంచనా వేస్తూ ముందస్తు భద్రతా చర్యలు చేపట్టారు. తిరుమలలోని అయిదు డ్యామ్‌లు పూర్తిగా నిండి ఓవర్ ఫ్లో అవుతున్నట్లు తితిదే వాటర్ వర్క్స్ ఈఈ సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఇప్పటికే గోగర్భం డ్యామ్, పాపవినాశనం డ్యామ్ పూర్తిగా నిండటంతో ఒక గేటును తెరిచి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఆకాశగంగ, కుమారధార, పసుపుధార డ్యామ్‌లు పూర్తిగా నిండి ఓవర్ ఫ్లో అవుతున్నాయి. వర్షాలతో పలు తీర్థాలు, జలపాతాలు జలకళను సంతరించుకున్నాయి.

సాయం కోసం చేసే కాల్స్‌కు వెంటనే స్పందించాలి

దిత్వా తుపానుపై సచివాలయంలో హోంమంత్రి అనిత సమీక్ష నిర్వహించారు. నెల్లూరు, తిరుపతి, కడప, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. తుపాను నేపథ్యంలో ఇవాళ, రేపు అధికారులు మరింత అలర్ట్‌గా ఉండాలని హోం మంత్రి సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని, ప్రాణనష్టం లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. సహాయం కోసం కంట్రోల్ రూమ్‌కు వచ్చే కాల్స్‌కు వెంటనే స్పందించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ప్రమాదాలు జరిగే అవకాశాలున్న ప్రాంతాల్లో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులను నియమించాలని దిశానిర్దేశం చేశారు. ఈదురు గాలుల ధాటికి విరిగిన కొమ్మలు, హోర్డింగ్స్ వంటివి వెంటనే తొలగించే ఏర్పాట్లు చేయాలని సూచించారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగితే వెంటనే పునరుద్ధరణ చేయాలని తెలిపారు. అన్ని ముందస్తు చర్యలు తీసుకున్నామని కలెక్టర్లు మంత్రికి వివరించారు. లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను అవసరమైతే పునరావాస కేంద్రాలకు తరలించడానికి కూడా ఏర్పాట్లు చేశామన్నారు.

## యూకేలో భారత యువకుడి దారుణ హత్య

లండన్(జనంసాక్షి): యూకేలో భారత విద్యార్థి దారుణ హత్యకు గురయ్యాడు. యూకేలోని వోర్‌స్టర్‌లో నవంబర్ 25న హరియాణాకు చెందిన విజయ్ కుమార్ షియోరాన్ (30) అనే యువకుడిపై గుర్తు తెలియని దుండగులు కత్తులతో దాడి చేసినట్లు స్థానిక అధికారులు వెల్లడించారు. వెంటనే అతడిని ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. ఈ కేసులో ఐదుగురు అనుమానితులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నామన్నారు. హరియాణాకు చెందిన విజయ్ కుమార్ షియోరాన్ ఈ ఏడాది ప్రారంభంలో ఉన్నత చదువుల కోసం యూకేకు వెళ్లినట్లు కుటుంబసభ్యులు పేర్కొన్నారు. అంతకు ముందు అతడు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఎక్సైజ్ అండ్ కస్టమ్స్‌లో ఉద్యోగం చేసేవాడని.. ఆ ఉద్యోగానికి రాజీనామా చేసి జనవరిలో బ్రిటన్‌కు వెళ్లినట్లు పేర్కొన్నారు. విజయ్ కుమార్ మృతదేహాన్ని వీలైనంత త్వరగా భారత్‌కు తీసుకురావడానికి సహాయం చేయాలని కోరుతూ మృతుడి కుటుంబసభ్యులు విదేశాంగ మంత్రిత్వశాఖ, హరియాణా ముఖ్యమంత్రి నయాబ్ సింగ్ సైనీలను సంప్రదించారు.




## స్వయంభూ ప్రతిమ శ్రీ సిద్ది వినాయక
# దేవస్థానాన్ని దర్శించుకున్న ఉప్పల

**హైదరాబాద్ (జనంసాక్షి) :** సంగారెడ్డి జిల్లా న్యాల్ కల్ మండలం రేజింతల్ గ్రామంలో నెలకొన్న శ్రీ సిద్ధి వినాయక దేవస్థానాన్ని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త కుటుంబ సమేతంగా దర్శించుకొని అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ ఆ "స్వయంభూ" ప్రతిమ అంటే మంగళ భూమిలో నుంచి నేలవద్దే స్వయంగా ఉద్భవించిన శ్రీ గణపతి రూపం ఈ ఆలయ ముఖ్య ప్రత్యేకత అని, ఆ సిద్ది వినాయక స్వామి ఆశీస్సులతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ దేవస్థానం సుమారు 200-220 సంవత్సరాల పురాతనాబి కలది అని విశ్వసించబడుతోందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన సతీమణి ఐవీఎఫ్ ప్రథమ మహిళ ఉప్పల స్వప్న, కుమారుడు సాయి కిరణ్ ,కోడలు శర్వారీ చిన్న కుమారుడు సాయి తేజ వారి బంధువులు బాచా సతీష్ ,ఉదయశ్రీ, సవిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చెన్నారావుపేట నాయబ్ తహసీల్దార్ ఇష్టారాజ్యం!

- కిందిస్థాయి ఉద్యోగులపై పెత్తనం
- సీసీఎల్ఏకు ఫిర్యాదు చేసిన రెవెన్యూ ఉద్యోగులు
- తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ నాన్ గెజిటెడ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫిర్యాదు

**చెన్నారావుపేట, నవంబర్ 30 (జనం సాక్షి):** చెన్నారావుపేట తహసిల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న నాయబ్ తహసిల్దార్ రజిని ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తుందని కొందరు రెవెన్యూ ఉద్యోగులు హైదరాబాదులోని సీసీఎల్ఏలో ఫిర్యాదు చేశారు. ఈ విషయం రెవెన్యూ శాఖలో ఆదివారం కలకలం రేపింది. చెన్నారావుపేట నాయబ్ తహసిల్దార్ గా పనిచేస్తున్న రజిని కార్యాలయంలోని కిందిస్థాయి ఉద్యోగులైన జిపిఓలు, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్లు, రెవెన్యూ సిబ్బందిని చులకనగా చూస్తూ దురుసుగా ప్రవర్తిస్తుందని ఫిర్యాదులో పేర్కొన్నారు. మండలంలోని 13 గ్రామాలకు జిపిఓ లను కేటాయించగా జిపిఓ లు గ్రామాలలో విచారణ జరిపి పరిష్కరించాల్సిన వివిధ ధ్రువీకరణ పత్రాలు, కల్యాణ లక్ష్మి దరఖాస్తుల విచారణ, ఇతరత్రా పనులను చేయనివ్వకుండా పని మనుషుల కంటే హీనంగా చూస్తుందనే ఆరోపణలు ఉన్నాయి. అంతేకాక జిపిఓలకు బదులు కార్యాలయంలో పనిచేయాల్సిన జూనియర్ అసిస్టెంట్లతో పనులు చేపిస్తున్నట్లు పలువురు జిపిఓలు, రెవెన్యూ సిబ్బంది బాహాటంగా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా కార్యాలయంలో స్టేషనరీ ఖర్చు, దరఖాస్తులకు సంబంధించిన ప్రింటుల ఖర్చులను తమ సొంతంగా డబ్బులు ఖర్చు చేయాలని ఒత్తిడి తెస్తున్నట్లు పలువురు ఆరోపించారు. అదేవిధంగా ప్రతి విషయంలోనూ నిర్లక్ష్యంగా బాధ్యత రాహిత్యంగా ప్రవర్తిస్తూ దురుసుగా మాట్లాడుతూ మానసికంగా ఇబ్బందులకు గురిచేస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏదైనా పని విషయం గురించి మాట్లాడాలని ఆమె వద్దకు వెళితే తమను పట్టించుకోనట్లుగా వ్యవహరిస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాక తనకు ఇష్టం వచ్చినట్లుగా వర్క్ ఆర్డర్లు మారుస్తూ తహసిల్దార్ కార్యాలయంలో ఉండాల్సిన ఉద్యోగులను గ్రామాలలో ఫీల్డ్ మీదికి పంపుతూ ఇబ్బందులకు గురిచేస్తుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కార్యాలయంలో




సీనియర్ అసిస్టెంట్ చేయాల్సిన పనులను జూనియర్ అసిస్టెంట్లకు అప్పగిస్తూ తన ఆధిపత్యాన్ని చలాయిస్తుందని సహచర ఉద్యోగులే ఆమెపై ఆరోపణలు చేయడం గమనార్హం. ఆమెకు అనుకూలంగా ఉన్నవారికి ఆర్థికంగా లాభం ఉన్న పనులను అప్పగిస్తూ మిగతా ఉద్యోగులను చులకనగా చూస్తూ విధులకు ఆటంకం కలిగిస్తుందని పలువురు బాహాటంగా ఆరోపిస్తున్నారు. ప్రస్తుత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో గెజిటెడ్ ఉద్యోగిని ఫ్లయింగ్ స్క్వాడ్ గా పంపాల్సి ఉండగా కార్యాలయానికి చెందిన నాన్ గెజిటెడ్ ఉద్యోగిని ఫ్లయింగ్ స్క్వాడ్ గా పంపడం వెనక పలు విమర్శలకు తావిస్తోంది. ఏది ఏమైనా నాయబ్ తహసిల్దార్ రజిని పై పూర్తిస్థాయిలో విచారణ జరిపి తగిన చర్యలు తీసుకొని న్యాయం చేయాలని పలువురు రెవెన్యూ ఉద్యోగులు తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ నాన్ గెజిటెడ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లిఖితపూర్వకంగా సీసీఎల్ ఏ కు ఫిర్యాదు చేసి వేడుకున్నారు. ఈ విషయం చెన్నారావుపేట మండలంలో చర్చనీయాంశంగా మారింది.

# ఇమ్రాన్‌ఖాన్ బ్రతికే ఉన్నాడు

**అనుచరుడు ఖుర్రాన్ జెషాన్ వెల్లడి**

**కరాచీ (జనంసాక్షి) :** పాకిస్తాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ హత్య చేయబడ్డాడు అంటూ ఇటీవల వైరల్‌గా మారిన వార్తలను తన అనుచరుడు ఖుర్రాన్ జెషాన్ ఖండించారు. ఇమ్రాన్ ఖాన్ బ్రతికే ఉన్నాడని, అడియాలా జైల్లోనే ఉన్నారని స్పష్టం చేశారు. కాకపోతే ఇమ్రాన్ ఖాన్‌ను దేశం విడిచి వెళ్లిపోవాలనే ఒత్తిడి పెరిగిందని పేర్కొన్నారు. ఇమ్రాన్‌ఖాన్‌కు పాకిస్తాన్‌లో ఉన్న ప్రజాదరణ కారణంగా ఆయనకు బెదిరింపులు ఎక్కువైనట్లు తెలిపారు. జైలు అధికారులు కనీసం ఇమ్రాన్ ఫోటోలను విడుదల చేయకపోవడానికి కారణం ఆయనకున్న పాపులారిటీనే కారణమన్నారు. ఆరోగ్యం క్షీణించి ఉన్న ఇమ్రాన్‌ఖాన్ ఫోటోలను విడుదల చేస్తే మళ్లీ ప్రజల నుంచి సరికొత్త తలనొప్పి ఎదురవుతుందని భావించే అధికారులు అందుకు దూరంగా ఉన్నారన్నారు. అదే సమయంలో ఇమ్రాన్‌ను దేశం విడిచి వెళ్లిపోవాలనే ఒత్తిడి మాత్రం అధికంగా ఉందన్నారు. ఇక ఇమ్రాన్ మృతిచెందాడనే రూమర్స్‌పై కూడా ఖుర్రాన్ జెషాన్ క్లారిటీ ఇచ్చారు. ' ఇది నిజంగా దురదృష్టకరం. ఇమ్రాన్ ఖాన్ కొన్ని నెలలుగా ఐసోలేషన్‌లోనే ఉన్నారు. ఇమ్రాన్‌ను ఎవరూ కలవడానికి లేకుండా చేశారు. ఆఖరికి వారి కుటుంబ సభ్యులను కూడా కలిసే అవకాశం లేకుండా చేస్తున్నారు. ఇమ్రాన్ పార్టీ పీటీఐ శ్రేణుల్ని కూడా కలవనివ్వడం లేదు. ఇది మానవ హక్కుల ఉల్లంఘన కిందకే వస్తుంది. ఇమ్రాన్‌ను తీవ్రంగా ఒత్తిడికి గురిచేస్తున్నారనే విషయం ఈ పరిణామాల్ని బట్టి అర్థమవుతుంది. ఇమ్రాన్‌ను జైలు నుంచి విడుదల చేసి విదేశాలకు పంపించే ఒప్పందం చేసుకుంటున్నారు. వేరే దేశానికి పంపిన తర్వాత ఇమ్రాన్ ఎటువంటి రాజకీయాలు చేయకుండా ఉండేందుక మాట తీసుకునే యత్నం జరుగుతుందనేది నేను బలంగా నమ్ముతున్నాను. కానీ ఇమ్రాన్ ఖాన్ వాటికి అంగీకరించరు' అని పేర్కొన్నారు..

# డిసెంబర్ 3న జర్నలిస్టుల సమస్యలపై మహాధర్నా

- టీయుడబ్ల్యూజె (ఐజెయు) ఆధ్వర్యంలో కరపత్రాల ఆవిష్కరణ



**వరంగల్ బ్యూరో, నవంబర్ 30 (జనం సాక్షి) :** జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ టీయుడబ్ల్యూజే (ఐజెయు) ఆధ్వర్యంలో హైదరాబాద్ లో డిసెంబర్ 3న మహా ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు టీయుడబ్ల్యూజె (ఐజేయూ) జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు గడ్డం రాజిరెడ్డి, తోట సుధాకర్ తెలిపారు. ఆదివారం హనుమకొండ బాల సముద్రంలోని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో టీయూడబ్ల్యూజే హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డిసెంబర్ 3న హైదరాబాద్ లో నిర్వహించతలపెట్టిన మహా ధర్నా కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులకు తక్షణమే అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని, ఆరోగ్య భీమా పథకాన్ని పునరుద్ధరించాలని, అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, వృత్తి కమిటీ వెంటనే ఏర్పాటు చేయాలని జర్నలిస్టులు పెద్దపెట్టున నినాదాలు చేశారు. అనంతరం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గడ్డం రాజిరెడ్డి,తోట సుధాకర్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా జర్నలిస్టుల సమస్యలపై ప్రభుత్వం తాత్సార దోరణి అవలంబిస్తూ కాలయాపన చేస్తున్నదని అన్నారు. జర్నలిస్టుల సమస్యలపై పలుమార్లు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా నిర్లక్ష్యం వహిస్తున్నదని, ఈ క్రమంలో ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చేందుకు వడిసెంబర్ 3న హైదారాబాద్ మాసాబ్ ట్యాంక్ రాష్ట్రసమాచార కమీషనర్ కార్యాలయం వద్ద ఉదయం 10 గంటలకు మహా ధర్నా నిర్వహించ తలపెట్టినట్లు తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమానికి జాతీయ, రాష్ట్ర, జిల్లా, మండల కమిటీల నాయకులు, యూనియన్ సభ్యులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో టీయుడబ్ల్యూజె (ఐజేయూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెల్లి మధు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంకనాల సంతోష్, జాతీయ కౌన్సిల్ సభ్యులు పీవీ మదన్ మోహన్, ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు గడ్డం కేశవ మూర్తి, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య, సహాయ కార్యదర్శి డాక్టర్ పొడిశెట్టి విష్ణు వర్ధన్, సీనియర్ నాయకులు సిహెచ్ సోమనర్సయ్య, ఎం. రాజేంద్రప్రసాద్, అనుముల రవి, దేవేందర్, ఎండి ఉస్మాన్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ హైవేపై నిర్మాణాలు పూర్తి చేయిస్తాం : ఎంపీ ఈటల

**ఘట్‌కేసర్ (జనంసాక్షి) :** వరంగల్ - హైదరాబాద్ జాతీయ రహదారి (163) పై రూ. 150 కోట్లతో నిర్మించ తలపెట్టిన ఫ్లైఓవర్ వంతెనలు, అండర్ పాస్ లతో పాటు ఘట్కేసర్ పరిధిలో ఘట్టమైసమ్మ అండర్ పాస్ నిర్మాణం పనులు సంవత్సరంలోపు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఆదివారం ఎంపీ ఈటల, మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డితో కలిసి ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలో 163 జాతీయ రహదారి పై నిర్మిస్తున్న ఫ్లైఓవర్, అండర్పాస్ నిర్మాణ



పనులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఘట్టమైసమ్మ కాలనీతోపాటు, ప్రభుత్వ హాస్టల్లు, విద్యాలయాలు కాలనీలో చేరుకోవడానికి గట్టుమైసమ్మ అండర్పాస్ నిర్మాణాన్ని తప్పకుండా నిర్మించేలా ఆదేశాలు జారీ చేస్తామని హామీ ఇచ్చారు. అండర్ పాస్ నిర్మాణాలపై స్థానిక ప్రజలు ఎవరూ కూడా ఆందోళన చెందవద్దని సూచించారు. జాతీయ రహదారులపై ఎక్కడ అండర్ పాస్ నిర్మించాలనే విషయాన్ని సంబంధిత శాఖ ఇంజనీరింగ్ అధికారులు పరిశీలించి నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. కార్యక్రమంలో ఘట్కేసర్ మాజీ ఎంపీపీలు బండారి శ్రీనివాస్ గౌడ్, ఏనుగు సుదర్శన్ రెడ్డి, మాజీ సర్పంచ్ మేకల నర్సింగ్ రావు, మాజీ కౌన్సిలర్లు బండారి అంజి గౌడ్, బేతాళ నర్సింగరావు, బీఆర్ఎస్, బీజేపీ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# సింగరేణి లారీలను అడ్డుకున్న గ్రామస్థులు

**కాసిపేట (జనంసాక్షి) :** మంచిర్యాల జిల్లా కాసిపేట మండల కేంద్రంలో ఆదివారం సింగరేణి లారీలను గ్రామస్థులు అడ్డుకున్నారు. సింగరేణికి చెందిన లారీలు సోమగూడెం నుంచి నేరుగా కాసిపేటలోని గనులకు వెళ్లాల్సి ఉండగా మధ్యలో టోల్‌గేట్ ఉండడంతో టోల్ తప్పించుకునేందుకు మందమర్రి నుంచి నేరుగా కాసిపేట గ్రామ మధ్యలో నుంచి కాసిపేట గనులకు వెళ్తున్నారు. దీంతో రోడ్డు మొత్తం ధ్వంసం కావడంతో లారీల రాకపోకల వల్ల దుమ్ము లేసి ఇళ్లపై పడుతూ అనారోగ్య పాలవుతున్నామని గ్రామస్థులు మండి పడుతున్నారు. రోడ్డుకు మరమ్మతులు చేయాల్సిన సింగరేణి అధికారులు, దుమ్ముతో కూడిన ఫైయాష్ను రోడ్డుపై పోయడంతో మొత్తం దుమ్ము లేసి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కనీసం సింగరేణి అధికారులు నీళ్లు కూడా పోయడం లేదని, ఇళ్లు, మొక్కలు అన్ని దుమ్ముతో నిండుకుంటున్నాయని మండి పడ్డారు. సమస్య పరిష్కరించే వరకు లారీల రాకపోకలు జరగనవ్వమని ఆందోళన నిర్వహించారు. దీంతో దిగివచ్చిన లారీ నిర్వాహకులు రహదారిపై దుమ్ము లేవకుండా నీరు పోశారు.

# బహుదూరపు బాటసారులు!

- వసతిగృహాలపై కొరవడిన పర్యవేక్షణ
- ఇదీ ఖమ్మం జిల్లాలో పరిస్థితి





**ఖమ్మం, (జనంసాక్షి):** ఖమ్మం ఎస్సీ అభివృద్ధి శాఖలో విచిత్ర వాస్తవాలు వెలుగు చూస్తున్నాయి. కొలువు ఒకచోట - నివాసం మరోచోట అన్నట్లుగా సిబ్బంది నియామకాల నిర్వహణ అనేక ప్రశ్నలు లేవనెత్తుతోంది. ఫలితంగా వసతి గృహాల నిర్వహణ, పర్యవేక్షణ అన్నీ నామమాత్రంగానే మిగిలిపోయాయి. ఇన్చార్జిల ఏలుబడిలో వసతి గృహాల పురోగతి అంతంత మాత్రంగానే ఉంటుంది.

### సత్తుపల్లి-కారేపల్లి.. 100 కిలోమీటర్ల బాటలో అధికారి

సత్తుపల్లి డివిజన్ ఏఎస్సీడీవోగా ఉన్న వీరయ్య ప్రతిరోజూ కారేపల్లి-ఖమ్మం-సత్తుపల్లి మార్గమై సుమారు 115 కిలోమీటర్లు ప్రయాణించి కార్యాలయం చేరాలి. తిరుగు ప్రయాణం మరో 115 కిలోమీటర్లు. ఆపై వసతి గృహాల పరిశీలన కోసం మరిన్ని 20-25 కిలోమీటర్లు ప్రయాణించాల్సి వస్తే ఇది సాధారణ అధికారి చేయగలిగేదేనా?. ఖమ్మంలో దీనిని ప్రశ్నించే వారి కరవయ్యారు. ఇటీవలి కాలంలో వసతి గృహ సందర్శనలో ఒక సంక్షేమ అధికారిని నిలబెట్టి, తాను కుర్చీలో కూర్చొని ఫోన్‌లో మాట్లాడుతూ ప్రవర్తించిన తీరు తీవ్ర విమర్శలకు దారితీసింది. 50 ఏళ్లు దాటిన అధికారి ఇంత సుదూర పర్యటనకు ఎందుకు నియమించారో? అనే ప్రశ్నలు జిల్లా స్థాయిలో వినిపిస్తున్నాయి. దీనిపై జిల్లా అధికారి పునరాలోచన చేయాల్సిన అవసరం ఉంది.

### ఖమ్మం డివిజన్‌లో పర్యవేక్షణే కానరాని పరిస్థితి

ఖమ్మం నగరంలో ఉన్న వసతి గృహాల పరిస్థితి దయనీయంగా మారుతున్న వేళ, పర్యవేక్షణ లోపం మరింత ఆందోళనకరంగా మారుతోంది. ఇక్కడ ఏఎస్సీడీవోగా ఉన్న అబ్దుల్ రవూఫ్ కూసుమంచిలోనే వీలైనంతకాలం ఉంటున్నారని, ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి . కార్యాలయానికి హాజరైనా, వసతి గృహాలపై ఈయనకు సరైన పట్టు లేకపోవడం కారణంగా విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

### అర్హులకు బాధ్యతలు అప్పగిస్తేనే పునరుజ్జీవం

ఈ రెండు డివిజన్ల పరిస్థితిని పరిశీలిస్తే, అర్హులైన సంక్షేమ అధికారులు, సీనియర్ గ్రేడ్-1 అధికారులు వసతి గృహాల పర్యవేక్షణ బాధ్యతలు స్వీకరిస్తే పాలన మరింత పారదర్శకంగా, ప్రభావవంతంగా మారే అవకాశముంది. షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ పురోగతికి సరైన నియామకాలు - సమర్థ పర్యవేక్షణ అత్యవసరంగా మారింది. ఈ పరిస్థితిపై జిల్లా అధికారి దృష్టి సారించి అందుబాటులో ఉండి అర్హత గల గ్రేడ్ వన్ సంక్షేమ అధికారులకు బాధ్యతలు అప్పగిస్తే ఎస్సీ అభివృద్ధి శాఖలో పాలన మరింత పారదర్శకంగా మారి, విద్యార్థులకు న్యాయం జరుగుతుంది.

## దక్షిణాఫ్రికాలో ఘనంగా 'దీక్షా దివస్'




**హైదరాబాద్ (జనంసాక్షి) :** బీఆర్ఎస్ ఎన్నారై కో ఆర్డినేటర్ మహేశ్ బిగాల ఆదేశాల మేరకు అధ్యక్షుడు నాగరాజు గుర్రాల అధ్వర్యంలో సౌత్ ఆఫ్రికాలో దీక్ష దివస్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా దీక్షా దివస్ స్ఫూర్తిని, అమరుల త్యాగాలను, పోరాటాలను సౌత్ ఆఫ్రికా శాఖ స్మరించుకున్నది. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ 'తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో' అనే నినాదంతో తలపెట్టిన దీక్ష తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ఒక కీలక ఘట్టమన్నారు. తెలంగాణ ప్రజల దశాబ్దాల కలను సాకారం చేసే క్రమంలో తన ప్రాణాలను పణంగా పెట్టి సకల జనులను ఏకం చేసి, శాంతియుత పోరాటంతో రాష్ట్రాన్ని సాధించి పెట్టిన కేసీఆర్ ఉద్యమ ప్రస్థానం ప్రపంచానికే ఆదర్శమన్నారు. కార్యక్రమానికి సౌత్ ఆఫ్రికా శాఖ సభ్యులు కిరణ్ కుమార్ బెల్లి,రాంబాబు తోడుపునురి, రాజయ్య చికోటి ,అరవింద్ చికోటి, సౌజన్ రావు,పోరండ్ల సుమన్ ,సాయి కిరణ్ వేముల పాల్గొన్నారు

## హైదరాబాద్‌లో హొటల్‌కు బాంబు బెదిరింపు కాల్

**హైదరాబాద్ (జనంసాక్షి) :** రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో షాకింగ్ ఘటన చోటుచేసుకుంది. మాదాపూర్ పరిధిలోని లెమన్ ట్రీ రెడ్ ఫాక్స్ హొటల్‌కు బాంబు బెదిరింపు కాల్ వచ్చింది. హొటల్‌లో ఒక చోట బాంబు పెట్టామని ఫోన్ చేసి అలర్ట్ చేశారు. దీంతో భయాందోళన చెందిన హొటల్ సిబ్బంది వెంటనే బయటకు పరుగులు తీశారు. అనంతరం మాదాపూర్ పోలీసులకు సమాచారం అందించారు. అనంతరం పోలీసులకు సమాచారం అందించారు. ప్రస్తుతం పోలీసులు, డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు చేశారు. దాదాపు మూడు గంటల పాటు సుదీర్ఘంగా సోదాలు చేసి ఏమీ లేదని తేల్చారు. దీంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు.

## రాష్ట్రంలో 66 సివిల్ జడ్జి పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

**హైదరాబాద్ (జనంసాక్షి) :** రాష్ట్ర జుడిషియల్ సర్వీసులో సివిల్ జడ్జి పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేశారు. జూనియర్ డివిజన్ స్థాయిలోని పోస్టులను భర్తీ చేయడానికి ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు తెలంగాణ హైకోర్టు రిజిస్ట్రార్ వెల్లడించారు. అభ్యర్థులు డిసెంబర్ 8 నుండి 29 తేదీల మధ్యలో దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. పరీక్ష తేదీలు మరియు హాల్ టికెట్ డౌన్ లోడ్ తేదీలను అధికారిక వెబ్ సైట్ **https://tshc.gov.in** లో అందుబాటులో ఉంచుతామని ప్రకటించారు.

# హైడ్రా జిందాబాద్ అంటూ చిన్నారుల ర్యాలీ

- రెండు పార్కులు కాపాడినందుకు హైడ్రాకు ధన్యవాదాలు







**హైదరాబాద్, నవంబర్ 30 (జనంసాక్షి) :** మేడ్చల్ - మల్కాజగిరి జిల్లా నిజాంపేట కార్పొరేషన్ బాచుపల్లిలో పార్కులు కాపాడినందుకు గాను అక్కడి చిన్నారులు హైడ్రాకు ధన్యవాదాలు తెలిపారు. కాకతీయ కాలనీలో 600 గజాలు, 1500 గజాల రెండు పార్కులను కాపాడినందుకు గాను హైడ్రా కు మద్దతు తెలుపుతూ ర్యాలీ నిర్వహించారు. వందలాది మంది చిన్నారులు ప్లకార్డులు పట్టుకొని నినాదాలు చేశారు. మాకూఆడుకునే స్థలం దొరికింది అని సంబరపడ్డారు. ప్రాణవాయువును అందించే పార్కు స్థలాన్ని కాపాడారు. అందులో మొక్కలు నాటి జాగ్రత్తగా కాపాడుకుంటామని నినదించారు. హైడ్రా వల్ల ఈ పార్కులు కాపాడుకున్నామంటూ నినదించారు.

# తెలంగాణ పోలీసులకు దేశం సెల్యూట్!!





మాదకద్రవ్యాల మహమ్మారి దేశ భవిష్యత్తును కబళిస్తున్న తరుణంలో, తెలంగాణ రాష్ట్ర పోలీసు బలగాలు సరిహద్దులు దాటి చూపిన సాహసం, సమర్థత యావత్ దేశానికే ఆదర్శనీయం. గంజాయి, కొకైన్, మెతాంఫెటమైన్ వంటి సింథటిక్ డ్రగ్స్‌ను సరఫరా చేస్తూ, దేశ రాజధాని ఢిల్లీ కేంద్రంగా తమ విషవలయాన్ని విస్తరిస్తున్న అంతర్జాతీయ డ్రగ్ మాఫియా నెట్‌వర్క్‌పై తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో (ఈగల్) పంజా విసిరింది. నిత్య నిఘా, పక్కా వ్యూహంతో నెలల తరబడి సాగిన అసాధారణ ఆపరేషన్ ఇది. కేవలం రాష్ట్రంలోనే కాకుండా, జాతీయ స్థాయిలోనూ మాదకద్రవ్యాల మూలాలను ఛేదించాలన్న తెలంగాణ పోలీసుల సంకల్పం ఎంత పటిష్టమైందో ఈ విజయం తేటతెల్లమైంది. క్లిష్టమైన ఆపరేషన్‌ను విజయవంతం చేసిన తీరు వృత్తి నైపుణ్యాన్ని, ధైర్యాన్ని చాటిచెప్పింది. తెలంగాణ పోలీసులు నిబద్ధతతో, పట్టుదలతో పనిచేస్తే ఎలాంటి అసాధ్యాన్ని అయినా సుసాధ్యం చేయగలరని నిరూపించారు. యువత భవిష్యత్తుకు రక్షణ కల్పించాలన్న సంకల్పం నిరుపమానం.

సంచలనం సృష్టించిన రహస్య కార్యాచరణ..

ఒక చిన్న కేసు దర్యాప్తు నుంచి ఆరంభమై, అంతర్జాతీయ స్థాయి డ్రగ్ కార్టెల్‌కు సంబంధించిన రహస్యాన్ని ఛేదించడం వెనుక తెలంగాణ పోలీసుల అంకితభావం అసామాన్యం. హైదరాబాద్ కొంపల్లిలోని ఒక రెస్టారెంట్ నిర్వాహకుడి అరెస్టుతో లభించిన చిన్న ఆధారం, అంతర్జాతీయ డ్రగ్ డీలర్ 'నిక్' నేతృత్వంలోని భారీ నెట్‌వర్క్‌ను గుర్తించడానికి దారితీసింది. ఎస్పీ స్థాయి అధికారి నేతృత్వంలో ఏకంగా 124 మంది 'ఈగల్' బృందం ప్రత్యేకంగా రెండు రైలు బోగీల్లో ఢిల్లీకి తరలివెళ్లింది. సాధారణ ఆటోల్లో రెక్కీ నిర్వహించిన అధికారులు సహా, బృందం సభ్యులు వారం రోజుల పాటు అక్కడే మకాం వేసి, పక్కా ఇంటెలిజెన్స్ సమాచారాన్ని సేకరించారు. ఇదొక సినిమా దృశ్యాన్ని తలపించే సాహసోపేతమైన 'రహస్య కార్యాచరణ' అనడంలో ఎలాంటి సందేహం లేదు.

**ఏకకాలంలో దాడులు... వణుకు పుట్టించిన అరెస్టులు..**

తెలంగాణ పోలీసుల వ్యూహం, ఢిల్లీ క్రైమ్ బ్రాంచ్‌తో సమన్వయం కారణంగా ఆపరేషన్ సంపూర్ణంగా విజయవంతమైంది. ఢిల్లీ, గ్రేటర్ నోయిడా, గ్వాలియర్, విశాఖపట్నంలలో ఏకకాలంలో దాదాపు 20 ప్రాంతాలపై దాడులు నిర్వహించి, సుమారు 50 మంది నైజీరియన్లు సహా విదేశీయులను అదుపులోకి తీసుకున్నారు. ఇంతమంది అంతర్జాతీయ డ్రగ్ స్మగ్లర్లు ఒకేసారి పట్టుబడటం దేశ చరిత్రలోనే ఇదే తొలిసారి కావడం విశేషం. కిలోల కొద్దీ అత్యంత విలువైన సింథటిక్ డ్రగ్స్‌ను, ఇతర సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. విచారణలో నిందితులు 'డెడ్ డ్రాప్' పద్ధతి, ఫుడ్ డెలివరీ యాప్‌లు, చివరికి సెక్స్ వర్కర్లు, సేల్స్ గర్ల్స్‌ను వినియోగించి తమ దందాను నడిపినట్లు వెల్లడైంది.

**హవాలా రాకెట్ గుట్టురట్టు..**

డ్రగ్స్ మాఫియా కేవలం మాదకద్రవ్యాల అమ్మకాలతోనే ఆగిపోలేదు. ఈ ముఠా డ్రగ్స్ అమ్మగా వచ్చిన డబ్బును అక్రమ మార్గాల్లో నైజీరియాకు తరలించేందుకు ప్రత్యేకమైన హవాలా రాకెట్‌ను నడిపినట్లు దర్యాప్తులో తేలింది. ఇండియన్ కరెన్సీని వస్తువులు, దుస్తులు, విగ్గుల కోసం ఉపయోగించే తలవెంట్రుకల రూపంలోకి మార్చి నైజీరియాలోని లాగోస్‌కు షిప్పింగ్ చేస్తూ మనీలాండరింగ్‌కు పాల్పడింది. నిందితుల ఖాతాలలో ఒక్కొక్కరి వద్ద సుమారు ఐదు నుంచి ఆరు కోట్ల రూపాయల లావాదేవీలు జరిగినట్లు, అలాగే ప్రధాన సూత్రధారి ఒక్కడే సుమారు 15 కోట్ల రూపాయల హవాలా లావాదేవీలు నడిపినట్లు పోలీసులు గుర్తించారు.

**పోలీసింగ్ ప్రమాణాలు పెంచిన తెలంగాణ ధైర్యం..**

తెలంగాణ పోలీసుల చర్య నార్కోటిక్స్ నియంత్రణలో ఒక సరికొత్త ఒరవడిని సృష్టించింది. 'ఈగల్ ఫోర్స్' అంటేనే మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై పదునైన, ఉక్కుపాదం మోపే బృందంగా దేశవ్యాప్తంగా పేరు తెచ్చుకుంటోంది. తమ రాష్ట్రానికి ముప్పు కలిగించే నెట్‌వర్క్‌ను వేరే రాష్ట్రంలోకి వెళ్లి ఛేదించడం ద్వారా, అంతర్రాష్ట్ర పోలీస్ సహకారం, సమర్థతలకు నూతన ప్రమాణాలు నెలకొల్పారు. కట్టుదిట్టమైన ప్రణాళిక, ఆపరేషన్‌లో పాల్గొన్న సిబ్బంది గుప్తంగా నెలల తరబడి పనిచేయడం, ఇవన్నీ తెలంగాణ పోలీస్ పనితీరుకు నిదర్శనం.

**వేలాది కస్టమర్ల గుండెల్లో గుబులు..**

ముఠాకు హైదరాబాద్, బెంగళూరు, గోవా, కేరళ వంటి మహానగరాల్లో దాదాపు 2,000 మందికి పైగా రెగ్యులర్ కస్టమర్లు ఉన్నట్లు తేలింది. వీరిలో చాలామంది విద్యార్థులు, యువత ఉన్నట్లు సమాచారం. డ్రగ్స్‌కు బానిసలవుతున్న వేలాది మందికి ఈ ఆపరేషన్ ఒక గుణపాఠంగా మారాలి. పోలీసులు పట్టుకున్న నైజీరియన్లను ట్రాన్సిట్ వారెంట్‌పై హైదరాబాద్‌కు తరలించి, కస్టడీకి తీసుకొని విచారించనున్నారు. విచారణ ద్వారా డ్రగ్స్ కొనుగోలు చేసిన వేలాది మంది కస్టమర్ల గుట్టు రట్టై, వారిపై చట్టపరమైన చర్యలు తప్పవు.

**అభినందనీయం..**

తెలంగాణ పోలీసుల 'ఈగల్ పంజా' అంతర్జాతీయ డ్రగ్స్ మాఫియా గుండెల్లో భయం పుట్టించింది. సాహసోపేతమైన ఆపరేషన్, అపారమైన కష్టం, అంకితభావం, అత్యంత పకడ్బందీ వ్యూహం... అన్నీ మెచ్చుకోదగినవే. మాదకద్రవ్యాల నిర్మూలన కోసం సరిహద్దులను లెక్కచేయకుండా పోరాడిన తెలంగాణ 'ఈగల్ ఫోర్స్' సిబ్బందికి యావత్ దేశం హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తోంది. ఈ విజయంతో ఇతర రాష్ట్రాల పోలీస్ బలగాలు కూడా స్ఫూర్తి పొంది, దేశవ్యాప్తంగా డ్రగ్ మాఫియాపై సమష్టి పోరాటాన్ని మరింత ముమ్మరం చేయాల్సిన అవసరం ఉంది. మాదకద్రవ్యాలు లేని సమాజాన్ని నిర్మించడంలో తెలంగాణ పోలీసులు అగ్రగామిగా నిలబడ్డారు.



ఫిరోజ్ ఖాన్,
సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్,
9640466464

## దగ్గరి దూరం

ఆకాశమంతా ప్రేమ సంభాషణ తరంగాలను
విస్తరించాలనుకుంది
కానీ ఆత్మన్యూనత అగాధాలను అరచేతిలో
ఆవిష్కరించింది
పండు ముసలిని పలకరించే ఉచిత ఊసుల
సౌకర్యాలను
కొద్ది ధరలకే ఇచ్చింది కానీ
సామాజిక మాధ్యమాల సరసమైన సంభాషణల్లో
సమయమంతా లాగేసుకుంది
మైళ్ల దూరపు
అనుబంధాలను మరింత దగ్గర చేయాలనుకుంది
కానీ
ఆమడ దూరపు అర్ధాంగి ఆత్మ ఆరాటానికి స్పందన
దూరం చేసింది
అంతర్జాల అధిక చదువులతో బంగారు పతకాలు
పొందాలనుకుంది కానీ
జూదపు ఆటల ఓటమి లేఖలు ఆత్మ హత్యలతో
అలంకరించి అమ్మనాన్నలకు అందచేసింది
బంధుమిత్రుల యోగ క్షేమాలు
తెలియచెప్పాలనుకుంది కానీ
మసక కళ్ళు గుండె చిల్లుతో
ఆసుపత్రులపాలు చేసింది
ఆర్థిక సేవలు అడుగడుగునా
అందచేయాలనుకుంది కానీ
కేటుగాళ్ల అంకెల దోపిడికి
ఉన్నదంతా ఊడ్చుకు పోయింది
ప్రయాణ గమ్యానికి రోజూ దూరం చెప్పి దారి
చూపింది కానీ
మనిషి తత్వపు ప్రయాణంలో
మానవత్వమనే గమ్యానికి తప్పు దారి తెరిచింది
అనవసర వేళల్లో అలవాటుగా దానిని దూరం
పెడితే
అత్యవసర ఆరోగ్య అనురాగ బంధాలు నీ
దగ్గరవుతాయని చెప్తుంది.

నేపా సంతోష్ అచ్యుత్ కుమార్,
అసిస్టెంట్ ప్రొఫెసర్, కాళోజి ప్రతిభ పురస్కార
గ్రహీత.8639442397.

# బీసీల ఆత్మగీతం జూలూరు పథం



◆ "పల్లెటూరి పిల్లగాడో పసుల గాసే మొనగాడా"// పోరాటాల్ని మానవీకరి ంచిన సుద్దాల హన్మంతు// బండెనుక బండి కట్టియని మౌఖిక సాహిత్య //జెండా నెగురేసిన బండి యాదగిరి// ఆ కాలాన్ని కవి తన కళ్ళు చేసిండు //

◆ నా తెలంగాణ కోటి రతనాల వీణన్నడు//దాశరథి అగ్ని వీణలు మీటిండు//కాళోజీ కవిత్వాన్ని యుద్ధం చేసిండు

◆ అగ్నిపూల అడుగులకు// కులం ముళ్ళు గుచ్చుకుంటే//
ఎర్ర కండువాలో దాన్ని దాచి పెడితే //
పాదముద్రనయ్యాను// తెలుగు సాహిత్య "పాదముద్ర"ల య్యాను// బహుజన జండానెత్తి పట్టుకు నిలిచా //మనవెద్దుల వట్టకొట్టా// మహా జనావళి కవిత్వానికి "పోలికట్టస్సయ్యా""

◆ ఎందుకు ఈ నేలమీద//వసంత మేఘ ఘర్జనలు//ఎందుకూనా నేలమీదే//ఎదురు తిరిగే స్వరాలు// ఎందుకు ఇక్కడే భూమిబద్ధలై పిడికిళు లేవటం// ఎందుకు ఇక్కడే //జగిత్యాల జైత్రయాత్ర..

◆ నాగలి కర్రెనాగరికత//బతుకమ్మే నాగరికత//
తన దేహాన్ని చీల్చుకొని //తన ఒంటిని కాల్చుకొని//
చరిత్ర ఆకురాయిపై //రుద్దటం కదరా యుద్ధం
!◆ నా శరీరాన్ని ఎక్కడ//తాకినా చెకిముఖిరాళ్ల సప్పుడే//
నా పెదాలను చుంబిస్తే యుద్ధం//నా కౌగిలింతలో యుద్ధం//
నా నడకలో నా నవ్వులో//నా పొందులో నా కలతలో//
నా మగత నిద్రలో //నా కాళ్ళ గుచ్చుకున్న //పల్లేరుగాయల కరుకుతనంలో //ఎటు చూసినా యుద్ధమే !...

◆ నా తెలంగాణ అన్న పదం యుద్ధం //నా గోసి గుడ్డల అవ్వల అయ్యల పేదల ప్రస్థానం యుద్ధం//ఇక తెగబడుదాం
తెలంగాణకు గీటురాళ్లమవుదాం// నడువు ముందుకు నడువు //మనకున్నది యుద్ధమే //మన ముందున్నది మహాయుద్ధమే//యుద్ధాన్ని పాడుదాం...

◆ నా తెలంగాణ //బతుకు పాటం చెప్పిన యుద్ధం//చీమల దండ్లు పెట్టిన పుట్టలో//పొదిగిన పామును తరమటం తెలంగాణ.....

◆ పేగులు బయటపడ్డా పోరు పిడికిలెత్తడం//నిప్పును ముద్దు పెట్టుకుని//శ్రీకాంతచారిలా ఉద్యమ కొలిమి కావటం
//యాదగిరిలా మండటం //కృష్ణయ్య పేలటం//తమ దేహాల్ని విసిరి కొట్టి// జన్మనిచ్చిన నేలకు జై కొట్టడం ముందు
//ఏది నిలవదు ఏది మిగలదు

◆ ఒకటే నినాదం ఉన్న ఐక్యతలో////విషపురుగుల తిరుగుతున్న //శత్రువును ఖరారు చేశాను//విప్లవోద్యమ వైప్లవ్య గీతాల్లో ఊగిసలాడిననేను//దళిత బహుజన గీతాల సూత్రధారిని// అస్తిత్వ దండనై తెలంగాణ తల్లి మెడలో హారమైనాను....

◆ అంతులేని అనంతమిది//జీవిత అలంకారం నుంచి బహుజన అలంకారం// అట్టడుగు సమాసం నుంచి మాజన సమాసం...

◆ చేగువేరాలు, జూలియస్ ఫ్యూజిక్ లు //మార్టిన్ లూథర్ కింగ్ లు// ఈ నెలలో యాడదున్నినా కనబడతరు//వెతుక్కుంటూ పోతుంటే// ఎన్నెన్ని సత్యాలతోవలు//
గతమూ, వర్తమానము కలగలసిన చోటే కదా//
చరిత్ర ప్రారంభం....

◆ అడుగడుగునా కుట్ర తంత్రాలతో //తుంగలో తొక్కిన పెద్దమనుషుల ఒప్పందాలు //1969 మరవలేనిది?//369 మంది నేలకొరిగిన వీరులు //శ్రీభాగ్ నుంచి బషీర్బాగ్ కాల్పుల దాకా //ఘోరాలు మోసాలు చూసిన నేల //తనను తాను అస్తిత జెండాగా ఎగురవేసుకుంటున్న వేళ....
సమాజం గడప నిలిపిన //నాగరికత ముగ్గు నాగలి //కమ్మరి కొలిమి కుమ్మరి చక్రం //సబ్బండవర్ణాల సకలవృత్తుల చేతులు// నేనే మేమే మనమే //సమాజ చక్రాలం
సబ్బండ వర్ణాల కలాలన్నీ //ఉద్యమ హలాలైనవి
ఏకమైన కళాల గుంపు ధూంధాం//
కవుల కళాకారుల కంఠాల ప్రళయధ్వని ధూంధాం

◆ తెలంగాణలో కవులు ఏకవచనాలు కాదు//
ఉద్యమదారుల్లో బహువచనాలు

◆ పంటను కావలి కాసే //చూపుపోయింది పిల్లల్ని విడిచి తల్లి కోడి// మాయమైంది //బుజ్జగించి బువ్వ పెట్టె//అవ్వ చేయ్యి ఒకసారి ఆగిపోయింది //నేలమ్మ తన బిడ్డను //తనలో కలుపుకోలేక గుక్కపెట్టింది //కాలపరీక్షకు కాలమే నిలవలేక //జయశంకర్ ముందు బిక్కుబిక్కుమంది// జగానికి వెలుగు రేఖ జయశంకర్ !

ఆధిపత్యాన్ని అడ్డంగా నరికిన// భావజాల ఖడ్గం జయశంకర్//పెనుగులాట ఉన్నంతకాలం మౌనరుద్రుడు// స్వేచ్ఛకు పర్యాయపదం !!

కవిత్వం నా తల్లివేరని, కవులు సోక్రటీసు వారసులని వారి నిజాయితీ తనాన్ని చుక్కపొడిచినట్లు చెప్పుతున్నాడు. మట్టిముద్దలను కవితా రూపాలతో కవులను కొనియాడాడు. విప్లవ పాదాలకు గుచ్చుకున్న ముళ్లు విప్లవపూలల్లో దాగిన దాచుకున్న కులం కుబుసాన్ని విడనాడాలని అగ్గిపూల విప్లవాలను బహుజనుల పక్షాన నిలదీశాడు. వసంత మేఘ ఘర్షణలు జగిత్యాల జైత్రయాత్రలు ఇక్కడే ఎందుకొచ్చాయని, శ్రీభాగ్ ఒడంబడిక పెద్దమనుషుల ఒప్పందం ఆరు సూత్రాలు,.ముల్కీ రూల్స్ నుంచి శ్రీ కృష్ణ కమిటీ వరకు జరిగిన మోసాలను, సాయుధ రైతాంగ పోరాటాల నుంచి నేటి తెలంగాణ ఉద్యమం రాష్ట్ర సాకారం వరకు ,శ్రీ కాంతాచారి నుంచి సిరిపురం యాదయ్య ,తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్ సార్ వరకు పోరాటాల తావుని గుండెనిండా తలపోయడం జూలూరు గారికే సాధ్యం. చేగువేరాలు జూలియస్ ఫ్యూజిక్ మార్టిన్ లూథర్ కింగ్ లు ఈ నేలలో యేడ దున్నినా కనపడతారని తెలంగాణ కవులను వాళ్లతో పోల్చడం గొప్పవిషయం.

భూమికి కులం ఉంది సాహిత్యానికి ,రాజకీయానికి కులముంది. తరువులు చెరువులు సంపదలు చట్టసభలు సమస్తరంగాలు అగ్రకులాధిపత్య హస్తగతం. సామాజిక న్యాయానికి పరిష్కారం బీసీల రాజ్యాధికారం.

స్వతంత్ర దేశంలో స్వాతంత్ర్యం లేదు.

రాజ్యాంగ అమల్లో రాజ్యాధికారం లేని అభాగ్యులు. తావు లేని అల్ప సంఖ్యాక వర్గాల గొంతుకగా, బీసీ సాహిత్యజెండా చేత పట్టుకుని జలపాతాల హోరులా సాగుతున్నాడు. బుట్టలు అల్లడానికి వెదురు బరుగు ఎన్ని వంపులు తిరుగుతుందో అన్ని రకాల వంపులు. నదికెన్ని మలుపులో చెట్టుకెన్ని కోమ్మలో, అన్ని సంఘర్షణలను దీర్ఘకవితల ద్వారా దృశ్యమానం చేశాడు. గొప్ప భావుకుడు. మునగాల కోట నడిగూడెం వీధి కోదాడ కాలేజీ ,అనంతపురంలో ఉన్నత చదువు, జర్నలిజంలో ఉన్నప్పటికీ, నిరంతరం కవిత్వం వదలని చలనశీలి.

చెర్నకోలా చురుకు, ఎంతపని ఒత్తిడున్నా వదులడు.. కోదాడ సదస్సుతో బహుజన ఉద్యమానికి తొవ్వలు చూపాడు. కవితా ఖడ్గాలతో అసమానతల్ని తెగనరికే తెంపరి తనం. అంటరానితనం గోడలను పగులగొట్టి సాహిత్య రాజ్యాంగ సృష్టి చేశాడు. పోతులూరి వీరబ్రహ్మ మా కన్నీళ్ల కుంపటి, పూలే మా కన్నీళ్ల ప్రవాహం. నాగలి కర్రె నా నాగరికతని, గొల్ల బజార్ కుపోయి మంద నా జ్ఞానమని, మేకల వెంకయ్య గుడిసె నా జీవిత జ్ఞానపాఠశాల నర్రెంగ చెట్టుకింద నరుడో భాస్కరుడు, కవులు దేశానికి కాపలాదారులు, కవిత్వాన్ని పల్లే గోరింటాకు చేయాలి.

వాక్యం రసాత్మకం గాదు, వాక్యం విముక్తి సూత్రమని,
చెన్నూరి నారాయణల బట్టల షాపు, పొగాకు కొట్టు చిల్లం చిల్లర వ్యాపారం, పాతూరు కొత్తూరు మండపం దగ్గర వనమా వెంకన్న కొట్టు, దొరగడి దానికి వెనుకపక్క మా వడ్ల బజారు, నా పూర్వీకుల యిరిగిన ఎముకలు ,మచ్చయ్య సినిమా థియేటర్ , వడ్డే రోళ్ల పిల్లగాళ్ళు ,మాదిగోళ్ల మాలోళ్ల పిల్లలం, బహుజన కులాల పిల్లలం, కులమతాలు తెలియని కలలం. అంతా కలిసి ఒకే బీచ్ లో కూర్చున్నాం. తాను పుట్టిన జిల్లాలో నీళ్లు శాపమయ్యాయి. బతుకు దెరువు వంకలైందంటూ ఫ్లోరైడ్ బూతంపై రాస్తూ నా దోసిల్లో బుక్కెడు నీళ్లు విషమై వంగిన నడుమునయ్యా ,వంకర్లు తిరిగిన ఒంటికి గూడున్నయ్యా....అంతులేని అనంతమిది.

జీవిత అలంకారంనుంచి బహుజన అలంకారం, అట్టడుగు సమాసం నుంచి మహజన సమాసం దాక సత్యాలు.

ఇలా ఈ పుస్తకం నిండా...దారంలం పరుచుకున్నాయి.

కవి లేవనెత్తిన అంశాలు వాడిన వృత్తుల పదబంధాలు మానవ సంబంధాలు, ఇంతకాలం ఎవరిపక్షాన నిలబడ్డాడు ఎవరికోసం అక్షరమైందు కవి నడకను ఎరుకచేసే కథ.

బహుజన జీవిత గాథాల తత్వాన్ని కవిత్వంలో ఇమిడ్చి ఆవిష్కరించిన జూలూరు పథం.

వనపట్ల సుబ్బయ్య, 9492765358

# 'జ్ఞానం' ఉచితంగా పొందాలి

**భారతదేశంలో పరిశోధనా పత్రాల ప్రాప్యతకు సవాలు'**

భారతదేశంలో విద్యా పరిశోధనా రంగానికి సంబంధించిన 2025 సంవత్సరం రెండు ముఖ్యమైన సంఘటనలను చవిచూసింది. జనవరిలో ప్రారంభమైన 'వన్ నేషన్ వన్ సబ్స్క్రిప్షన్' (ఓఎన్ ఓఎస్) పథకం, ఆగస్టులో ఢిల్లీ హైకోర్టు సై-హబ్ అలాగే ఇతర శాడో లైబ్రరీ వెబ్సైట్లపై నిషేధం విధించడాన్ని చూస్తే. ఈ రెండూ ఒకదానికొకటి పరస్పర విరుద్ధమైన దిశలను సూచిస్తున్నాయి. ఈ సంఘటనలు జ్ఞానం యొక్క ప్రాప్యత(యాక్సెస్), దానికి అయ్యే ఖర్చు ...అలాగే, భారతీయ విద్యార్థులు, పరిశోధకుల భవిష్యత్తుపై ఎలాంటి ప్రభావం చూపుతాయో గమనించాల్సిన అవసరం ఉంది. జనవరి 2025లో ప్రారంభించబడిన (ఓఎన్ ఓఎస్)పథకం ఒక మంచి అడుగు. ప్రభుత్వం ఈ పథకం ద్వారా దేశంలోని విద్యా సంస్థలకు అకడమిక్ జర్నల్స్ అ రీసెర్చ్ డేటాబేస్లకు సులభ ప్రవేశాన్ని కల్పించాలని లక్ష్యంగా పెట్టుకుంది. కానీ, డాష్ బోర్డ్ గణాంకాలు ఈ లక్ష్యం ఎంత మటుకు సాధించబడిందో చూపిస్తున్నాయి. (ఓఎన్ ఓఎస్) లో నమోదు చేసుకున్న సంస్థలు కేవలం 7,318 మాత్రమే. దీనిలో 98 లక్షల మంది వినియోగదారులు మరియు 1,81,795 మంది ఉపాధ్యాయులు మాత్రమే ఉన్నారు. ఇది భారతదేశం యొక్క విస్తృత విద్యా వ్యవస్థను అందించాల్సినంత పరిధిలో లేదు. ఆల్ ఇండియా సర్వే ఆన్ హయ్యర్ ఎడ్యుకేషన్ 2021-22 (ఐఏఎస్‌హెచ్‌ఈ) రిపోర్ట్ ప్రకారం, దేశంలో 1,168 యూనివర్సిటీలు, 45,473 కళాశాలలు, 12,002 స్వతంత్ర విద్యా సంస్థలు, 4.33 కోట్ల మంది విద్యార్థులు మరియు 15.98 లక్షల మంది ఉపాధ్యాయులు ఉన్నారు. ఐఐటీలు (ఐఐటీ లు), సెంట్రల్ యూనివర్సిటీలు వంటి పెద్ద సంస్థలు ఖరీదైన జర్నల్లకు సొంతంగా చందాలు చెల్లించగలిగినా, ఇవి మన విద్యా వ్యవస్థలో చిన్న భాగం మాత్రమే. రాష్ట్ర విశ్వవిద్యాలయాలు, చిన్న కళాశాలలు, స్వతంత్ర పరిశోధకులు ఈ (ఓఎన్ ఓఎస్) పథకం నుండి బహిష్కరించబడినట్లే. అందుకే (ఓఎన్ ఓఎస్) ప్రస్తుతం ఒక అసంపూర్ణమైన, అసమానత్వంతో కూడిన ప్రయత్నంగానే కనిపిస్తోంది.

ఈ పరిస్థితిలోనే, ఆగస్టు 2025లో ఢిల్లీ హైకోర్టు (సై-హబ్ ) మరియు ఇతర షాడో లైబ్రరీల పై నిషేధాన్ని విధించింది. ఈ వెబ్సైట్లు ఎల్సీయర్ , వైలీ వంటి ప్రచార సంస్థలు ఢిల్లీ హైకోర్టు లో దావా దాఖలు చేయడంతో నిషేధించబడ్డాయి. ఈ ప్రచార సంస్థలు లాభాపేక్షగా పనిచేసే ట్రాన్స్నేషనల్ అకడమిక్ పబ్లిషర్లు కోర్టు తన తీర్పులో (యూటీవీ) సాఫ్ట్వేర్ కమ్యూనికేషన్ వర్సెస్ 1337%ఇ% కేసును రిఫరెన్స్ గా తీసుకుంది. ఈ కేసు సినిమాలు, ఎంటర్టైన్మెంట్ కంటెంట్స్ పై దాఖలు చేయబడింది. కానీ కోర్టు ఆ కేసును శాస్త్రీయ జ్ఞానం, పరిశోధనా పత్రాలకు కూడా వర్తింప జేసింది. సినిమా సంగీతాలకు, పరిశోధనా ఉపన్యాసాలకు ఒకే నియమాలు వర్తించవు. ఇది యాపిల్ లను మరియు నారింజ పండ్లను ఒకే రకంగా పరిగణించినట్లు గానే భావించవలసి వస్తుంది. ఈ తీర్పు కాపీరైట్ చట్టాల మధ్య ఈ క్లిష్టమైన సమస్యను మరచిపోయింది.

పరిశోధన మరియు విద్య రెండూ ఒకదానికొకటి అనుబంధంగా ఉంటాయి. ప్రయోగశాలలు, తరగతి గదులతో పాటు లైబ్రరీలు – డిజిటల్ లేదా ముద్రిత రూపంలో ఉన్నా – ప్రస్తుత జ్ఞానాన్ని అర్థం చేసుకోవడానికి, కొత్త జ్ఞానాన్ని సృష్టించడానికి అత్యవసరం. ఈ లైబ్రరీలలో అత్యంత ముఖ్యమైన భాగం శాస్త్రీయ అధ్యయనాలు మరియు అకడమిక్ జర్నల్లకు ఫ్రీ యాక్సెస్ లభించాలి. కానీ ఈ జ్ఞాన వనరులు ఇప్పుడు చాలా పరిమితమైపోయాయి. అవి ఇప్పుడు అత్యధిక ధరలకు అమ్ముడు పోతున్నాయి. ఇది కేవలం భారతదేశంలోని సమస్య మాత్రమే కాదు, ప్రపంచవ్యాప్తంగా ఈ పబ్లిషింగ్ సంస్థలు, కొన్ని ప్రచార సంస్థలు కలిసి ఒక ఏకస్వామ్య గుత్తాధిపత్యాన్ని ఏర్పరచుకున్నాయి. ఈ ప్రచార సంస్థలు రెండు రకాల లాభాలు పొందుతున్నాయి. ముందుగా, పరిశోధకులు తమ పరిశోధనా ఫలితాలను ప్రచురించడానికి వేల డాలర్ల 'ఆర్టికల్ ప్రాసెసింగ్ ఛార్జీలు' (ఆర్టికల్ ప్రాసెసింగ్ ఫీజులు) చెల్లించాలి. 2023లో ప్రచురించబడిన ఒక అధ్యయనం ప్రకారం, 2015-2018 మధ్యకాలంలో ప్రపంచ పరిశోధక సమాజం ఓపెన్-ఆక్సెస్ ప్రచురణ ఫీజులపై 1 బిలియన్ డాలర్లకు పైగా ఖర్చు చేసింది. రెండవది, ఈ జర్నల్లలోని వ్యక్తిగత పరిశోధనా వ్యాసాలు కూడా అత్యధిక ధరలకు విక్రయించబడతాయి. ఇందులో వింత ఏమిటంటే, ఆ వ్యాసాన్ని రాసిన రచయిత కూడా తన స్వంత పరిశోధనా వ్యాసాన్ని చదవడానికి చెల్లించలేని స్థితి ఉంటుంది. పరిశోధకుడు తన బుద్ధి పరిశ్రమతో సృష్టించిన జ్ఞానాన్ని ప్రచురించడానికి డబ్బు చెల్లించాలి, ఆ తర్వాత ఆ జ్ఞానం నుండి వచ్చిన లాభం అతనికి లభించదు. ఇది ఒక రకమైన నైతిక, ఆర్థిక సమస్య కూడా.

జ్ఞానాన్ని ఒక లాభదాయక వస్తువుగా మార్చిన ఈ పరిస్థితిలో, శాడో లైబ్రరీలు ఒక ప్రత్యామ్నాయ మార్గంగా ఉద్భవించాయి. సై-హబ్, లైబ్ జెన్ (LibGen) వంటి వేదికలు ప్రచార సంస్థలు ఏర్పరచిన 'పేవాల్స్' (Paywalls – చెల్లింపు అవరోధాలు)ను దాటి, పరిశోధనా వ్యాసాలు, కాన్ఫరెన్స్ నివేదికలు, పుస్తకాల అధ్యాయాలు ఉచితంగా అందిస్తాయి. జ్ఞానాన్ని పంచుకోవడం వలన దాని సరఫరా తగ్గిపోదు. ఒకరు ఇచ్చినా, మరొకరు తీసుకున్నా, అసలు వ్యక్తి దాన్ని కోల్పోడు. విద్య ఒక హక్కు అయితే, దానికి అనువైన మార్గాలు కూడా ఉండాలి. షాడో లైబ్రరీలు ఈ హక్కును నెరవేర్చడానికి ప్రయత్నిస్తున్నాయి. కానీ, హైకోర్టు తీర్పు వీటిని నేరస్థులుగా గుర్తించి, పరిశోధకులకు అవసరమైన విద్యా సామగ్రిని పొందడానికి ఉపయోగించే మార్గాన్ని మూసేసింది.

కోర్టు నిషేధం మరియు ఒన్ నేషన్ ఒన్ సబ్స్క్రిప్షన్ యొక్క అసమర్థత వల్ల ఇప్పుడు మన దృష్టి ఏమిటో తెలుసుకోవాలి. షాడో లైబ్రరీలపై దాడి చేయడమా, లేదా జ్ఞానానికి సమానమైన, సమగ్రమైన, సరసమైన ప్రాప్యతను (యాక్సెస్) ను కల్పించడమా?



స్పష్టంగా, రెండోదే సరైన మార్గం. దీని కోసం మన ప్రయత్నాలు, అలాగే వనరులను క్రింది రంగాలలో కేంద్రీకరించాలి. లైబ్రరీ వనరుల కోసం ఆర్థిక మద్దతు పొందాలి: విశ్వవిద్యాలయాలు, కళాశాలల లైబ్రరీలకు ప్రత్యేకంగా, జర్నల్ చందాలు, డేటాబేస్ల కొరకు సరిపడా నిధులు కేటాయించాలి. ఒన్ నేషన్ ఒన్ సబ్స్క్రిప్షన్ పరిధిని విస్తరించడం


ప్రస్తుతం (ఓఎన్‌ఓఎస్) పథకం దేశంలోని అన్ని విశ్వవిద్యాలయాలు, కళాశాలలు, స్వతంత్ర పరిశోధకులను కవర్ చేయేలా విస్తరించబడాలి. ఓపెన్- ఆక్సెస్ ప్రచురణలను ప్రోత్సహించడం, ప్రభుత్వం మరియు నిధి దాత సంస్థలు ఓపెన్-ఆక్సెస్ జర్నల్లలో ప్రచురణకు మద్దతు ఇవ్వాలి. ఇలా ప్రచురించబడిన పరిశోధనలు అందరికీ ఉచితంగా లభ్యమవుతాయి. నైతిక వేదికలకు మద్దతు ఇవ్వాలి. శాస్త్రీయ జ్ఞానాన్ని చట్టబద్ధంగా, నైతికంగా పంచుకునే ప్లాట్ఫారమ్లను రూపొందించడానికి మద్దతు ఇవ్వాలి.

చివరకు, మన దృష్టి శాడో సైట్లపై శిక్షాత్మక చర్యల నుండి తప్పించి, సమతుల్యమైన మరియు వీలైనంత ఖర్చుతో కొత్త, అత్యాధునిక పరిశోధనలను అందరూ ప్రవేశించగలిగే వ్యవస్థను నిర్మించడంపై కేంద్రీకరించాలి. జ్ఞానం అనేది కేవలం వ్యాపారం కాదు, ఒక సామాజిక వనరు. దాని మీద ఎవరికీ ఏక స్వామ్య గుత్తాధిపత్యాన్ని కలిగి ఉండకూడదు. ప్రతి ఒక్కరూ దాన్ని స్వేచ్ఛగా పొందగలగాలి, పంచుకోగలగాలి మరియు దానికి సహాయపడగలగాలి. అప్పుడే భారతదేశం ఒక జ్ఞాన ఆధారిత అర్థ వ్యవస్థగా, సమాజంగా ముందుకు సాగగలదు.



డాక్టర్ కోలాహలం
రామ్ కిశోర్
9849328496.

# రూపాయి పతనం -జనజీవనంపై భారాలు



దేశ ఆర్థిక వ్యవస్థ యొక్క స్థైర్యాన్ని కొలిచే కీలక సూచీలో ఒకటి కరెన్సీ విలువ. భారత రూపాయి గత కొద్ది నెలలుగా నిరంతర పతన దిశగా సాగుతుండటం ఆర్థిక నిపుణులను మాత్రమే కాదు, సామాన్య ప్రజలను కూడా ఆందోళనకు గురిచేస్తోంది.

అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్ల ఒత్తిడికి, దేశీయ విధాన పరమైన వైఫల్యాలకు, రాజకీయ-ఆర్థిక అనిశ్చితులకు రూపాయి బలి అవుతుండటం స్పష్టంగా కనిపిస్తోంది. రూపాయి విలువ భారీగా పతనం అయింది. డాలర్ తో పోలిస్తే తొంబై ఎనిమిది పైసలు క్షీణించింది. ఆల్ టైం రికార్డ్ గా ఈ పతనం ఉంది. ఇది మరింతగా పెరిగే ప్రమాదం ఉందని అంటున్నారు.

ఇదిలా ఉంటే ఒక వైపు డాలర్ కూడా పతనంలో ఉంది అన్నది ఆర్థిక విశ్లేషకుల మాట. డాలర్ ఇండెక్స్ చూస్తే పది శాతం పడిపోయింది. డాలర్ పడిపోతూంటే ఆ డాలర్ తో పోలిస్తే రూపాయి కూడా పడిపోవడం అంటే ఆర్థిక దారుణమేనా అన్న చర్చ సాగుతోంది. డాలర్ బలంగా ఉండి అన్ని దేశాల కరెన్సీలు పడిపోతునాయి, ఆ క్రమంలో మన రూపాయి కూడా పడిపోతోంది అని అనుకున్నా ఒక అర్థం ఉంది. కానీ డాలర్ పతనం అవుతున్నా మన రూపాయి ఇంకా దానితో గ్యాప్ పెంచుకోవడం అంటే దానిని ఏ విధంగా చూడాలి అన్నదే చర్చగా ఉంది. రూపాయి ఎందుకు పతనం అవుతుందో విశ్లేషించడానికి కూడా ఇప్పుడు ఆర్థిక నిపుణులకు ధైర్యం చాలడం లేదు.

మరి రూపాయి ఎందుకు పడిపోయిందో గుర్తించి కట్టడి చేయాలని ఎందుకు అనుకోరు ? విదేశీ మదుపుదార్లు స్టాక్, రుణ మార్కెట్ల నుంచి తమ పెట్టుబడులను వెనక్కు తీసుకుంటున్నారు. వాటిని ఇతర చోట్లకు తరలిస్తున్నారు. వారంతా డాలర్ల రూపంలోనే లావాదేవీలు చేస్తారు కాబట్టి డాలర్లకు డిమాండ్ పెరిగి రూపాయి విలువ తగ్గుతోంది. అమెరికాలో వడ్డీ రేట్లను పెంచారు. ఇది పెట్టుబడిదారులను ఆకట్టుకుంది. డాలర్లను ఇక్కడ ఉపసంహరించి అమెరికాలో డిపాజిట్ చేసుకుంటు న్నారు. అమెరికా ప్రభుత్వ బాండ్ల కొనుగోలుకు ఎగబడుతున్నారు. లొంగని దేశాలపై ట్రంప్ బెదిరింపులు, వాణిజ్య పోరు వంటి అనేక సమస్యలు కూడా అనేక దేశాల కరెన్సీల విలువ పతనానికి కారణం అవుతున్నాయి. మనపైనా అందే ప్రభావం చూపిస్తోంది. ఈ సమస్యను ఆర్బీఐ గుర్తించడం లేదా అంటే అన్నీ వంద శాతం తెలుసు. గతంలో యూపీఏ హయాంలో మన్మోహన్ వంటి ఆర్థిక నిపుణుడు ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో రూపాయి విలువ పతనాన్ని అరికట్టేందుకు రిజర్వుబాంకు రంగంలోకి దింపి విదేశీ కరెన్సీ విక్రయాలు చేసి రూపాయిని కాస్త బలం పుంజుకునేలా చేశారు. కనీసం పడిపోకుండా ఆపే ప్రయత్నం చేశారు. కానీ ప్రస్తుతం అలాంటి విధానాలను పట్టించుకోవడం లేదు. రూపాయి పతనాన్ని అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆర్బీఐ చెబుతున్నప్పటికీ అవన్నీ ఉత్తుత్తి ప్రయత్నాలే. గతంలో రూపాయి పతనం అయిన ప్రతీ సారి రిజర్వ్ బ్యాంక్ రంగంలోకి దిగి ఫారిన్ ఎక్చేంజ్ ని మార్కెట్ లో రిలీజ్ చేసి రూపాయి విలువ పతనం కాకుండా కాపాడేది. ఈ ఏడాది ఆగస్టు నాటికి ఆర్బీఐ మార్కెట్ లో ఫారిన్ ఎక్చేంజ్ గా విడుదల చేసే మొత్తాలు 11 బిలియన్ డాలర్లకు పడిపోయింది. ఈసారి ఆర్బీఐ చేతులు ఎత్తేసింది. అంటే ఆర్బీఐ విధానాన్ని పరోక్షంగా ప్రభుత్వ విధానంగా చెప్పుకోవాల్సి ఉంది. ప్రస్తుతం ఆర్బీఐ దగ్గర 700 బిలియన్ డాలర్లు ఉన్నాయి. కానీ ప్రస్తుతం ఆర్బీఐ ఇన్వాల్వెమెంట్ కావడం లేదు. 2024లో ఆర్బీఐ ఎన్ని డాలర్లు వాడింది, 2025లో ఎన్ని డాలర్లు వాడిందో చూస్తే తన ఇన్వాల్మెంట్ ఎలా ఉందో అర్థం అవుతుంది. ఆర్బీఐ ప్రస్తుతం చేతులు ఎత్తేసింది. భారత రూపాయి విలువ విషయంలో బ్లూం బెర్గ్ నివేదికలు చూస్తే ఆందోళనకరంగానే ఉన్నాయి. ఈ ఏడాది అక్టోబర్ 27తో పోలిస్తే ఇండియన్ రూపీ 3.5 శాతం పడిపోయింది. ఇపుడు ఇంకా పడిపోయింది అని చెబుతున్నారు.

తరువాయి రేపటి సంచికలో

టి.నాగరాజు
ఫోన్: 9490098292

# అక్రమ నిర్మాణాలకు అడ్డా..చర్లపల్లి డివిజన్ గడ్డ..

- విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు
- పట్టించుకోని అధికారులు
- లక్ష కొట్టు, ఫ్లోర్ కట్టు
- సర్కిల్ ఆదాయానికి గండి
- చైన్‌మెన్, న్యక్ ఇంజనీర్ ఆదాయం ఫుల్

**కాప్రా, నవంబర్ 30 (జనం సాక్షి) :** అక్రమ నిర్మాణాలకు వడ్డాగా చర్లపల్లి డివిజన్ మారింది. డివిజన్‌లోని విచ్చలవిడిగా క్రమ నిర్మాణాలు జరుగుతున్న, మన కాప్రా టౌన్ ప్లానింగ్ అధికారులకు కనిపించకపోవడం విడ్డూరంగా ఉందని పలువురు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. పేదవాడు చిన్నపాటి నిర్మాణం చేపడితేనే మన కాపర్ టౌన్ ప్లానింగ్ అధికారులు అట్టి నిర్మాణాన్ని కూల్చివేస్తారు. కానీ చర్లపల్లి డివిజన్లోని చిన్న చర్ల పల్లి ప్రధాన రహదారిపై నగర్ పాత ఇంటి పై మూడు ఫ్లోర్లు, విత్ఔట్ సెట్ బాక్స్, బియ్యం రెడ్డి నగర్ లో పాత ఇంటి పై రెండు ఫ్లోర్లు, పిచ్చలవిడిగా షెడ్డు నిర్మాణాలు, ద్వారకాపురి కాలనీలో



అదనంగా రెండు ఫ్లోర్లు నిర్మాణం తోపాటు డివిజన్లో పదుల సంఖ్యలో అక్రమ నిర్మాణాలు ఇదేచగా కొనసాగుతున మన కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులకు ఎందుకు , కనబడలేక పోతుందో దీని వెనకాల మతలబు ఏమిటనేది స్థానికులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.

**చైన్‌మెన్, న్యక్ ఇంజనీర్‌దే హవా..**

చర్లపల్లి డివిజన్లో విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్న చైన్ మెన్ న్యక్ ఇంజనీర్లు అక్రమ నిర్మాణానికి నోటీసిస్తున్నామని, సామాను సీజ్ చేస్తున్నామని చెప్తున్నారు. కానీ నిర్మాణం పనులు ఎక్కడ ఆగడం లేదు, నిర్మాణం ఆగకపోవడానికి చైన్ మెన్, నెట్ ఇంజనీర్ అండదండలు పుష్కలంగా ఉండడంతోనే అక్రమ నిర్మాణదారులు ఏదేచ్ఛగా నిర్మాణాలు కొనసాగిస్తున్నారని, నిర్మాణదారుల నుంచి లక్షల రూపాయలు దండుకుంటున్నారని స్థానికులు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నంత అధికారులు అక్రమ నిర్మాణాలపై, వారికి సహకరిస్తున్న వారిపై, చర్యలు తీసుకొని పలువురు కోరుతున్నారు.

## ఉప్పల్ డివిజన్‌కు భారీగా నిధులు



**ఉప్పల్, నవంబర్ 30 (జనం సాక్షి) :** ఉప్పల్ డివిజన్ కు మరో సారి భారీగా నిధులను రాబట్టినట్టుగా ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. జీహెచ్ఎంసీ లోనే ఉప్పల్ డివిజన్ ను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్టుగా చెప్పారు. ఉప్పల్ డివిజన్‌లోని స్వరూప్ నగర్ కాలనీలో సీసీ రోడ్డు లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. స్వరూప్ నగర్ సీసీ రోడ్ల మరామ్మతులకు రూ.కోటి 80 లక్షలనిధులు మంజూరు చేయించి కాలనీ అసోసియేషన్ ప్రతినిధులకు నిధుల మంజూరు పత్రాలను పరమేశ్వర్ రెడ్డి అంద చేశారు. ఈ కార్యక్రమంలో స్వరూప్ నగర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ , ఆనంద్ ప్రభు, జ్ఞానేశ్వర్, హనుమంత్ పూజారి ,పిసటి అంజి రెడ్డి ,సల్ల ప్రభాకర్ రెడ్డి, సంతోష్, అమర్, వెంకటేశ్వర్, వెంకటేష్, సత్యనారాయణ పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సభను విజయవంతం చేయండి

**మక్తల్, నవంబర్ 30 (జనంసాక్షి) :** నేడు సీఎం రేవంత్ రెడ్డి మక్తల్ పర్యటనలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారని అనంతరం జరిగే బహిరంగ సభకు నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి బహిరంగ సభను విజయవంతం చేయాలని బికెఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బాలకృష్ణరెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆదివారం మక్తల్ పట్టణంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంత్రి వాకిటి శ్రీహరి కృషితో మక్తల్ నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేని విధంగా డిసెంబర్ 1న పలు అభివృద్ధి పనులు చేపట్టబోతున్నారని తెలిపారు. మక్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, మక్తల్ నుంచి జిల్లా కేంద్రం నారాయణపేటకు నాలుగు లైన్ల రోడ్డు ఆత్మకూరు దగ్గర బ్రిడ్జి పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో సీఎం పాల్గొంటారని తెలిపారు. అనంతరం



మక్తల్ పట్టణంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి లక్ష్మారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గణేష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ట సురేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రవికుమార్ యాదవ్, కోళ్ల వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు రవికుమార్, మాగనూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆనంద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గెలుపోటములు సహజం

- ప్రజలు సహకరించాలి
- ఎన్నికల నామినేషన్‌కు పటిష్ట బందోబస్తు
- జిల్లా ఎస్పీ నరసింహ

**మునగాల, నవంబర్ 30 (జనం సాక్షి) :** మండల పరిధిలోని రేపాల గ్రామంలో నామినేషన్ ప్రక్రియను జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఆదివారం పరిశీలించారు. రెండు విడతలుగా జరగనున్న సర్పంచ్ ఎన్నికల సందర్భంగా ఆదివారం నుండి నామినేషన్లు వేస్తున్న మండల పరిధిలోని రేపాల గ్రామంలో నామినేషన్ కేంద్రాలను జిల్లా ఎస్పీ నర్సింహా ఐపీఎస్ పరిశీలించారు. ఎన్నికలకు ఐదు అంచల పోలీసు భద్రత ఉండాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నామినేషన్ కేంద్రాల వద్ద 100 మీటర్ల పరిధి ఆంక్షలు అమలు చేయాలని, అనుమతులు ఉన్న వ్యక్తులను మాత్రమే లోపలికి పంపించాలని సూచించారు. నామినేషన్ కేంద్రాల వద్ద పౌరులు గుంపుల చేరకుండా నిషేధ ఆజ్ఞలు ఉన్నాయని తెలిపారు. ప్రజలు ఎన్నికల నియమావళికి లోబడి నడుచుకోవాలని, గ్రామాలలో ప్రశాంత వాతావరణంలో



ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. గెలుపు ఓటములు సహజమని, అందరూ ఒకే గ్రామం వారు కాబట్టి గొడవలు పెట్టుకోవద్దు అని అన్నారు. సత్ప్రవర్తన కోసం గతంలో నేరాలకు పాల్పడిన వారిని సమస్యలు సృష్టించే వారిని ముందస్తుగా బైండోవర్ చేస్తున్నామని అన్నారు. బైండవర్ నిబంధనలు ఉల్లంఘిస్తే 2 లక్షల నుండి 5 లక్షల వరకు పూచ్చికత్తు నగదు చెల్లించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కోదాడ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి, మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్, ఎన్నికల సిబ్బంది ఉన్నారు.

## అజిత్ కుమార్ సేనాపతికి గౌరవ డాక్టరేట్ ప్రదానం




**శేరిలింగంపల్లి, నవంబర్ 30 (జనంసాక్షి) :** శేరిలింగంపల్లికి చెందిన సీనియర్ నాయకులు అజిత్ సేనాపతికి ఫ్రాన్స్ రాజధాని ప్యారిస్‌కి చెందిన కెనడి యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్‌ను ప్రధానం చేయడం జరిగింది. ఈ మేరకు ఆదివారం ఏర్పాటు చేసిన పాత్రికేయ సమావేశంలో అజిత్ సేనాపతి తన అభిప్రాయాలను పంచుకున్నారు. సోషల్ సర్వీస్ విభాగంలో ఫిలాసఫీకి సంబంధించి అందించిన విశేష సేవలకు, రాసిన విశ్లేషణాత్మక కథనాలకు ప్యారిస్ లోని కెనడి యూనివర్సిటీ వారు గుర్తించి గౌరవ డాక్టరేట్‌తో సత్కరించడం జరిగిందన్నారు. గౌరవ డాక్టరేట్ అందుకోవడం తనకెంతో అనుభూతినిచ్చిందని, ఇదొక గొప్ప అదృష్టంగా భావించి మునుముందు సామాజిక సేవలో మరింతగా స్ఫూర్తితో సాగడానికి ఈ డాక్టరేట్ ఎంతగానో దోహదపడుతుందన్నారు. పుట్టిన ప్రతి మనిషి జీవిత సాఫల్యానికి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగి క్రమబద్ధమైన శిక్షణ మరియు శ్రమ ద్వారా అనుకున్న లక్ష్యాలకు చేరువై జీవితంలో నిర్దేశించిన లక్ష్యాలను అందుకున్న రోజు హృదయం నుండి ఉప్పొంగే గర్వం, అనుకున్నది సాధించామన్న సంతృప్తి ఎనలేని ఆనందాన్నిస్తాయని, ప్రస్తుతం దానిని తాను పూర్తిగా ఆస్వాదిస్తున్నానని అజిత్ సేనాపతి వివరించారు. చదువు ఏ ఒక్కరికి సొంతం కాదని, అలాగే ఎవరి జీవితంలోని లక్ష్యాలు వారికి ఉంటాయని, వాటిని సాధించడానికి నిర్దిష్టమైన మార్గాన్ని నిర్దేశించుకుని ఎన్ని ఇబ్బందులు ఎదురైనా మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగినప్పుడు కచ్చితంగా విజయం సాగిల పడుతుందని ఆయన ఉద్వేగంతో తెలియజేశారు.

## కోటి రూపాయలు విలువైన గంజాయి పట్టివేత

- వివరాలు వెల్లడించిన ఇల్లందు డిఎస్‌పి

**టేకులపల్లి, నవంబర్ 30 (జనంసాక్షి) :** వాహన తనిఖీల్లో భాగంగా టేకులపల్లి పోలీసులు కొత్తగూడెం,ఇల్లందు ప్రధాన జాతీయ రహదారిలో టేకులపల్లి మండల పరిధిలో సుమారు కోటి రూపాయలు విలువగల గంజాయి పట్టుకున్న సంఘటన టేకులపల్లి పోలీస్ స్టేషన్ లో సిఐ బత్తుల సత్యనారాయణ చాంబర్లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇల్లందు డిఎస్ పి చంద్రబాను వివరాలు వెల్లడించారు. టేకులపల్లి మండలంలోని సాయన్నపేట క్రాస్ రోడ్డు సమీపంలో మూల మలుపు వద్ద, టేకులపల్లి పోలీసులు శనివారం సాయంత్రం వాహనాలు తనిఖీలు చేస్తుండగా ఏపీ 31 డిఏ 4554 నెంబర్ గల మారుతి కార్ లో 100 గంజాయి ప్యాకెట్లు కారు డిక్కీలో ఉన్నట్లు గుర్తించి పట్టుకున్నట్లు తెలిపారు. 199.673 కేజీల, 100 ప్యాకెట్ల గంజాయి విలువ రూ.99లక్షల 83వేలు ఉంటుందని తెలిపారు. పట్టుబడిన



గంజాయి ఆంధ్ర - ఒడిస్సా బార్డర్ నుండి రాజస్థాన్ కు తరలిస్తున్నారని తెలిపారు. ఒడిస్సా నుంచి రాజస్థాన్ తరలిస్తున్న లాల్ సింగ్ చౌహన్ ను అదుపులోనికి తీసుకొని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు తెలిపారు. లాల్ సింగ్ చౌహన్ పై ఇదివరకు మూడు కేసులు ఉన్నాయని తెలిపారు. విలేకరుల సమావేశంలో టేకులపల్లి సిఐ బత్తుల సత్యనారాయణ, టేకులపల్లి ఎస్ ఐ. ఆలకుంట రాజేందర్, బోడ్ ఎస్ఐ పి. శ్రీనివాస్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు మానవీయ విలువలను నేర్పించాలి




**సూర్యాపేట ప్రతినిధి, నవంబర్ 30 (జనంసాక్షి) :** మారుతున్న ప్రపంచంతో పాటు మానవుల మధ్య సంబంధాలు కూడా మారిపోతున్నాయని, ఈ సందర్భంలో విద్యార్థులకు మానవీయ విలువలను ఉపాధ్యాయులు నేర్పించాలని అఖిల భారత విద్యావేదిక సభ్యులు ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలో జరిగిన డిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యోగానంద చారి ఉద్యోగ విరమణ సభలో పాల్గొని మారుతున్న ప్రపంచం ఉపాధ్యాయుడు అనే అంశంపై మాట్లాడారు. మానవీయ విలువలు మృగ్యమైపోతున్నాయని, ద్వేషాలు పెరిగిపోతున్నాయని, అవి తొలగిపోవాలని ఆకాంక్షించారు.అనంతరం మనం మానవ సంబంధాలు అనే అంశంపై పాలమూరు అధ్యయన వేదిక రాఘవాచారి మాట్లాడారు. పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని డిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.సోమయ్య అన్నారు.వృత్తి నిబద్ధతకు, సామాజిక బాధ్యతకు లోబడి ఉపాధ్యాయులు పనిచేయాలని డిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లింగారెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా అధ్యక్షులు పబ్బతి వెంకటేశ్వర్లు, అధ్యాపక జ్వాల ప్రధాన సంపాదకులు డాక్టర్ గంగాధర్, రాష్ట్ర కార్యదర్శి లింగయ్య, లక్ష్మణ్, సుదర్శన్, నాగయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి వేణు, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు వెంకటేశ్వర్లు, రమణ, సింహాద్రి, యాదగిరి, క్రాంతి,కవిత, చంద్రశేఖర్ రెడ్డి, నాగన్న, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ "డిట్వా"పై జాగ్రత్తలు పాటించాలి

**కల్లూరు, నవంబర్ 30 (జనం సాక్షి) :** డిట్వా" తుఫాన్ ప్రభావం ఖమ్మం జిల్లా సహా కల్లూరు మండలంపై కూడా ఉండే అవకాశం ఉన్నట్లుతెలంగాణ వాతావరణ శాఖ తెలియజేసిందని కల్లూరు మండల అగ్రికల్చరల్ ఆఫీసర్ మాదాభత్తుల రూప ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నేపథ్యంలో ఆదివారం నుండి రానున్న మూడు రోజుల పాటుకల్లూరు మండలంలో వర్షాలు అధికంగా కురిసే అవకాశమున్నందున రైతు సోదరులు ధాన్యాన్ని భద్రపరచుకునే విషయంలో వ్యవసాయ అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. తుఫాను ప్రభావంతో అధికంగావర్షం కురిసే అవకాశాలు ఉన్నందున, కొత్త గా రైతులు వరి కోతలను 2-3 రోజులు తాత్కాలికంగా ఆపాలని రైతులకు సూచించారు. ఇప్పటికే కోసిన ధాన్యాన్ని బయట ఉన్న ధాన్యంపై వర్షం తగలకుండా టార్పాలిన్‌తో కప్పాలని, ధాన్య బస్తాలను



నేలపై నేరుగా పెట్టకుండా ప్యాలెట్ లేదా రేకులపై ఉంచాలని కోరారు. తడి తేమ ఎక్కువగా చేరకుండా ధాన్యాన్ని ఎత్తైన, సురక్షిత ప్రదేశంలో ఉంచుకోవాలని సూచించారు. రైతు సోదరులు తగిన జాగ్రత్తలు తీసుకుని నష్టాన్ని నివారించగలరని కోరారు.

## అంబేద్కర్, పూలే జీవితాలు నేటి యువతకు స్ఫూర్తి

- అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, నత్తి మైసయ్య

**బోడుప్పల్, నవంబర్ 30 (జనంసాక్షి) :** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్లో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 354వ ఆదివారం జ్ఞానమాల కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కొత్త చిట్టి గౌడ్, బజార్ కిరణ్ గౌడ్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అదేవిధంగా సంఘసేవకుడు జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా జ్యోతిరావు పూలే కు నివాళులర్పించి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా నత్తి మైసయ్య మాట్లాడుతూ అంబేద్కర్, జ్యోతిరావు పూలే జీవితాలను ఆదర్శంగా తీసుకొని నేటి యువత ఉన్నత శిఖరాలను చేరుకోవాలని, అన్ని రంగాలలో రాణిస్తున్న యువత రాజకీయ రంగంలో కూడా ప్రవేశించి భావిభారత నిర్మాణానికి కృషి చేయాలని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో దళిత, బహుజన యువకులు అధిక సంఖ్యలో పోటీ చేయాలని నత్తి మైసయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర సెక్రెటరీ ఇటుకల రవీందర్, భూ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుగ్గ మైసయ్య, అంబేద్కర్ ఆశయ సాధన సంఘం సభ్యులు సాయి బండారి, గరుగుల యాకయ్య, చిల్ల అంజయ్య, యేసు రాజు, భరత్ తదితరులు పాల్గొన్నారు.



# సైబరాబాద్‌లో పోలీసుల వీకెండ్ డ్రంక్ అండ్ డ్రైవ్

- 431 మంది కేసు నమోదు

**శేరిలింగంపల్లి, నవంబర్ 30 (జనంసాక్షి) :** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో యధావిధిగా శనివారం రాత్రి నుండి ఆదివారం తెల్లవారుజాము వరకు వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ ను సైబరాబాద్ కమిషనరేట్ పరిధి ట్రాఫిక్ విభాగం పోలీస్ అధికారులు నిర్వహించారు. ఇందులో భాగంగా మొత్తం 431 మందిపై కేసు నమోదు కావడం జరిగింది. ఈ సందర్భంగా ట్రాఫిక్ పోలీస్ అధికారులు ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో వివరాలను వెల్లడిస్తూ శనివారం రాత్రి నుండి ఆదివారం ఉదయం వరకు సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ విభాగం పోలీసుల వీకెండ్ స్పెషల్ డ్రైవ్ ను విస్తృతంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మద్యం సేవించి వాహనాల నడుపుతున్న వ్యక్తులు భారీగా పట్టుబట్టడం జరిగిందని తెలిపారు. మొత్తం 431 మంది వాహనదారులు, వ్యక్తులు



మోతాదుకు మించి మద్యాన్ని సేవించి పట్టుబడగా ఇందులో 325 మంది ద్విచక్ర వాహనాల డ్రైవర్లు, 16 మంది ఆటో రిక్షా డ్రైవర్లు, త్రీ వీలర్ వాహనదారులు కాగా 86 మంది కార్లను, ఇతర ఫోర్ వీలర్‌లను నడుపుతున్న డ్రైవర్లు అలాగే 4 గురు హెవీ వెహికల్ లను నడిపిస్తున్న డ్రైవరు ఉన్నట్లు పోలీస్ అధికారులు తెలిపారు. ఇందులో 378 మంది బ్లడ్ ఆల్కహాల్ కాన్సన్ట్రేషన్ తో పట్టుబడడం జరిగిందని, దీనిని కనిష్ఠంగా 35 ఎంజి/100 ఎంఎల్ నుండి 200 ఎంజి/100 ఎమ్మెల్ వరకు, 42 మంది 201 ఎంజి/100 ఎమ్ఎల్ నుండి 300 ఎంజి/100 ఎం ఎల్ మద్యం సేవించడం జరిగిందని, అలాగే 11 మంది 301 ఎంజి/100 ఎమ్మెల్ నుండి 500 ఎంజి/100 ఎమ్మెల్ వరకు మద్యాన్ని సేవించి పట్టు బడడంపట్ల ట్రాఫిక్ విభాగం పోలీస్ అధికారులు ఒకింత అసహనం వ్యక్తం చేశారు. పట్టుబడిన వారందరినీ హైకోర్టు లో ప్రవేశపెట్టగా 320 మంది డిడి కేసులను కోర్టు పరిష్కరించే డిస్పోస్ చేయగా ఇందులో 264 మందికి నగదు పెనాల్టీ ని విధించగా 21 జరిమానా జరిమానా, సామాజిక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పోలీసు అధికారులు వెల్లడించారు.

## ఎన్నికల నియమావళిని పాటించాలి

- కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట ప్రతినిధి, నవంబర్ 30 (జనంసాక్షి) :** ఎన్నికల ప్రవర్తన నియమావళిని ప్రతి ఒక్కరూ పాటించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.ఆదివారం సూర్యాపేట మండలం ఇమాంపేట, మునగాల, నడిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలలో ఏర్పాటు చేసిన రెండో విడత గ్రామపంచాయతీ సర్పంచులు, వార్డు మెంబర్ల నామినేషన్ స్వీకరణ కేంద్రాలను సందర్శించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సూర్యాపేట, చివ్వెంల,మోతె, మునగాల, నడిగూడెం, కోదాడ, చిలుకూరు, అనంతగిరి మండలాల్లోని 181 గ్రామ పంచాయతీలు, 1628 వార్డు సభ్యులకి ఆదివారం నుండి రేపటి వరకు 49 నామినేషన్ కేంద్రాలలో రెండో విడత ద్వారా నామినేషన్ స్వీకరించడం జరుగుతుందని తెలిపారు.అధికారులు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు.జిల్లాలో ఎన్నికలు పారదర్శకంగా,నిష్పక్షపాతంగా జరిగే విధంగా అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సూర్యనారాయణ, ఎంపిడిఓలు బాలకృష్ణ,రమేష్ దీన్ దయాల్,మల్సూర్, నాయక్, ఆర్ఓలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాస్వామ్య మనుగడకు మీడియా పాత్ర కీలకం

- గద్వాల జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్

**గద్వాల నడిగడ్డ, నవంబర్ 30 (జనం సాక్షి) :** ప్రజలకు, ప్రభుత్వానికి అనుసంధానకర్తలుగా ఉండే జర్నలిస్టులు సమాజ అభివృద్ధిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తారని,ప్రజాస్వామ్య మనుగడకు మీడియా పాత్ర ఎంతో కీలకమని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ అన్నారు. ఆదివారం గద్వాలలోని వజ్రా అభినందన్ బ్యాంకిట్ హాల్లో తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల (టీయుడబ్ల్యూజే) జిల్లా నాలుగవ మహాసభలకు ఎస్పీ శ్రీనివాస్ రావు తో కలిసి కలెక్టర్ విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగో స్తంభంగా ఉన్న మీడియా విశ్వసనీయ వార్తలతో ప్రజల ఆదరాభిమానాలు చూరగొనాలని ఆకాంక్షించారు. జర్నలిస్టులు ప్రజలకు ఉపయోగపడే వార్తలు రాయడం వలన ప్రభుత్వ యంత్రాంగం కూడా వాటిపై స్పందించి తగు చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు.ఏదైనా ఒక విషయాన్ని వక్రీకరించి రాస్తే ప్రజల నమ్మకాన్ని కోల్పోవాల్సి వస్తుందని, నిజాలను రాసినప్పుడే మీడియాకు గౌరవం ఉంటుందన్నారు. తాను యుపిఎస్సి పరీక్షలకు సాధన చేసేటప్పుడు ప్రతిరోజు ఉదయాన్నే న్యూస్ పేపర్స్ చదవడం వలన తన వ్యక్తిత్వాన్ని, ఆలోచన విధానాన్ని మెరుగుపరచుకోవడానికి అవకాశం ఏర్పడిందన్నారు. ప్రతినిత్యం పత్రికల్లో వచ్చే ముఖ్యమైన అంశాలను నోట్ చేసుకోవడం వలన పోటీ పరీక్షల్లో అడిగే కరెంట్ అఫైర్స్ లో ఎక్కువ మార్కులు తెచ్చుకోవచ్చని పేర్కొన్నారు. టియుడబ్ల్యూజే ఆధ్వర్యంలో జర్నలిస్టులకు వివిధ సందర్భాల్లో సెమినార్లు, శిక్షణ తరగతులు నిర్వహించడం అభినందనీయమని, ఫలితంగా జర్నలిస్టులు తమ వృత్తిలో మరింత ప్రతిభ చాటుతారు అన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు కృషి చేస్తామని, ఆమోదయోగ్యమైన



ఇతర డిమాండ్లను పరిష్కరించేందుకు నిబంధనల ప్రకారం ముందుకు వెళ్తామన్నారు. జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చిన పరిష్కరిస్తామని, వారి విలువైన సేవలు భవిష్యత్తులోనూ ప్రజలకు అందేలా కృషి చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు.

జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ అన్ని వృత్తుల్లో కెల్లా జర్నలిజం ఎంతో పవిత్రమైనదని, ఒకప్పుడు జర్నలిస్టులకు ఎంతో విలువ ఉండేదని దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. స్వాతంత్ర్యద్యమంలో ఎన్నో పత్రికలు ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు, స్వాతంత్ర్య స్ఫూర్తిని కలిగించడానికి ప్రధాన పాత్ర పోషించాయని కొనియాడారు. ప్రస్తుతం ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియాతో పాటు సోషల్ మీడియా ద్వారా ప్రతి పౌరుడు వివిధ అంశాలపై తమ అభిప్రాయాలను తెలియజేయగలుగుతున్నారన్నారు. మీడియాలో ఏదైనా వార్త వస్తే ప్రజల మనోభావాలపై ఎలాంటి ప్రభావం చూపుతోందో అనే విషయాన్ని ఆలోచించి జర్నలిస్టులు తమ విధులను నిర్వర్తించాలని సూచించారు.ఏదైనా సంఘటన జరిగిన వెంటనే పూర్వపరాలు పూర్తిగా తెలుసుకోకుండా తమ మీడియా సంస్థకే క్రెడిట్ రావాలని తప్పుడు వార్తలను వేగంగా వ్యాపింప చేస్తే ప్రజల్లో విశ్వాసం కోల్పోవాల్సి వస్తుందన్నారు. ప్రస్తుత సమాజంలో ప్రతి వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకుంటున్నాయని, వ్యక్తిత్వ వికాసానికి, సమాజ ప్రగతికి నైతిక విలువలు దోహదపడతాయని మీడియాకు అవి అత్యంత ఆవశ్యకమన్నారు. ఏదైనా సంఘటనకు సంబంధించి ఆధారాలు లేకుండా పుకార్లను వ్యాపింప చేయడం వలన ప్రజలపై అది తీవ్రమైన ప్రభావాన్ని చూపి దుష్పరిణామాలు చోటు చేసుకునే ప్రమాదం ఉందన్నారు. జర్నలిస్టులు ఎవరికి భయపడకుండా, ఒత్తిళ్లకు లొంగకుండా ప్రజల సమస్యలపై క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవాలను రాయడం వలన ప్రభుత్వ పరిపాలన వ్యవస్థకు మేలు చేసిన వారవుతారన్నారు. దాంతో అధికార యంత్రాంగం ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ఆస్కారమేర్పడుతుందన్నారు.జర్నలిస్టులపై దాడులు జరగకుండా తగిన చర్యలు తీసుకునే బాధ్యత తమపై ఉందని, వారి హక్కులను కాపాడేందుకు ఎల్లవేళలా కృషి చేస్తామన్నారు. టియుడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ మాట్లాడుతూ విలువలతో కూడిన జర్నలిజం సమాజానికి మేలు చేస్తుందని, ఫలితంగా ప్రజల్లో విలేకరులకు గౌరవం పెరుగుతుందన్నారు. సోషల్ మీడియా విస్తృతమైనప్పటికీ నిజాలను రాసే వారికే విలువ ఉంటుందని పేర్కొన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా ప్రజలు ఎంతో చైతన్యవంతులని, ఇక్కడి జర్నలిస్టులు సైతం ప్రజలకు మేలు చేసే వార్తా కథనాలు రాస్తూ బాధ్యతాయుతంగా పనిచేయడం సంతోషకరమన్నారు. వర్కింగ్ జర్నలిస్టుల హక్కులు కాపాడేందుకు, ఐక్యతగా ఉండేందుకు తమ సంఘం ఎన్నో ఏళుగా పని చేస్తోందన్నారు. ప్రభుత్వం అర్హులైన వారికే అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని, జర్నలిస్టుల వెల్ఫేర్ కమిటీలను పునరుద్ధరించాలని కోరారు.

ఈ మహాసభల్లో టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ నారాయణ,మధు గౌడ్, శ్యామ్,బాలస్వామి, కన్నయ్య, ప్రశాంత్,జిల్లా అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ,ఇతర సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## సీఐటీయూ రాష్ట్ర 5వ మహాసభలను జయప్రదం చేయండి

- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ప్రవీణ్ కుమార్




**సదాశివపేట, నవంబర్ 30 (జనం సాక్షి) :** తెలంగాణ సిఐటియు రాష్ట్ర ఐదవ మహాసభలో మెదక్ లో డిసెంబర్ 7, 8, 9 తేదీలలో మూడు రోజులపాటు జరుగుతున్నాయని ,ఈ మహాసభల్లో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం సదాశివపేట సిఐటియు కార్యాలయంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కార్మిక వర్గ సమస్యలపై నిరంతరం పోరాడుతున్న సిఐటియు రాష్ట్ర ఐదవ మహాసభలు జయప్రదం చేయాలని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలకు అనుసరిస్తూ కార్మిక చట్టాలను మొత్తం మార్చి 4 లేబర్ కోడ్ లను అమల్లోకి తెచ్చింది అన్నారు. ఇప్పటివరకు ఉన్న కార్మిక హక్కులు మొత్తం కాలరాస్తు 8 గంటల పని విధానం స్థానంలో 12 అమలు చేయాలని ప్రయత్నం చేస్తుందని, భవిష్యత్తులో కాంట్రాక్ట్ ఎఫ్ టి సి పేరుతో కార్మికులను యజమాన్యం పనిచేయించుకునే విధంగా చట్టాలు మార్చారు అన్నారు. స్కీం వర్కర్లైన అంగన్వాడి ఆశ వర్కర్లకు జీతాలు పెంచాలని వారిని పర్మనెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై భవిష్యత్తులో పోరాటాలు నిర్వహించేందుకు ఈ మహాసభ కర్తవ్యాలను రూపొందిస్తుంది అన్నారు. డిసెంబర్ 7 8 9 తేదీల్లో మూడు రోజుల పాటు మెదక్ జిల్లాలోని జరిగే తెలంగాణ రాష్ట్ర సిఐటియు 5వ మహాసభలు జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు శ్రీనివాస్, నీలం మల్లేశం, జీ. శ్రీనివాస్, వేణుగోపాల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందించాలి

- ఎమ్మెల్సీ డా చిన్న మైల్ అంజిరెడ్డి



**జిన్నారం, నవంబర్ 30 (జనం సాక్షి) :** సంగారెడ్డి జిల్లా గడ్డపోతారు మున్సిపల్ పరిధిలోని మాదారం కాంగ్రెస్ ప్రభుత్వం రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వకుండా విశ్రాంత ఉద్యోగులు, ఉపాధ్యాయులు అరిగోస పెడుతుందని ఎమ్మెల్సీ డా. చిన్న మైల్ అంజిరెడ్డి అన్నారు. సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం మాదారం లో పీఆర్టీయూ మండల ప్రధాన కార్యదర్శి కృష్ణ గౌడ్ ఉద్యోగ విరమణ అభినందన సభలో ఆయన పాల్గొని మాట్లాడాడు.. సైంటిస్ట్, డాక్టర్స్, పోలీస్ ఎవ్వరైనా తయారు చేసేది.. టీచరే.. ఇతర ఉద్యోగుల కంటే గౌరవం, గుర్తింపు టీచర్స్ కు ఉంటదన్నారు. 30 ఏళ్ల పాటు ప్రజలకు సేవలందించిన ఉద్యోగులకు, టీచర్స్ ప్రభుత్వం రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వారి ఆవేదన అర్థం చేసుకోవాలన్నారు. రిటైర్మెంట్ తరువాత కుటుంబ సభ్యులతో ఆనందంగా గడిపే సమయంలో, విశ్రాంత ఉద్యోగుల ఆనందాన్ని దూరం చేయద్దన్నారు. వారికీ హక్కుగా తాము పొందాల్సిన బెనిఫిట్స్ కోసం ప్రభుత్వ కార్యాలయాలు, కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని, పైరవీలు చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొందన్నారు.

# ఉద్యోగుల, ఉపాధ్యాయుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి తగ్గదు

- పెండింగ్ డిఎలు, పీఆర్సీ లను వెంటనే ప్రకటించాలి
- టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు కె. రవి కుమార్ డిమాండ్

**జడ్చర్ల, నవంబర్ 30 (జనంసాక్షి) :** ఉద్యోగులు, ఉపాధ్యాయుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని విడనాడాలని, ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన పెండింగ్ డిఏలను, పిఆర్సిని వెంటనే ప్రకటించాలని టిఎస్ యూటిఎఫ్ జిల్లా అధ్యక్షులు కె. రవి కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం జడ్చర్ల మండల కేంద్రంలోని ఎంఆర్సిలో జరిగిన టీఎస్ యుటిఎఫ్ మండల మహాసభకు జిల్లా అధ్యక్షులు కె.రవి కుమార్ హాజరై ప్రసంగించారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన డిఏ లు, పిఆర్సీనీ వెంటనే ప్రకటించి, పెండింగ్ బిల్లులను త్వరగా క్లియర్



చేయాలని డిమాండ్ చేశారు. సీనియర్ ఉపాధ్యాలకు నష్టం కలిగించే టెట్ పాస్ కావాలనే నిబంధనను వెంటనే తొలగించాలని కోరారు. సిపిఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలన్నారు. విద్యారంగానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్ ను పెంచాలని డిమాండ్ చేశారు. అనంతరం జడ్చర్ల మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా కారంగి కృష్ణ, ప్రధాన కార్యదర్శి గా జి. నరేష్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా గోవర్ధన్, శ్రీదేవి, కోశాధికారిగా శ్రీనివాస్ ఆర్య, కార్యదర్శులుగా బాల చంద్రుడు, నాగరత్నం మల్లస్వామి, వెంకటస్వామి, శివకుమార్, నజీర్, కృష్ణవేణి, నాగేశ్వరీ, సాంస్కృతిక కమిటీ కన్వీనర్ గా నాగరత్నం, మహిళా కమిటీ కన్వీనర్ గా భాగ్యలక్ష్మి, అకడమిక్ కన్వీనర్ గా శంకర్ బాబు, కార్యవర్గ సభ్యులుగా వెంకట లక్ష్మీ, గౌసియా బేగం, గుండం రవి, సుజాత, శ్రీనివాస్, రామకృష్ణ, రాధిక, రమాదేవి, మయూరి, రాధమ్మ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు మన్యం, శ్రీనివాస్, నాయకులు వెంకటయ్య, రమేష్, ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయిలో పథకాలు సాధించాలి

- అథ్లెటిక్స్ సెక్రెటరీ రమణ




**నారాయణపేట, నవంబర్ 30 (జనం సాక్షి) :** జిల్లా స్థాయిలో ప్రతిభ చూపిన అథ్లెట్లు రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చూపి పథకాలు సాధించాలని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి రమణ అన్నారు.నారాయణపేట మినీ స్టేడి యంలో ఆదివారం అథ్లెటిక్స్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రాస్ కంట్రీ అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిం చారు. ఈ పోటీలను జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధా న కార్యదర్శి రమణ జెండా ఊపి పరుగును ప్రారంభించా రు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో పథకాలు సాధించాలని జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని తెలిపా రు.జిల్లాలోని క్రీడాకా రులు సుమారు 150 మంది బాలు రు బాలికలు 2కి. మీ , 4కి. మీ, 6కి. మీ,8కి. మీ,10కి. మీ విభాగాల్లో ఎంతో ఉత్సా హంగా పాల్గొన్నారు. గెలుపొం దిన క్రీడాకారులకు బంగారు, వెండి, కాంస్య పతకాలతో పాటు ప్రశంసా పత్రాలు అందజేశారు. జనవరి 4 న రంగారెడ్డి జిల్లాలో జరగ బోయే11 వ రాష్ట్ర స్థాయి క్రాస్ కంట్రీ ఛాంపియన్షిప్‌లో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో వనవాసి కళ్యాణ్ పరిషత్ ప్రెసిడెంట్ సూర్య నాయక్, ఖేలో ఇండియా అథ్లెటిక్స్ కోచ్ హారిక , పీడీ బీరప్ప, విజయ్, స్వప్న, మహేష్, క్రికెట్ కోచ్ అజయ్, జనార్ధన్, అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్బందులు రాకుండా నామినేషన్ వేసేటట్లు చూడాలి

- ఎన్నికల పరిశీల కురాలు భారతీయుల కృతి

**తూప్రాన్, నవంబర్ 30 (జనం సాక్షి) :** పంచాయతీ ఎన్నికలలో అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సజావుగా నామినేషన్ జరిగేలా చూడాలని ఎన్నికల పరిశీలకులు భారతి లక్పతి నాయక్ ఎన్నికల సిబ్బందిని ఆదేశించారు. తూప్రాన్ పరిధిలోని ఇమాంపూర్ గ్రామంలో పోలింగ్ కేంద్రాలను ఎన్నికల సాధారణ పరిశీలకు భారతి లక్పతి నాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేస్తూ పోలింగ్ సమయం దగ్గర పడుతున్నందున పోలింగ్ కేంద్రాలకు మార్కింగ్ వెంటనే చేపట్టాలని, అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. తూప్రాన్ లో గ్రామపంచాయతీ ఎన్నికల రెండో విడత నామినేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నామినేషన్ సజావుగా జరిగేలా చూడాలని రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఆర్డీవో జై చంద్రారెడ్డి, ఎంపీడీవో సాలిక తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి అధికారులు తదితరులు పాల్గొన్నారు. రెండో విడత ఎన్నికల నామినేషన్ ప్రక్రియలో భాగంగా 14 గ్రామ సర్పంచ్ పదవులకు 18 వార్డులకు నామినేషన్ లు వేశారని ఎంపీడీవో సాలిక తెలిపారు నామినేషన్ల సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు ఆర్డిఓ జయచంద్రారెడ్డి సీఐ రంగాకృష్ణ లు నామినేషన్ కౌంటర్లను పరిశీలించారు. గుండ్రెడ్డిపల్లి నుండి సర్పంచ్ అభ్యర్థినిగా దోమలపల్లి యాదమ్మ కృష్ణ హిమాంపూర గ్రామం నుండి మన్నే మాధవి నాగులపల్లి గ్రామం నుండి అక్కంగారి శ్రీలత శ్రీనివాసరెడ్డి హిమాంపూర్ గ్రామం నుండి మన్నె మాధవి రమేష్ మల్కాపూర్ నుండి కుమ్మరి బాలకృష్ణ ఆంజనేయులు గౌడ్ లు సర్పంచ్ అభ్యర్థులుగా నామినేషన్ వేశారు.



## మెదక్ రోడ్డు బాగు చెయ్యాలని నాలుగు గ్రామాల ప్రజల ఆందోళన



**మెదక్, నవంబర్ 30 (జనం సాక్షి) :** జిల్లా కేంద్రమైన మెదక్ నుండి వెల్దుర్తి మండల కేంద్రానికి గల రోడ్డును బాగు చేయకుంటే స్థానిక సంస్థల ఎన్నికలను బహిష్కరిస్తామని మండలంలోని రామయపల్లి బండ పోసానిపల్లి ఎదులపల్లి కలానుశెట్టిపల్లి గ్రామాల ప్రజలు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆదివారం కాలాను శెట్టిపల్లి గ్రామానికి వెళ్లే రోడ్డుకు అడ్డంగా బైఠాయించి ధర్నా నిర్వహించారు.జిల్లాకేంద్రానికి, మండల కేంద్రానికి దగ్గర్లో ఉన్న తమ గ్రామాలురోడ్డు పూర్తిగా ధ్వంసం కావడంతో తమ గ్రామాలు అన్ని రంగాల్లోఅభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయని ప్రజలు పాలకులతీరుపై మండిపడ్డారు.ఇప్పటికే రోడ్డు పూర్తిగా గుంతలు పడి ప్రమాదకరంగామారడంతో ఇది రోడ్డు గుండా ప్రయాణించిన ఎద్దులపల్లి గ్రామానికి చెందిన రవి బండ పోసాని పల్లి గ్రామానికి చెందిన పిరయ్య రామయపల్లికి చెందిన పుష్పమ్మ కలాను శెట్టిపల్లి చెందిన వీరయ్యలుద్విచక్ర వాహనాలుపైనుండిపడి మృతి చెంది కుటుంబాలు పెద్ద దిక్కును కోల్పోయాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు దుస్థితి అధ్వానంతో గ్రామానికి వైద్య సేవలనిమిత్తంవచ్చే అంబులెన్స్ లురావడంలేదని అలాగే ప్రభుత్వ పాఠశాలకు విద్య బోధన చేసేఉపాధ్యాయులు పలు రంగాల్లో సేవలుచేసే ఉద్యోగులు సైతం గ్రామాలకు రావడానికి ఇబ్బందులు పడుతున్నారని ఆయా గ్రామాల ప్రజలు తెలిపారు. చివరకు తమ గ్రామాలకు రోడ్ల పరిస్థితి చూసి పిల్లలను కూడా ఇవ్వడం లేదని ఆయాగ్రామాల పెద్దలు యువకులు తెలిపారు ఇప్పటికైనా ప్రభుత్వం మెదక్ వెల్దుర్తి రహదారిని విస్తరణచేసి తమ ప్రధాన సమస్యలను తీర్చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# మహిళలపై పెరుగుతున్న హింసను ప్రతిఘటిద్దాం

- మహిళాల హక్కుల పరిరక్షణ కోసం ఐక్య పోరాటాలు చేద్దాం
- ఐద్వా జాతీయ మహాసభలను జయప్రదం చేయాలి
- సంగారెడ్డిలో మహాసభల కరపత్రం విడుదల

**సంగారెడ్డి టౌన్, నవంబర్ 30 (జనం సాక్షి) :** అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం 14వ జాతీయ మహాసభలు 2026 జనవరి 25 నుండి 28, వరకు హైదరాబాద్ నగరంలో జరగనున్నాయని ఐద్వా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జి. సునీత, నాయిని లలిత అన్నారు. ఆదివారం కేవల్ కిషన్ భవన్ సంగారెడ్డి ఐద్వా జిల్లా కమిటీ సమావేశం అనంతరం మహాసభల కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న హింసను ప్రతిఘటించి,



ఐక్య పోరాటాలు, ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. మొదటిసారిగా తెలంగాణ రాష్ట్రంలో ఐద్వా జాతీయ మహాసభలు జరుగుతున్నాయని, దేశ నలుమూలల నుండి 1000 మంది ప్రతినిధులు హాజరవుతున్నారని అన్నారు. నాలుగు రోజులపాటు జరిగే ఈ మహాసభలలో దేశవ్యాప్తంగా మహిళలు ఎదుర్కొనే ప్రధాన సమస్యలు చర్చించి భవిష్యత్ కార్యాచరణ,మహిళా ఉద్యమాలకు,దిశా నిర్దేశం చేయనున్నారని తెలిపారు.జాతీయ సంఘమైన ఐద్వా,మహిళల సమాన హక్కులు, విద్య, వైద్యం, బాల్యవివాహాల నిషేధం, వరకట్న వేధింపుల నిరోధానికి, పని ప్రదేశంలో లైంగిక వేధింపులు, స్థానిక సంస్థల్లో 50 శాతం రిజర్వేషన్లు తదితర సమస్యలపై అనేక పోరాటాలు చేసిందని అన్నారు.ఈ మహాసభల సందర్భంగా మహిళల స్వేచ్ఛ, సమానత్వం, ఉపాధి, అధిక ధరలు, అణిచివేతలకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా మహిళలను,బాలికలను చైతన్యవంతం చేస్తూ సెమినార్లు, సదస్సులు, చర్చ గోష్టులు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. మహిళా ఉద్యమాన్ని మరింత బలోపేతం చేసేందుకు అభ్యుదయవాదులు, శ్రేయోభిలాషులు, సోదర ప్రజానీకం,ఆర్థికంగా సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సుజాత, మల్లేశ్వరి, మమత, యశోద, మంజుల, జ్యోతి, మనీ తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ల ప్రక్రియ సజావుగా నిర్వహించాలి

- అదనపు కలెక్టర్ సంచిత్



**నారాయణపేట జిల్లా బ్యూరో, నవంబర్ 30 (జనం సాక్షి) :** గ్రామ పంచాయతీలలో నామినేషన్ల ప్రక్రియ సజావుగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అధికారులకు సూచించారు.రెండో విడత పంచాయితీ నామినేషన్లు ప్రారంభం అయిన నారాయణపేట మండలం జాజాపూర్,ఆప్పక్ పల్లి,చిన్న జట్రం క్లస్టర్ సెంటర్లను ఆదివారం ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నామినేషన్ల ప్రక్రియ లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా సక్రమంగా నిర్వహించాలని సూచించారు.

# నిర్వహణ లేక నిరుపయోగం!

- నీటి నిర్వహణ లేక కంపు కొడుతున్న మూత్రశాలలు, మరుగుదొడ్లు
- మహిళా సిబ్బందికి తప్పని తిప్పలు
- మీటింగ్ సమయాల్లో కూడా బయటకు వెళ్లాల్సిందే..





**మంగపేట నవంబర్ 30(జనంసాక్షి) :** మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద నిత్యం కార్యాలయానికి వచ్చే రైతులకు, సంబంధిత అధికారుల అవసరాల కోసం నిర్మించినటువంటి మూత్రశాలలు, మరుగుదొడ్లు నీటి నిర్వహణ లేకపోవడంతో పూర్తిగా నిరుపయోగంగా మారిపోయింది. రైతు వేదిక నిర్మాణం చేపట్టినప్పుడు నేటి వసతి కల్పించకపోవడంతో నిర్మించిన వాటి నుండి నేటి వరకు కూడా నిరుపయోగంగానే ఉండిపోయాయి. నిత్యం కార్యాలయానికి సమస్యల కొరకు వచ్చే రైతులకు ఆరుబయటనే మూత్ర విసర్జన చేయాల్సిన పరిస్థితి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తపరిచారు. ఈ కార్యాలయంలోనే ప్రభుత్వ కార్యక్రమాలను కూడా కొనసాగించడం జరుగుతుంది. అలాంటి కార్యక్రమాలు జరిగినప్పుడు రైతు వేదిక వద్దకు వందలాదిగా తరలివచ్చిన సందర్భంలో కూడా మూత్ర విసర్జనకు బయటకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంటుంది అంటూ ప్రజలు వాపోయారు. ఈ సమస్యపై అధికారులు




దృష్టి సారించి రైతు వేదిక కార్యాలయం వద్ద నీటి వసతి కల్పించి మూత్రశాల లను, మరుగుదొడ్ల శుభ్రం చేయించి వినియోగంలోకి తీసుకురావాలని ప్రజలు కోరారు.

# 5న నర్సంపేటలో సీఎం పర్యటన

- 1000 కోట్లు పనులకు శంకుస్థాపన చేయనున్న ముఖ్యమంత్రి
- ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**నర్సంపేట, నవంబర్ 30 (జనంసాక్షి) :** ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి వచ్చేనెల ఐదో తారీఖున వరంగల్ జిల్లా నర్సంపేటకు పట్టణంలోని పర్యటించనున్నారు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి. ఆదివారం పేర్కొన్నారు సీఎం బహిరంగ సభ కోసం నర్సంపేట శివారు మెడికల్ కళాశాల సమీపంలో ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు ఆయన మాట్లాడుతూ సుమారు 1000 కోట్లు నిధులు అభివృద్ధి పనులు శంకుస్థాపన చేయనున్న వరంగల్ నుంచి నర్సంపేట చేస్తారని అన్నారు . 150 కోట్లతో నిర్మించిన తలపెట్టిన ఫోర్ లైన్ రోడ్లు నర్సంపేటలో 28 కోట్లతో నిర్మించిన తలపెట్టిన సమీకృతం ప్రభుత్వ కార్యాలయాలు భవన నిర్మాణానికి నర్సంపేట నుండి పాకాల సరస్సు వరకు 100 ఫీట్ల రోడ్డు నిర్మాణం నర్సంపేట నుంచి నెక్కొండ వెళ్లే రోడ్డుకు వంద ఫీట్ల రోడ్డు నిర్మాణం నర్సంపేట డిగ్రీ కళాశాల నూతన భవనం 250 కోట్లతో నిర్మించిన నిర్మించినట్టుగా మెడికల్ కాలేజ్ నూతన భవనం 26 కోట్ల తో నిర్మించి నర్సింగ్ కళాశాల సీఎం శంకుస్థాపనం చేయనున్నారు అలాగే 140 కోట్లతో ఖానాపూర్ మండలంలోని పాఠశాల సరస్సు కింద కాలువలు అధికరణ పనులు అదే మండలంలో 200 కోట్లతో నిర్మించడం ఇంటర్ క్రెడిట్ పాఠశాల భవనం నెక్కొండ నుంచి గూడూరు నెక్కొండ కేసముద్రం వెళ్లే రోడ్డుకు 100 వంద ఫీట్ల రోడ్డు శంకుస్థాపన చేస్తున్నట్టు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎ ఏసిపి రవీందర్ రెడ్డి. ఆర్డీవో ఉమారాణి .మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్. పీసీసీ సభ్యుడు రంజిత్ రెడ్డి. కాంగ్రెస్ పట్టణ నాయకులు. మాజీ ప్రజా ప్రతినిధులు. పాల్గొన్నారు

# స్థానిక సంస్థల ఎన్నికల భద్రతపై ప్రత్యేక సమీక్ష



- జిల్లా ఎస్పీ జానకి షర్మిల దిశానిర్దేశం

**నిర్మల్ బ్యూరో, నవంబర్ 30 (జనంసాక్షి) :** స్థానిక సంస్థల ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన భద్రతా చర్యలను సమీక్షిస్తూ, జిల్లా పోలీస్ క్యాంపు కార్యాలయంలో జరుగిన ప్రత్యేక సమావేశంలో జిల్లా ఎస్పీ డాక్టర్ జి.జానకి షర్మిల పోలీసు అధికారులకు దిశానిర్దేశం చేశారు. పోలింగ్ స్టేషన్ల వద్ద పటిష్ట బందోబస్తు, చెక్‌పోస్టుల పర్యవేక్షణ, సున్నిత ప్రాంతాల గుర్తింపు, రూట్ మొబైల్ మానిటరింగ్ వంటి అంశాలపై సూచనలు చేశారు. ప్రజలు భయాందోళనలేకుండా ఓటు హక్కు వినియోగించుకునేలా అన్ని సన్నాహాలు పూర్తయ్యాయని తెలిపారు. ఏవైనా అనుమానాస్పద కదలికలు లేదా నియమావళి ఉల్లంఘనలు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచార మివ్వాలని ఆమె కోరారు. ఈసమావేశంలో ఏఎస్పీ రాజేష్ మీనా, జిల్లా పోలీస్ ఇన్స్పెక్టర్లు, ఎస్ఐలు పాల్గొన్నారు.



# మానవత్వం పరిమళించిన వేళ

- స్నేహం కోసం చేయి చేయి కలిపిన బాల్య మిత్రులు

**నిర్మల్ రూరల్, నవంబర్30 (జనంసాక్షి) :** పక్క వారు ఏమైతే నాకెందుకులే అనేవారు ఉన్నటువంటి నేటి సమాజంలో తమతో చిన్నప్పటి నుంచి పదవ తరగతి వరకు చదువుకున్నటువంటి మిత్రురాలు(మోటార్ న్యూరో)వ్యాధితో సతమతమవుతున్న విషయాన్ని తెలుసుకున్న మిత్రులు తమవంతుగా ఏదో కొంత సహాయాన్ని అందించాలన్న ఉద్దేశంతో మిత్రులందరూ కలిసి తమవంతుగా 40 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వివరాల్లోకి వెళితే నిర్మల్ జిల్లా నర్సాపూర్"జి" మండలం రాంపూర్ గ్రామానికి చెందిన బి.కవిత గత కొంతకాలంగా నరాలకు సంబంధించిన వ్యాధితో బాధపడుతుంది. ఈ విషయాన్ని తెలుసుకున్న మిత్రులు, స్నేహితురాలు కవిత ఇంటికి ఆదివారం వెళ్లి,ఆమెను పలకరించి తమ వంతుగా ఆర్థిక సహాయాన్ని అందించారు. సుమారు 25 ఏళ్ల నాటి చిన్ననాటి మిత్రులను చూసి గుర్తు పట్టిన కవిత కన్నీరు మున్నీరు గా విలపించిన తీరు మిత్రులందరికి కంటతడి పెట్టించింది. ఆ తర్వాత ఆమెకు మానసిక స్థైర్యాన్ని అందించి,అప్పటి పాత మధుర స్మృతులను గుర్తు చేసి తనకు కాసేపు మానసిక ఉల్లాసాన్ని,ఆనందాన్ని అందించారు. ఈ కార్యక్రమం లో మిత్రులు రంజిత్ కుమార్,జమీల్ షా,సాయినాథ్,భూమన్న, శ్వేత, మృణాళిని, ప్రమీల, నజీమా, శారద, రాజేశ్వరి, సృజన, తదితరులు పాల్గొన్నారు.




# నామినేషన్ క్లస్టర్ సెంటర్‌ను పరిశీలించిన జిల్లా ఎన్నికల పరిశీలకులు

**నిర్మల్ రూరల్, నవంబర్30 (జనం సాక్షి) :** నిర్మల్ జిల్లా సోన్ మండలం కడ్తాల్ గ్రామపంచాయతీ నామినేషన్ క్లస్టర్ సెంటర్ ను గ్రామపంచాయతీ ఎన్నికల జిల్లా పరిశీలకులు అయేషా మస్రత్ ఖానం ఆదివారం పరిశీలించారు. ఎన్నికల పరిశీలకుల వెంట నిర్మల్ గ్రామీణ ఎంపీఓ కే.శ్రీనివాస్ గౌడ్,సోన్ ఎంపిఓ జ్యోతి, పంచాయతీ సెక్రెటరీ లక్ష్మణ్ తదితరులు ఉన్నారు



# పెద్దవంగరలో కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్

**పెద్ద వంగర నవంబర్ 30(జనం సాక్షి)** మండలలోబొమ్మకల్ (రెడ్డికుంట తండ) గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత తెలంగాణ ఉద్యమకారుడు తొర్రూరు మాజీ జడ్పీటీసీ జాటోత్ కమలాకర్, ఆదివారం పర్వతగిరిలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు,సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలోకి స్వచ్ఛందంగా చేరారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, సోమ నరసింహ రెడ్డి వెంకట్రామయ్య,బానోత్ సోమన్న, బానోత్ గోపాల్, తదితరులు పాల్గొన్నారు..

# ఎన్నికల క్లస్టర్ కేంద్రాలను పరిశీలించిన ఎన్నికల పరిశీలకులు

- బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ బి.బాల మాయాదేవి



**వరంగల్ ప్రతినిధి, నవంబర్ 30(జనంసాక్షి):** గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ సజావుగా నిర్వహించుటకు ఎన్నికల అధికారులు ఎన్నికల నిబంధనలను తూచ తప్పకుండా పాటించాలని జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు, రాష్ట్ర వెనుకబడిన వర్గాల సంక్షేమ కమిషనర్ బి. బాల మాయాదేవి ఐఎఎస్ గారు రిటర్నింగ్ అధికారులకు సూచించారు. ఆదివారం రెండవ విడత నామినేషన్ల ప్రక్రియను పరిశీలించడానికి సాధారణ పరిశీలకులు సంబంధిత మండలాలను సందర్శించారు. ఈ సందర్భంగా సంగెం, గీసుకొండ, నల్లబెల్లి, దుగ్గొండి మండలాల్లో నామినేషన్ స్వీకరణ కేంద్రాలను పర్వతగిరి, వర్ధన్నపేట మండలాల్లో స్క్రూటినీ ప్రక్రియను పరిశీలించారు. స్క్రు టినిలో ఎన్నికల నామినేషన్ల రికార్డుల సంరక్షణ, అభ్యర్థుల దరఖాస్తుల పరిశీలన, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ప్రక్రియ,ఎన్నికల నియమ నిబంధనలను తూ చ పాటిస్తూ పారదర్శకంగా ఉండాలని పేర్కొన్నారు. రెండవ విడత నామినేషన్ల స్వీకరణ జరుగుతున్న మండలాలు సంగెం, గీసుకొండ, నల్లబెల్లి దుగ్గొండి మండలం లో సర్పంచ్ అభ్యర్థులకు 7 నామినేషన్లు వార్డు సభ్యులకు మూడు నామినేషన్లు దాకలైనట్లు ఎంపీడీవో అరుంధతి తెలిపారు. పరిశీలకులు మాట్లాడుతూ నామినేషన్ల దరఖాస్తుల స్వీకరణ, నిబంధనల మేరకు ఉండాలని అన్నారు. ఎన్నికల ప్రక్రియలో లోపాలు చోటుచేసుకోకుండా, ప్రతి దశను నిష్పక్షపాతంగా, ఎన్నికల నిబంధనల మేరకు సిబ్బంది తమ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వర్తించాలని, ఎవరైనా నియమావళిని ఉల్లంఘించిన పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ పరిశీలనలో జిఎం ఇండస్ట్రియల్ అధికారి నరసింహమూర్తి , దుగ్గండి ఎంపీడీవో అరుంధతి,సంబంధిత మండలాల తాహసిల్దార్లు ఆర్వోలు విఆర్వోలు పాల్గొన్నారు.



# నామినేషన్ కేంద్రాలను సందర్శించిన సబ్ కలెక్టర్

**బెల్లంపల్లి, నవంబర్ 30 (జనంసాక్షి) :** బెల్లంపల్లి నియోజకవర్గంలోని బెల్లంపల్లి మండలం తాళ్ల గురిజాల, నెన్నెల మండలంలోని నెన్నెల, నందులపల్లి, కన్నెపల్లి మండలంలోని కన్నెపల్లి, జిల్లెడ నామినేషన్ కేంద్రాలను ఆదివారం బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ సందర్శించారు. నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి, 144 సెక్షన్ విధించారు. నామినేషన్ కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా నామినేషన్ ప్రక్రియ సజావుగా సాగేలా చూడలన్నారు. ఆయన వెంట ఎంపీడీఓ, ఎంపీవోలు, సంబంధిత అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# మేడారం జాతర ట్రాఫిక్ నియంత్రణకు ముందస్తు ఏర్పాట్లు

- గట్టమ్మ దేవాలయం వద్ద ట్రాఫిక్ నియంత్రణ కీలకం
- ప్రత్యామ్నాయ రహదారి ఏర్పాటుకై జిల్లా ఎస్పి కేకాన్ సుధీర్ రామనాథ్ కసరత్తు
- ట్రాఫిక్ నిరాటంకంగా ప్రవాహమే ప్రధాన ఎజెండా



**ములుగు బ్యూరో,నవంబర్30(జనం సాక్షి):** ఆసియా ఖండంలోని అతిపెద్ద గిరిజన జాతర అయిన మేడారం శ్రీ సమ్మక్క సారక్క జాతర జనవరి నెలలో ప్రారంభం కానున్న నేపథ్యంలో భక్తులు ప్రధమంగా గట్టమ్మ దేవాలయన్ని సందర్శించి మొక్కులు చెల్లిస్తారు. ఈ సందర్భంగా గట్టమ్మ దేవాలయానికి భారీ సంఖ్యలో భక్తుల తాకిడి ఉన్న నేపధ్యంలో జిల్లా ఎస్పి వాహనాల రద్దీ పార్కింగ్ పై ప్రత్యేక శ్రద్ధ వహించారు. వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించీ భక్తులకు అసౌకర్యం కలగకుండ ప్రత్యామ్నాయ దారిని ఏర్పాటు చేసేందుకు జిల్లా అటవీ అధికారి కిషన్ జాదవ్ గారితో కలిసి ఏర్పాట్లపై ఎస్పి పరిశీలించి ప్రణాళికను రూపొందించారు. ప్రభుత్వ వాహనాలు,ప్రైవేట్ వాహనాల పార్కింగ్ పై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పి తో డిఎస్పి ములుగు రవీందర్,ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శంకర్,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శంకర్ , ములుగు సీఐ సురేష్ ములుగు ఎస్సై వెంకటేశ్వర్లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**నల్లబెల్లి, నవంబర్ 30 (జనంసాక్షి):** గ్రామ పంచాయితీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. ఆదివారం మండలంలోని నారక్కపేట, రుద్రగూడెం గ్రామాలలో ఏర్పాటుచేసిన నామినేషన్ కేంద్రాలలో నామినేషన్ స్వీకరణను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం నియమ నిబంధనలకు అనుకూలంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. నామినేషన్ కేంద్రాల వద్ద ఏర్పాటుచేసిన హెల్ప్ డెస్క్ ద్వారా అందిస్తున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. విధుల పట్ల పూర్తి అవగాహనను కలిగి ఉండాలని, ఎన్నికల పరివర్తన నియమావళిని తూచా తప్పకుండా అమలయ్యేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట జడ్పీ సీఈవో రామిరెడ్డి, ఆర్డీవో ఉమారాణి, తహసిల్దార్ ముప్పు కృష్ణ, ఎంపీడీవో శుభనివాస్ ఉన్నారు.

# సోమవారం ప్రజావాణి కార్యక్రమం రద్దు

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**ములుగు ప్రతినిధి, నవంబర్ 30(జనంసాక్షి) :** జిల్లా లో గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరుగుతుందని, గ్రామ పంచాయతీ ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరగదని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని జిల్లాలోని ప్రజలంతా గమనించి సహకరించాలని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత ప్రజావాణి కార్యక్రమాన్ని యధావిధిగా కొనసాగిస్తామని వెల్లడించారు.

# మేడ్చల్ ప్రజలకు చేరువైన కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 30 (జనం సాక్షి) :** మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలో పరిపాలనా వ్యవస్థకు కొత్త ఊపిరి పోస్తూ, ప్రజలకు నేరుగా చేరువైన అధికారిగా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి ప్రజాభిమానాన్ని చూరగొంటున్నారు. పదవిలోకి వచ్చిన మొదటి రోజునుంచే "పరిపాలన అంటే ప్రజలకే సేవ" అనే ధ్యేయంతో పనిచేస్తూ జిల్లాలో అన్ని రంగాల్లో కార్యకలాపాలకు కొత్త శక్తిని తీసుకువచ్చారు.

జిల్లా విస్తీర్ణం పెద్దది, సమస్యలు ఎన్నోఅయినా, ప్రతి సమస్యను స్వయంగా ఫీల్డ్‌లోకి వెళ్లి పరిశీలించి, అధికారులు మరియు ప్రజల మధ్య సమన్వయాన్ని బలపరచడం మను చౌదరి పనిచేసే తీరు. ఈ ధోరణి వల్ల జిల్లాలోని రహదారులు, విద్య, ఆరోగ్యం, సంక్షేమం, శిశు సేవలు, దివ్యాంగ సంక్షేమం, వృద్ధుల రక్షణ వంటి రంగాల్లో స్పష్టమైన పురోగతి కనిపిస్తోంది.

ప్రజావాణిని పరిష్కార వేదికగా మార్చిన కలెక్టర్

ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని కేవలం ఫిర్యాదుల స్వీకరణగా కాకుండా తక్షణ పరిష్కారాల వేదికగా తీర్చిదిద్దారు. ప్రజలు సమర్పించే వినతులను వెంటనే పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేసి పరిష్కారం దిశగా అడుగులు వేయడం ప్రజల్లో నమ్మకాన్ని పెంచింది.

### విద్యా రంగంలో ప్రత్యేక శ్రద్ధ

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలను వరుసగా సందర్శిస్తూ విద్యార్థుల హాజరు, బోధనా విధానం, తరగతి గదులు, మరుగుదొడ్లు, తాగునీరు వంటి సౌకర్యాలను పరిశీలించారు. అవసరమైన చోట అదనపు గదుల నిర్మాణం, మరమ్మతులు, తక్షణ పునరుద్ధరణ కోసం ఇంజనీరింగ్ విభాగాలకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.

### ఆరోగ్యరంగానికి నూతన దిశ

మాతా శిశు ఆరోగ్యం, మహమ్మారుల నియంత్రణ, కిషోర బాలికల ఆరోగ్య ప్రొఫైలింగ్, అత్యవసర సేవల బలోపేతం,




గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సదుపాయాల మెరుగుదలప్రతి అంశంపై కలెక్టర్ ప్రత్యక్ష పర్యవేక్షణ చేస్తున్నారు. జిల్లాలో ప్రసూతి సంరక్షణ కేంద్రాలు, నవజాత శిశు సంరక్షణ యూనిట్లు మరియు అత్యవసర వాహన సేవలు మరింత చురుకుదనాన్ని సంతరించుకున్నాయి.

### దివ్యాంగులు ం వృద్ధులకు చిత్తశుద్ధి సేవ

జిల్లాలో దివ్యాంగులకు నిర్వహించే పోటీలు, అవగాహన కార్యక్రమాలు, వయోవృద్ధుల సంక్షేమానికి సంబంధించిన శిబిరాలకు స్వయంగా హాజరై వారికి ధైర్యం, భరోసా ఇవ్వడం మను చౌదరి ప్రత్యేకత. అంగవైకల్యం లేదా వయస్సు వల్ల ఎవరైనా ఇబ్బంది పడితే, ప్రభుత్వం వారి పక్కనే నిలుస్తుందని ఆయన ఇచ్చే హామీ ప్రజల్లో ఆదరణను పెంచుతోంది.

### ఎన్నికల విధులపై క్రమశిక్షణ

ఓటర్ల జాబితా సవరణలో తప్పులు చోటుచేసుకోకుండా, ఇంటింటి ధృవీకరణను కచ్చితంగా నిర్వహించేందుకు ఈఆర్ఓలకు స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చి ఎన్నికల నిర్వహణలో పారదర్శకతను తీసుకువచ్చారు.




### పారిశ్రామిక వృద్ధికి ఊతం

పరిశ్రమల అనుమతులు, పారిశ్రామిక మండలాల అభివృద్ధి, పెట్టుబడుల ప్రోత్సాహక చర్యలను వేగవంతం చేయడం ద్వారా మేడ్చల్%-%మల్కాజిగిరి జిల్లాను పరిశ్రమలకు అగ్రగామిగా తీసుకెళ్లే దిశగా కలెక్టర్ కృషి చేస్తున్నారు.

### సామాన్య ప్రజల మాట వినే అధికారి

పగలు–రాత్రి తేడా లేకుండా గ్రామాలు, పట్టణాలు సందర్శించడం, చిన్న సమస్యలనైనా అత్యంత ప్రాధాన్యంతో పరిష్కరించడం వల్ల మను చౌదరి ప్రజల్లో "మన కలెక్టరు"గా నిలిచారు.

అధికార విలాసం కాదుప్రజల సేవే నిజమైన పరిపాలన అని ఆయన చూపించిన తీరు జిల్లావ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటోంది.

### మేడ్చల్-మల్కాజిగిరికి దిశా నిర్దేశం

స్పష్టమైన నాయకత్వం, పారదర్శక పరిపాలన, ప్రజలతో అనుబంధం మరియు సమస్యల పరిష్కారంలో వేగవంతతఈ నాలుగు లక్షణాలతో జిల్లా పరిపాలనకు మను చౌదరి తీసుకొచ్చిన మార్పు ప్రధాన పేజీకి తగిన ప్రజాకథనం అయింది.

# నేడు బ్రహ్మోత్సవాలలో వాహన సేవలు



**మల్దకల్, నవంబర్ 30 (జనంసాక్షి) :** ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో డిసెంబర్ 1 సోమవారం ఉదయం 6 గంటలకు పంచామృతాభిషేకం 11 గంటలకు బలిహరణం చంద్రప్రభ వాహనంపై స్వామివారి ఊరేగింపు రాత్రి 8 గంటలకు బలిహరణం, మయూర వాహన సేవ, అనంతరం హనుమత్ వాహనంచే బోడి ప్రభ నిర్వహించబడును. ఈ సందర్భంగా శ్రీ ఆర్యవైశ్య సంఘం మల్దకల్ ఆధ్వర్యంలో గోదావిష్ణు పరివార్ కర్నూల్ గోకులం వారిచే విష్ణు సహస్రనామ పారాయణం విశ్వహిందూ పరిషత్ జగదీశ్వర్ రెడ్డి ప్రవచనం ఉంటాయి. అలాగే శ్రీ గిరిశాచల యోగేశ్వర ట్రస్ట్ జోగులాంబ గద్వాల జిల్లా ఆధ్వర్యంలో లలిత సంగీత కళా కార్యక్రమం జరుగుతాయని దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు, ఈవో సత్య చంద్రారెడ్డి తెలిపారు. శ్రీ తిమ్మప్ప స్వామి జాతర సందర్భంగా వివిధ రకాల దుకాణాలు వెలిశాయి. ఇప్పటికే దేవాలయ పరిసరాలు నిండిపోయాయి. ఐజ గద్వాల రోడ్డు ముఖ ద్వారం నుండి దేవాలయం వరకు రంగురంగుల విద్యుత్ దీపాలతో భక్తి మార్గం శోభాయమానంగా మారింది. గద్వాల డిఎస్పి మొగులయ్య స్వామివారిని దర్శించుకున్నారు.

# సర్పంచుల ఏకగ్రీవ గ్రామాల అభివృద్ధికి తోడ్పాటు..

- ఏకగ్రీవమైన సర్పంచ్‌లకు శుభాకాంక్షలు
- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



**తాండూరు, నవంబర్ 30 (జనంసాక్షి) :** సర్పంచుల ఏకగ్రీవ గ్రామాల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తామని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం యాలాల్ మండలం లక్ష్మీ నారాయణ పూర్ గ్రామ సర్పంచ్ గుర్రాల నాగమణి ఏకగ్రీవం కావడంతో వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సర్పంచ్ కి, వార్డు సభ్యులకు సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా తాండూరు మండలం చిట్టి ఘనపూర్ గ్రామ సర్పంచ్ పటేల్ విజయ్ కుమార్ ఏకగ్రీవం కావడంతో వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ సర్పంచ్ అభ్యర్థులు గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# అనూషను అత్యధిక మెజార్టీతో గెలిపించి ఆదరించండి

- యువ కాంగ్రెస్ నాయకుడు నాటురాయి వెంకట్రావు



**చింతకాని, నవంబర్ 30 (జనం సాక్షి) :** చింతకాని మండల పరిదిలోని నరసింహాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 6 వార్డ్ అభ్యర్థి నాటు రాయి అనూషను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని . ఆనాటి నుంచి ఈనాటి వరకు ఎంతోమంది నాయకుల ఎన్నో పార్టీలు మారిన తనను చిన్నచూపు చూసిన అలాంటి అవమానాలను తట్టుకొని కాంగ్రెస్ జెండాను తన భుజస్కంధాల మీద మోస్తూ నరసింహాపురం గ్రామంలో వాళ్ల చిన్నతనం నుంచి ఎదురుకుంటున్న సమస్యను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి సమాచారాన్ని గ్రామ సమస్యను వివరించడంలో ప్రముఖ పాత్ర వహించానని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని వెంట తన స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా సేవలు అందిస్తున్నారు అని నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ వారికి చేదోడు వాదోడుగా ఉంటూ తనకు తోచిన సహాయం చేస్తూ ఇప్పటివరకు ఏపదవులను ఆశించకుండా కాంగ్రెస్ పార్టీని నమ్మి కన్న తల్లికి కన్న బిడ్డలు ఎలానో కాంగ్రెస్ పార్టీ అలా అంటూ ఒక స్వచ్ఛంద సేవా సంస్థలు పెట్టి బీదవారికి అలాగే కుటుంబ పరిస్థితుల ప్రభావం వల్ల జీవనం సాగించలేని వారికి స్వచ్ఛంద సేవ సంస్థ ద్వారా తమ సేవలను అందిస్తూ అలాగే పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పనిచేస్తూ అందరి హృదయాల్లో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్న ఒకే ఒక్క యువ కాంగ్రెస్ నాయకుడు నాటురాయి వెంకట్రావు అన్నారు ఈ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తనపై నమ్మకం పెట్టి తన భార్య 6 వార్డ్ అభ్యర్థి నాటు రాయి అనూష కు ఓటును వేసి ఆశీర్వదించాలని గ్రామా ప్రజలను అయన కోరారు.

# గ్రామ శాఖ అధ్యక్షుడిగా చీకూరి అంజయ్య ఏకగ్రీవ ఎన్నిక

**హుజూర్ నగర్, నవంబర్ 30 (జనంసాక్షి) :** హుజూర్ నగర్ మండల పరిధిలోని గోపాలపురం లో మాజీ సర్పంచ్ శాసనాల నాగ సైదయ్య అధ్వర్యంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈడ్పుగంటి సుబ్బారావు, రాష్ట్ర ఐఎన్టియుసి ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్, పీసీసీ నెంబర్ దొంగరి వెంకటేశ్వర్లు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అరుణ్ కుమార్ దేశ్ ముఖ్, హుజూర్ నగర్ మాజీ ఎంపిపీ గూడేపు శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు చక్కర వీరారెడ్డి సమక్షంలో గ్రామ శాఖ అధ్యక్షుడి గా సీనియర్ నాయకులు చీకూరి అంజయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అంతకు ముందు అధ్యక్షుడుగా పనిచేసిన వెలిశెట్టి బ్రహ్మం కొన్నాళ్లుగా పార్టీ కట్టుబాటుకు విరుద్ధంగా, పార్టీకి వ్యతిరేకంగా కార్యకలాపాలకు పాల్పడుతుండడంతో ఆయనను తొలగించి నూతన గ్రామ శాఖ అధ్యక్షుడిగా అంజయ్యను నియమిస్తూ మండల పార్టీ అధ్యక్షుడు చక్కర వీరారెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కోప్షన్ సభ్యులు షేక్



దస్తగిరి, మాజీ సర్పంచ్ చీకురి సోమయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు యంగళ్ రెడ్డి రాంచంద్రారెడ్డి, ఐ ఎన్ టి యు సి నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురువయ్య, కాల్వ పెద్ద వెంకటేశ్వరావు, భూరుగడ్డ పిఎసిఎస్ డైరెక్టర్ షేక్ బందేల్లి, మాసంపల్లి సైదులు, చీకురి మల్లిఖార్జున్, వేలిశేట్టి ఆంజనేయులు, శ్రీ అభయ ఆంజనేయ దేవాలయ మాజీ చైర్మన్ చీకురి రామయ్య, యర్రబోలు అనిల్, చీకురి గోవింద రావు, వేలిశేట్టి నాగేశ్వరరావు, నందిగామ సుందరయ్య, రెమిడాల నర్సింహారావు, నిడిగోండ భూషయ్య, పస్తం హుస్సేన్, షేక్ నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బలపరిచిన విజయలక్ష్మిని గెలిపించండి

- కాంగ్రెస్‌లో గ్రూపులు లేవు
- మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య

**కోట్‌పల్లి, నవంబర్ 30 (జనంసాక్షి) :** కాంగ్రెస్ పార్టీలో గ్రూప్ తగాదాలు లేవని ఎమ్మెల్యే బలపరిచిన మాజీ సర్పంచ్ నక్కల విజయలక్ష్మిని గెలిపించాలని కోట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య కోరారు. కోట్ పల్లి సర్పంచ్ పదవి కోసం మాజీ సర్పంచ్ విజయలక్ష్మి ఆదివారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా కొందరు కాంగ్రెస్ నాయకులు తమకు మద్దతు ఉందంటే తమకు మద్దతు ఉందని ప్రచారం చేసుకోవడం పట్ల చైర్మన్ అంజయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పటి నుంచి తమ పార్టీ కోసం పనిచేస్తామని తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిని గెలిపించుకున్నామని గుర్తు చేశారు. పార్టీ కోసం పని చేసే కార్యకర్తలకు నాయకులకు ఎమ్మెల్యే మద్దతు ఉంటుందని ఆయన సూచన మేరకే కోటిపల్లి సర్పంచ్ అభ్యర్థిగా నక్కల విజయలక్ష్మిని నామినేషన్ వేయించినట్లు తెలియజేశారు. దాదాపు రెండు కోట్లతో కో ట్ పల్లి అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే బలపరిచిన మాజీ సర్పంచ్ నక్కల విజయలక్ష్మిని గెలిపిస్తే గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసుకోవచ్చని కోరారు.



ఎమ్మెల్యే బలపరచకపోయిన కొందరు వారిని బలపరిచినట్లు చేస్తున్న ఆరోపణలో వాస్తవం లేదని అన్నారు. ప్రజలు అపోహ పడకుండా ఎమ్మెల్యే బలపరిచిన అభ్యర్థి నక్కల విజయలక్ష్మి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల గ్రామ అధ్యక్షులు చిత్ర శేఖర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు ఉప్పరి రమేష్, మైనార్టీ అధ్యక్షులు అజీమ్ ఖురేషి, కోట్ పల్లి ఎస్సీ సెల్ అధ్యక్షులు గంగారం పద్మారావు, తదితరులు పాల్గొన్నారు.

# వైద్యుల నిర్లక్ష్యంతో పసికందు మృతి

**మణుగూరు, నవంబర్ 30 (జనంసాక్షి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని, మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యానికి ఓ పసికందు మృతి చెందిన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి రావడంతో మండల వ్యాప్తంగా సంచలనం రేగింది. వివరాల్లోకి వెళితే పినపాక మండలంలోని భూపాలపట్నం గ్రామానికి చెందిన తోలేం అరుణ నిండు గర్భిణీ పురిటి నొప్పులతో ఈ నెల 28న మణుగూరు ఏరియా ఆసుపత్రిలో చేరింది. మరుసటి (శనివారం) రోజు తెల్లవారుజామున పురిటి నొప్పులు రావడంతో వెంటనే వైద్యులకు సమాచారం అందించాగా వైద్యులు అరుణకు సాధారణ ప్రసవం చేసేందుకు ప్రయత్నించారు. గర్భంలో శిశువు 3.6 కేజీలు ఉండడం గర్భిణీ కి రక్తం తక్కువ ఉండటం వల్ల శస్త్ర చికిత్స కు ఇబ్బందికరంగా మారింది. శిశువు పరిస్థితి సరిగా లేక సాధారణ ప్రసవం చేశారు. డెలివరీ పూర్తయ్యాక పండంటి బాబుకు జన్మనిచ్చినా ఆ బాబు ఎలాంటి కదలిక లేకపోవడం గమనించిన వైద్యులు వెంటనే 108 లో భద్రాచలం ఏరియా ఆసుపత్రికి వైద్యం కోసం తరలించారు. భద్రాచలంలో వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు అప్పటికే శిశువు మృతి చెందిందని తెలిపారు. వైద్యుల నిర్లక్ష్యం వల్లే తన బాబు చనిపోయాడని వైద్యుల పై చర్యలు తీసుకోవాలని బాధితుడు తోలం శంకర్ డిమాండ్ చేస్తున్నారు.

# కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు

- గుమ్మడవెల్లిలో కారు దిగుతున్న గులాబీ నేతలు, కార్యకర్తలు



**కొండమల్లేపల్లి, నవంబర్ 30 (జనంసాక్షి) :** స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిస్తేనే గ్రామాల్లో అభివృద్ధి జరుగుతుందని కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరుతున్నారని కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని గుమ్మడవల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ యువనాయకులు పంగ రాము, నవుసు లింగం, నవుసు లింగ స్వామి, నవుసు శ్రీశైలంతో పాటు ఎనిమిది కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్బంగా వారిని కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులకు, యువకులకు, కార్యకర్తలందరినీ తమ కుటుంబ సభ్యులుగా కంటికి రెప్పలా కాపాడుకుంటామని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ బోడ యాదయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎంపిటిసి బొడ్డుపల్లి సైదులు, పంగ యాదయ్య, బచ్చనబోయిన శ్రీనివాస్ యాదవ్, బొడ్డుపల్లి నిరంజన్, ఆదిరాల రమేష్, ఎమ్మార్పీఎస్ రమేష్, శంకర్, నరసింహ, ఫయాజ్, కాసర్ల నరసింహ, బొడ్డుపల్లి రామకృష్ణ, శివ, విజయ్, కొండల్, నగేష్, చాంద్ పాషా, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఓపెనింగ్ కాలేదు..బిల్లులు రాలేదు..

- వైకుంఠధామంలో దహన సంస్కరణలకు అడ్డంకి..
- ఆవేదన వ్యక్తం చేస్తున్న గిరిజనులు..

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, నవంబర్ 30 (జనంసాక్షి) :** గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో గ్రామీణ గిరిజన ప్రాంతాల్లో వయసు పైబడి అనారోగ్యం బారినపడి ప్రమాదవశాత్తు ఎవరైన మృతి చెందితే వారికి కనీసం దహన సంస్కరణలకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వ స్థలంలో లక్షల రూపాయలు నిధులు వెచ్చించి కరెంట్ నీళ్ళతో పాటు దహన సంస్కరణల తర్వాత స్నానాలు చేయడానికి స్నానపు గదుల్లో వాటర్ షవరింగ్ కూడా ఏర్పాటు చేయించింది అప్పటి ప్రభుత్వం కానీ నేడు ఆ వైకుంఠధామాలకు సంబంధించి బిల్లులు రాలేదు ఓపెనింగ్ చేయలేదని అందులో దహన సంస్కరణలు చేయనీయకపోవడంతో గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.... రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండలం కిషన్




నగర్ గ్రామ పరిధిలోని బాపన్ గుట్ట తండా 10వ వార్డు గ్రామానికి మధ్యలో ప్రభుత్వ స్థలంలో 2023 వ సంవత్సరంలో వైకుంఠధామాన్ని సుమారు 10లక్షల రూపాయల నిధులతో నిర్మించారు కానీ నాటి నుండి నేటి వరకు ఇప్పటివరకు ఎవరి దహన సంస్కరణలు కూడా ఆ వైకుంఠధామంలో నిర్వహించలేదు గతంలో బాపన్ గుట్ట తాండాకు చెందిన సభావట్ జానీ అనే మహిళ చనిపోతే ఆమె అంత్యక్రియలు జరపడానికి వెళ్తే అందులో కొందరు వ్యక్తులు ఓపెనింగ్ కాలేదని బిల్లులు రాలేదని దహన సంస్కరణలు అందులో జరపనివ్వలేదని తాజాగా ఆదివారం నాడు బాపన్ గుట్ట తాండకు చెందిన సబావట్ శాంతి అనే గిరిజన మహిళ అనారోగ్యం బారినపడి మృతి చెందింది ఆమె అంత్యక్రియలు కూడా వైకుంఠధామం లో నిర్వహించాలని ఏర్పాట్లు పూర్తి చేస్తుంటే అక్కడికి వచ్చిన కొందరు వ్యక్తులు వైకుంఠధామంలో నిర్వహించకూడదని చెప్పడంతో మరోచోట దహన సంస్కరణలు పూర్తి చేసుకున్నారు కుటుంబ సభ్యులు ఈ విషయంపై సంబంధిత శాఖ అధికారులు వివరణ కోరగా బిల్లులు పెండింగ్ కు ఓపెనింగ్ సంబంధం లేదని అదే ప్రభుత్వం కేటాయించి గ్రామపంచాయతీ స్వాధీనంలో ఉంటుందని ఎవరైనా దహన సంస్కరణలు చేసుకోవచ్చని ఎవరైనా అడ్డుపడితే చట్ట ప్రకారం పోలీసులకు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.

# విపణి



## డుకాటీ కొత్త బైక్.. రెండు వేరియంట్స్

లగ్జరీ మోటర్‌సైకిల్ బ్రాండ్ డుకాటీ తాజాగా స్ట్రీట్‌ఫైటర్ వీ2ని భారత్‌లో ఆవిష్కరించింది. దీని ధర రూ. 17,50,200 నుంచి ప్రారంభమవుతుంది. ఇందులో 890 సీసీ వీ2 ఇంజిన్, అధునాతన ఎలక్ట్రానిక్స్, డుకాటీ చాసిస్, సిక్స్ స్పీడ్ ట్రాన్స్‌మిషన్ తదితర ప్రత్యేకతలు ఉన్నాయి.స్ట్రీట్‌ఫైటర్ వీ2, స్ట్రీట్‌ఫైటర్ వీ2 ఎస్ అని రెండు వేరియంట్స్‌లో ఇది లభిస్తుంది. ఇందులో నలుగు రైడింగ్ మోడ్స్ (రేస్, స్పోర్ట్, రోడ్, వెట్) ఉంటాయి. ల్యాప్ టైమర్ ప్రో సెల్ఫ్ టైమింగ్ సిస్టం, క్రూయిజ్ కంట్రోల్, టర్న్ బై టర్న్ నేవిగేటర్, యూఎస్‌బీ పవర్ సాకెట్‌లాంటి యాక్సెసరీలు అందుబాటులో ఉంటాయి. 2025 డుకాటి స్ట్రీట్ ఫైటర్ పానిగేల్ ప్లాట్‌ఫామ్‌పై ఆధారపడి, స్ట్రీట్ రైడింగ్‌కు అనుకూలంగా మరింత సౌకర్యవంతమైన ఎర్గోనామిక్స్, అధునాతన ఎలక్ట్రానిక్స్‌తో రూపొందింది. డుకాటి దీన్ని తమ "ఫైట్ ఫార్ములా"గా పిలుస్తుంది.స్పోర్టీ, దూకుడు డిజైన్‌తో రెండు వేరియంట్లు పూర్తి ఎల్ఈడీ లైటింగ్, కాంపాక్ట్ ఫ్రంట్ ఎండ్, స్లీక్ టెయిల్ కలిగి ఉంటాయి.890సీసీ వీ-ట్విన్ ఇంజన్ 118.3 బీహెచ్‌పీ, 93.3 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. 2.0 క్విక్‌షిఫ్ట్‌తో కూడిన 6-స్పీడ్ గేర్‌బాక్స్ ఆప్షనల్ రేసింగ్ ఎగ్జాస్ట్ అవుట్‌పుట్‌ను 124.2 బీహెచ్‌పీకి పెంచుతుంది.రెండు వేరియంట్ల సస్పెన్షన్‌లో ప్రధాన తేడా ఉంది. వీ2లో పూర్తిగా సర్దుబాటు చేయగల మార్జోచి, కయాబా సెటప్ ఉండగా, వీ2ఎస్‌లో ప్రీమియం ఓహ్లిన్స్ నిక్స్-30 ఫోర్క్‌లు, ఓహ్లిన్స్ రియర్ షాక్‌ను ఇచ్చారు.రెండు మోడళ్లలో బ్రెంబో బ్రేకులు, పిరెల్లి డియాబ్లో రోస్సో టైర్లు, కార్నరింగ్ ఏబీఎస్, ట్రాక్షన్ కంట్రోల్, వీలీ కంట్రోల్, ఇంజిన్ బ్రేక్ కంట్రోల్ వంటి ఎలక్ట్రానిక్స్ ఉన్నాయి. 5-అంగుళాల డిస్‌ప్లే మూడు లేఅవుట్‌లను అందిస్తుంది.

## ఇకపై ఫోన్‌లో సిమ్ లేకుంటే వాట్సాప్ బంద్!

**న్యూఢిల్లీ:**వాట్సాప్, టెలిగ్రామ్ వంటి మెసేజింగ్ యాప్‌లను కొంత మంది సిమ్ లేకపోయినా వాడుతుంటారు. ఇ కపై అలా కుదరదు. ఫోన్‌లో యాక్టివ్ సిమ్ ఉంటేనే ఆ యాప్‌లు పనిచేస్తాయి.యాప్ ఆధారిత కమ్యూనికేషన్ సర్వీసులు అంటే వాట్సాప్, సిగ్నల్, టెలిగ్రామ్ వంటివి క్రియాశీల సిమ్ కార్డుకు నిరంతరం అనుసంధానమై ఉంటేనే పనిచేసేలా కేంద్ర ప్రభుత్వం ఆయా యాప్ సంస్థలకు ఆదేశాలు జారీచేసింది.గత నవంబర్ చివరలో టెలికమ్యూనికేషన్స్ విభాగం జారీ చేసిన కొత్త సైబర్ సెక్యూరిటీ నిబంధనల్లో ఇది భాగం. ఈ మార్పులను అమలు చేస్తూ సమ్మతి నివేదికలను సమర్పించడానికి సర్వీస్ ప్రొవైడర్లకు టెలికమ్యూనికేషన్స్ విభాగం 90 నుంచి 120 రోజుల సమయం ఇచ్చింది.



### సిమ్ లింకేజీ తప్పనిసరి

ప్రభుత్వ టెలికమ్యూనికేషన్స్ విభాగం ఆదేశాల ప్రకారం.. వాట్సాప్, టెలిగ్రామ్, సిగ్నల్, స్నాప్‌చాట్, అరట్టై వంటివాటితోపాటు జియోచాట్, షేర్‌చాట్ వంటి స్థానిక కమ్యూనికేషన్ యాప్‌లు కూడా వాటిని ఉపయోగిస్తున్న డివైజ్‌లలో యాక్టివ్ సిమ్ కార్డు ఉంటేనే పనిచేయాలి.ఇక వాట్సాప్, టెలిగ్రామ్ వెబ్ వర్షన్లను కూడా చాలా మంది ఉపయోగిస్తుంటారు. వాటి వినియోగానికి సంబంధించి కూడా ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. వాటి ప్రకారం.. వాట్సాప్, టెలిగ్రామ్ వెబ్ సర్వీసులు ఏకధాటిగా పనిచేయవు. ప్రతి ఆరు గంటల కోసారి మొబైల్‌ను ఉపయోగించి లాగిన్ కావాల్సి ఉంటుంది. ఇప్పటి వరకు, చాలా యాప్‌లు ఇన్‌స్టాలేషన్ సమయంలో మాత్రమే యూజర్ మొబైల్ నంబర్‌ను ధ్రువీకరించేవి. కొత్త నిబంధనల ప్రకారం, యూజర్ ఇచ్చే మొబైల్ నంబర్ నిరంతరం క్రియాశీలకంగా లింక్ చేయబడి ఉండాలి.

### ఎందుకీ కొత్త నిబంధన?

రిజిస్ట్రేషన్ కోసం ఉపయోగించిన సిమ్ పక్కన పడేసినా లేదా ఇనాక్టివ్ అయినా కూడా ఆయా యాప్‌లు పనిచేస్తూనే ఉన్నాయి. ఈ లొసుగును సైబర్ నేరగాళ్లు దుర్వినియోగం చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. దీన్ని అరికట్టడానికే ప్రభుత్వ టెలికమ్యూనికేషన్స్ విభాగం ఈ కొత్త నిబంధన తీసుకొచ్చింది.

## ఐక్యూ కొత్త ఫోన్..

### ట్రిపుల్ 50ఎంపీ కెమెరా.. 7000ఎంఏహెచ్ బ్యాటరీ

**ముంబై:**స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ ఐక్యూ తమ ఫ్లాగ్‌షిప్ ఫోన్ ఐక్యూ 15ని ఆవిష్కరించింది. డిస్కౌంట్లు పోగా ధర రూ. 64,999 నుంచి ప్రారంభమవుతుంది. స్నాప్‌డ్రాగన్ 8 ఎలీట్ జెన్ 5 ప్రాసెసర్, సూపర్‌కంప్యూటింగ్ చిప్ క్యూ3, ఆండ్రాయిడ్ 16, ట్రిపుల్ 50 ఎంపీ కెమెరా సిస్టం, 7000 ఎంఏహెచ్ సిలికాన్ ఎనోడ్ బ్యాటరీ మొదలైన ప్రత్యేకతలు ఇందులో ఉన్నాయి. ఐక్యూ 15 12 జీబీ ర్యామ్, 256 జీబీ స్టోరేజ్ వేరియంట్ ధర రూ.72,999గా ఉంది. 16 జీబీ ర్యామ్, 512 జీబీ స్టోరేజ్ వేరియంట్ ధర రూ.79,999గా ఉంది. రెండు మోడళ్లపై పరిచయ లాంచ్ ఆఫర్లు కూడా ఉన్నాయి. డిసెంబర్ 1 నుంచి అమెజాన్, ఐక్యూ ఈస్టోర్‌లో అమ్మకాలు ప్రారంభమవుతాయి. ఐసీఐసీఐ, యాక్సిస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు కార్డులపై రూ. 7,000 డిస్కౌంటు, అర్హత కలిగిన కస్టమర్లకు అదనంగా రూ.1,000 కూపన్ డిస్కౌంటు లభిస్తాయి.

ఐక్యూ 15 పూర్తి స్పెసిఫికేషన్లు, ఫీచర్లు

స్నాప్ డ్రాగన్ 8 ఎలైట్ జెన్ 5, గేమింగ్ చిప్ సెట్‌లు వేగవంతమైన ప్రాసెసింగ్, మల్టీ టాస్కింగ్, యాప్ స్విచింగ్, గేమింగ్ లను అందిస్తాయి. 16 జీబీ ర్యామ్, 512 జీబీ స్టోరేజ్ వేరియంట్ ఇందులో ఉంది.ఆండ్రాయిడ్ 16 ఆధారిత ఒరిజిన్ ఓఎస్ 6పై నడుస్తుంది. ఐదేళ్ల సాఫ్ట్ వేర్ అప్ డేట్ లు, ఏడేళ్ల సెక్యూరిటీ ప్యాచ్ లను కంపెనీ అందించనుంది.ఆప్టికల్ ఇమేజ్ స్టెబిలైజేషన్ తో కూడిన 50%వీు% సోనీ %×వీశ%921 మెయిన్ సెన్సార్, 50%వీు% సోనీ %×వీశ%882 పెరిస్కోప్ టెలిఫోటో లెన్స్ 3 ఆప్టికల్ జూమ్, 50ఎంపీ అల్ట్రావైడ్ షూటర్‌తో బహుముఖ ట్రిపుల్ రియర్ సెటప్ ఉంది. 32 మెగాపిక్సెల్ ఫ్రంట్ ఫేసింగ్ కెమెరా ఇచ్చారు.6.85-అంగుళాల శామ్ సంగ్ అమోల్డ్ డిస్ ప్లే ప్యానెల్. ఇది రిజల్యూషన్, 144 వరకు వేరియబుల్ రిఫ్రెష్ రేట్, 2,600 నిట్స్ బ్రైట్‌నెస్‌తో వస్తుంది.భారీ 7,000ఎంఏహెచ్ సిలికాన్-కార్బన్ బ్యాటరీ 100వాట్స్ వైర్డ్ ఫాస్ట్ ఛార్జింగ్, 40వాట్స్ వైర్ లెస్ ఛార్జింగ్ ను సపోర్ట్ చేస్తుంది. స్మార్ట్ బైపాస్ ఛార్జింగ్, రివర్స్ ఛార్జింగ్ వంటివి అదనపు ఫీచర్లు.



## ఐదేళ్లలో 10 కోట్ల కస్టమర్లు..

### అపోలో ఫార్మసీ లక్ష్యం

**న్యూఢిల్లీ:**వచ్చే ఐదేళ్లలో 10 కోట్ల మంది కస్టమర్ల స్థాయికి చేరుకోవాలని అపోలో ఫార్మసీ లక్ష్యంగా నిర్దేశించుకుంది.




రోజుకు రెండు కొత్త స్టోర్స్ ప్రారంభించే ప్రణాళికల్లో ఉంది. ఉత్తర్‌ప్రదేశ్‌లోని అయోధ్యలో తాజాగా ప్రారంభించిన దానితో కలిపి మొత్తం 7,000 స్టోర్స్ మైలురాయిని చేరిన సందర్భంగా సంస్థ సీఈవో పి. జయకుమార్ ఈ విషయాలు వెల్లడించారు.'ప్రతి రోజూ రెండు కొత్త స్టోర్స్‌ని ప్రారంభించడాన్ని కొనసాగిస్తాం. వచ్చే ఐదేళ్లలో 10 కోట్ల మంది కస్టమర్లకు చేరువవుతాం. తద్వారా అత్యంత నాణ్యమైన ఔషధాలను అందరికి అందుబాటులోకి తెస్తాం' అని ఆయన పేర్కొన్నారు. అపోలో ఫార్మసీని అపోలో హెల్త్‌కో నిర్వహిస్తోంది. తమ పెయిడ్ హెల్త్‌కేర్ లాయల్టీ ప్రోగ్రాం అయిన అపోలో సర్కిల్ సభ్యుల సంఖ్య 1 కోటి దాటిందని కంపెనీ వెల్లడించింది.



## ఖాతాల్లోనే మిగిలిపోయిన డబ్బు.. ఇక ఒకే పోర్టల్!

**న్యూఢిల్లీ:**క్లెయిమ్ చేయకుండా ఖాతాల్లోనే మిగిలిపోయిన డిపాజిట్లు, పెన్షన్ ఫండ్, షేర్లు, డివిడెండ్లను క్లెయిమ్ చేసుకోవడంలో ప్రజలకు సహాయకరంగా ఉండేలా రిజర్వ్ బ్యాంక్‌తో కలిసి సమగ్ర పోర్టల్‌ను రూపొందించడంపై కసరత్తు చేస్తున్నట్లు ఆర్థిక సేవల విభాగం కార్యదర్శి ఎం నాగరాజు తెలిపారు.త్వరలోనే దీన్ని ప్రారంభించే అవకాశం ఉందని పేర్కొన్నారు.అన్‌క్లెయిమ్డ్ అసెట్స్ కోసం ఉద్గాం పేరుతో ఆర్‌బీఐ, మిత్ర పేరిట మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ, బీమా భరోసా పేరుతో బీమా రంగ నియంత్రణ, అభివృద్ధి సంస్థ ఐఆర్‌డీఏఐ వేర్వేరు పోర్టల్స్ నిర్వహిస్తున్నాయి. 'మీ డబ్బు, మీ హక్కు' పేరిట అన్‌క్లెయిమ్డ్ అసెట్స్‌పై అక్టోబర్ 4న కేంద్ర ఆర్థిక మంత్రి దేశవ్యాప్తంగా మూడు నెలల పాటు నిర్వహించే అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఆర్‌బీఐ, ఐఆర్‌డీఏఐ, సెబీ, ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ అండ్ ప్రొటెక్షన్ ఫండ్ (ఐఈపీఎఫ్ఏ)తో కలిసి ఆర్థిక సేవల విభాగం దీన్ని ప్రారంభించింది. ఇప్పటికే రూ. 1,887 కోట్ల మొత్తాన్ని సిసలైన యజమానులు లేదా వారి నామినీలకు అందజేసినట్లు నాగరాజు వివరించారు.






## భవిష్యత్తు అగమ్య గోచరం

### హాంకాంగ్ అపార్టుమెంట్ అగ్నిప్రమాద బాధితుల ఆవేదన

**హాంకాంగ్:** హాంకాంగ్‌లోని అపార్టుమెంట్ సముదాయంలో బుధవారం సంభవించిన ఘోర అగ్ని ప్రమాదం 128 మందిని బలి తీసుకుంది. మరో 200 మంది వరకు జాడ తెలియడం లేదు. హాంకాంగ్‌లోని మొత్తం 75 లక్షల జనాభాకు గాను ప్రమాదం జరిగిన శివారు టై పో టౌన్‌లోనే 3 లక్షల మంది వరకు నివసిస్తున్నారు.1948 తర్వాత హాంకాంగ్‌లో చోటుచేసుకున్న అతిపెద్ద అగ్ని ప్రమాదమిది. 1980ల్లో నిర్మించిన వాంగ్ ఫుక్ కోర్టు అపార్టుమెంట్ సముదాయంలో 4,600 మంది ఉన్నట్లు అంచనా. తాజా విషాద ఘటనలో 32 అంతస్తులున్న ఈ కాంప్లెక్స్‌లో పైఫ్లోర్‌లలో ఉన్న వారిపై ఎక్కువ ప్రభావం పడింది. మొత్తం 8 అపార్టుమెంట్లకుగాను ఏడు అపార్టుమెంట్లలో దాదాపు 40 గంటలపాటు మంటలు మండుతూనే ఉన్నాయి.సెప్టెంబర్ నెలలో తమ అపార్టుమెంట్‌లోని 29వ ఫ్లోర్ నుంచి రెండో ఫ్లోర్‌కు మారిన విలియం లి కథ సుఖాంతమనే చెప్పాలి. ఎందుకంటే, ఈ ప్రమాదం నుంచి ఆయన త్రుటిలో ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. ఆయన కుటుంబంలోని మిగతా ముగ్గురూ ఆ సమయంలో వేర్వేరు పనులపై బయటే ఉన్నారు. విలియం లి మాత్రం భవిష్యత్తు అగమ్య గోచరంగా మారిందంటున్నారు.పూర్తిగా కాలిపోయిన స్థితిలో ఉన్న అపార్టుమెంట్‌లోకి తిరిగి వెళ్లడం అసాధ్యం, మరి ప్రభుత్వం తమను ఎలా ఆదుకుంటుందన్న ఆలోచన ఆ కుటుంబాన్ని వెంటాడుతోంది. ప్రమాదం జరిగిన రోజు ఏమైందంటే.. ఆ రోజు సాయంత్రం విలియం లికి సెలవు. బయటకు వెళ్లాలని అనుకుంటుండగా ఎన్నడూ లేంది సాయంత్రం 3 గంటలప్పుడు భార్య నుంచి ఫోన్ వచ్చింది. తమ అపార్టుమెంట్‌ను మంటలు చుట్టుముట్టాయని ఓ స్నేహితురాలు చెబితే ఫోన్ చేశానంది.నమ్మలేదు. అంతా బాగానే ఉంది. పొగ లేదు, మంటలూ లేవు ప్రమాదం లేదంటూ బదులిచ్చారు. దాదాపు 8 నిమిషాల తర్వాత ఆయన డోర్ తెరిచి చూశారో లేదో దట్టమైన నల్లటి పొగలు కమ్ముకున్నాయి. అంతా నల్లగా కనిపించింది. అప్పుడు ఆయన ప్రమాదం శంకించారు. హాల్‌లోకి వెళ్లి చూశారు. పొగ తీవ్రతకు తాళ లేక తిరిగి తన ఫ్లాట్‌లోకి వచ్చేశారు. ఇక తనకు మృత్యు ఘడియలు దగ్గర పడినట్లేననుకున్నారు. ఆ తర్వాత కారిడార్ గుండా వెళ్లేందుకు యత్నించారు.అక్కడ ఇద్దరు వృద్ధులున్నారు. ఈలోగా ఫైర్ ఫైటర్లు నిచ్చెన అందించడంతో ముందుగా ఇద్దరు వృద్ధులు కిందికి దిగేందుకు సాయం చేశారు. ఆ తర్వాత ఫైర్ ఫైటర్లు పంపిన నిచ్చెనపైకి ఎక్కారు. కిందికి దిగేలోపు మంటలను ఆయనను దహించి వేయకుండా నీళ్లు చిమ్ముతూనే ఉన్నారు. ఎలాగోలా కిందికి చేరుకున్న లి సజీవంగా బయటపడినందుకు కృతజ్ఞతలు తెలుపుకున్నారు. అక్కడే తన కోసం ఎంతో ఆత్రుతతో ఎదురు చూస్తున్న భార్య, కూతురు, కుమారుడు కనిపించారు. అప్పటికి సాయంత్రం 5 గంటలైంది. 'మాలాంటి వారికి సాయం చేసేందుకు ముందుకు వస్తున్న హాంకాంగ్ ప్రజలకు కృతజ్ఞతలు'అని ఈ కుటుంబం అంటోంది.ప్రమాదం జరిగిన రోజు ఉదయం ఉద్యోగానికి వెళ్లిన 70 ఏళ్ల చాన్ తాముండే వాంగ్ ఫుక్ కోర్టు కాంప్లెక్స్ వద్దకు చేరుకున్నారు. భారీగా వ్యాపిస్తున్న మంటలను దూరం నుంచి చూసి షాకయ్యారు. అలా చూస్తూ ఉండటం మినహా చేయగలిగిందేమీ లేకుండాపోయింది. ఇలాంటి ప్రమాదాన్ని జీవితంలో ఎన్నడూ చూడలేదని ఆమె తెలిపారు. అదృష్టవశాత్తూ ఆమె భర్త ఐఎన్ కాంగ్ ఆ సమయంలో ఇంట్లో లేరు. చాన్, కాంగ్ వేర్వేరు చోట్ల ఉద్యోగాలు చేస్తుంటారు.
దాదాపు పదేళ్లుగా ఉంటున్న ఆ ఇల్లు ఇప్పుడు నివాస యోగ్యంగా ఏమాత్రం లేదు. ఇప్పుడిక ఏం చేయడమా అన్న ఆలోచన వారిని వెంటాడుతోంది. ప్రభుత్వం వారిని ప్రస్తుతం ఓ హోటల్‌లో ఉంచింది. 'రెండు రోజులుగా నాకు నిద్రపట్టడం లేదు. ఇప్పుడు మేం ఎక్కడికి వెళ్లాలి. ఏంచేయాలి? ఇవే మమ్మల్ని వేధిస్తున్న ప్రశ్నలు'అని చాన్ అంటున్నారు. 'ప్రభుత్వం అత్యవసర సాయం ఇచ్చేందుకు ముందుకు వచ్చింది. దాతల నుంచి కూడా వస్తువులు, డబ్బు అందుతూనే ఉన్నాయి. అయితే, భవిష్యత్తు జీవితానికి అవి ఏమాత్రం అక్కరకు వస్తాయనేది తెలీడం లేదు'అని తెలిపారు.



## హిందుస్తాన్ పవర్‌కి సౌర విద్యుత్ ప్రాజెక్టు

**న్యూఢిల్లీ:**సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సెకీ) నుంచి భారీ కాంట్రాక్టు దక్కించుకున్నట్లు సమగ్ర విద్యుత్ సేవల సంస్థ హిందుస్తాన్ పవర్ వెల్లడించింది.దీని ప్రకారం 300 ఎండబ్ల్యూపీ సౌర విద్యుత్ సామర్థ్యాన్ని, 300 ఎండబ్ల్యూహెచ్ బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ (బీఈఎస్ఎస్)ని ఏర్పాటు చేయాల్సి ఉంటుంది.టారిఫ్ ఆధారిత కాంపిటీటివ్ బిడ్డింగ్ ప్రక్రియ ద్వారా ఈ టెండరును దక్కించుకున్నట్లు సంస్థ తెలిపింది. పునరుత్పాదక విద్యుత్ పోర్ట్‌ఫోలియోను పటిష్టం చేసుకునేందుకు, భారతదేశపు స్వచ్ఛ ఇంధన లక్ష్యాల సాధనలో తన వంతు పాత్ర పోషించేందుకు హిందుస్తాన్ పవర్‌కి ఇది తోడ్పడుతుందని కంపెనీ చైర్మన్ రతుల్ పురి తెలిపారు. ఇటీవలే ఎస్‌జేవీఎన్ నుంచి 100 మెగావాట్ల సోలార్ ప్రాజెక్టు, 200 మెగావాట్‌అవర్ బ్యాటరీ స్టోరేజీ సిస్టం ప్రాజెక్టును దక్కించుకున్నట్లు వివరించారు.

## పేరులో ఏముంది? విడాకుల వరకూ తీసుకెళ్లింది

కసి ఉండటానికి కారణాలు అవసరం లేదు కానీ, విడిపోవడానికి చాలా వెతుక్కోవచ్చు. తమ పిల్లాడికి పేరు పెట్టే విషయంలో ఏకాభిప్రాయం లేక చైనాలో ఓ జంట విడాకుల కోసం కోర్టుకెక్కింది.షాంఘైలోని పుడాంగ్ న్యూ ఏరియాలో ఓ జంటకు 2023లో వివాహమైంది. మరుసటి ఏడాది బాబుకు జన్మనిచ్చారు. అయితే, ఆ పిల్లాడి నామకరణం పెద్ద రణంగా మారింది. నేను చెప్పిన పేరే పెట్టాలని ఇరువురూ పట్టుబట్టారు.చివరకు కలిసి ఉండలేం అని కోర్టుకెక్కారు. కేసు పూర్వాపరాలు చూసిన న్యాయమూర్తి ఆశ్చర్యపోయారు. బాబుకు ఏడాది వయసు దాటినా ఇంకా జనన ధ్రువీకరణ పత్రం లేకపోవడం, పేరు పెట్టకపోవడం వల్ల టీకాలు వేయడానికీ కుదరకపోవడం మైనర్ హక్కుల ఉల్లంఘనే అని హెచ్చరించారు. భావోద్వేగ సంఘర్షణలలో పిల్లలను బేరసారాలుగా ఉపయోగించకూడదని మందలించారు.నిర్దిష్ట కాలవ్యవధిలోగా పేరు పెట్టే విషయంలో ఏకాభిప్రాయానికి రావాల్సిందేనని చెకప్పారు. ఈ కేసు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. పేరులో ఏముంది అని అంటారు.. కానీ ఎంత ఉందో చూశారా?



## చాట్ జీపీటీకి మూడేళ్లు.. ఏం సాధించిందంటే..

అది.. నవంబర్ 30.. 2022.. ఓపెన్ ఏఐ చాట్ జీపీటీని ప్రారంభించడంతో ప్రపంచ దృష్టి పూర్తిగా మారిపోయింది. విడుదలైన ఐదు రోజుల్లోనే ఒక మిలియన్(పది లక్షలు) వినియోగదారులను చేరుకుంది.ఈ ఒక్కటి చాలు.. చాట్ జీపీటీ శక్తి ఏమిటో తెలియడానికి.. మూడేళ్ల తర్వాత వెబ్ యాక్సెస్, మెరుగైన తార్కిక కోణం, విప్లవాత్మక సొరా వీడియో జనరేషన్ యాప్ తదితర సామర్థ్యాలతో చాట్ జీపీటీ మరింత అభివృద్ధి చెందింది.ప్రస్తుత పరిస్థితిలో ఓపెన్ ఏఐ తన అగ్రస్థానాన్ని కాపాడుకునేందుకు తీవ్రమైన సవాళ్లను ఎదుర్కొంటోంది. ముఖ్యంగా గూగుల్, ఆంత్రోపిక్ తదితర సంస్థల నుండి విడుదలవుతున్న పోటీ నమూనాలు ఓపెన్ ఏఐని సాంకేతిక సామర్థ్యం విషయంలో సవాల్ చేస్తున్నాయి. ఉదాహరణకు గూగుల్ యొక్క జెమిని 3.. ఆంత్రోపిక్ క్లాడ్ ఓపస్ 4.5లు ఓపెన్ ఏఐ తాజా వెర్షన్ల కంటే మెరుగైన పనితీరును కనబరిచాయి. ఈ బలమైన పోటీ ఓపెన్ ఏఐకి దక్కిన 'ఫస్ట్-మూవర్ ప్రయోజనాన్ని కోల్పోయేలా చేస్తున్నదని నిపుణులు అంటున్నారు.సాంకేతిక పోటీతో పాటు ఆర్థిక నిబద్ధతలు కూడా ఏపెన్ ఏఐకి పెను సవాల్‌గా మారాయి. కంపెనీ 1.4 ట్రిలియన్ల (సుమారు రూ. 125 లక్షల కోట్లు)కు పైగా ఏఐ మౌలిక సదుపాయాల ఒప్పందాలు కుదుర్చుకోవడంతో, ఈ ఖర్చులు మరింత భారంగా మారాయి. అదేసమయంలో శోధన, క్లౌడ్ కంప్యూటింగ్, కస్టమ్ టీపీయూ చిప్‌ల వ్యాపారాలను కలిగి ఉన్న గూగుల్ లాంటి సంస్థలకు ఏఐ మానిటైజేషన్, మౌలిక సదుపాయాల నిర్వహణ సులభతరంగా ఉంది. ఈ అంతర్నిర్మిత ప్రయోజనం ఏఐ రేసులో గూగుల్‌కు మరింత బలాన్ని ఇస్తోంది. బహుళ భాషా నమూనాలకు (ఎల్‌ఎల్‌ఎంలు) సంబంధించి సైద్ధాంతిక ప్రశ్నలు కూడా పెరుగుతున్నాయి. ఎల్‌ఎల్‌ఎంలు ఇప్పటికీ భ్రాంతులు తార్కిక అంతరాలను ఎదుర్కొంటున్నాయని నిపుణులు ఎత్తి చెబుతున్నారు. ఎల్‌ఎల్‌ఎంలు కేవలం గణాంక సంభావ్యత ఆధారంగా తదుపరి పదాన్ని అంచనా వేయడం ద్వారా పనిచేస్తాయి. వాస్తవానికి ప్రపంచపు స్థిరమైన అవగాహనను కలిగి ఉండవు. ఈ పరిమితుల కారణంగా కొంతమంది నిపుణులు.. కృత్రిమ సాధారణ మేధస్సు (ఏజీఐ) మెరుగైన మార్గంగా గుర్తిస్తూ, భౌతిక ప్రపంచంతో సంకర్షణ చెందగల 'ప్రపంచ నమూనాలకు' మద్దతు పలుకుతున్నారు.ఏఐ పరిశ్రమలో మరో యుద్ధం జరగబోతుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అదే యూజర్ ఇంటరాక్షన్ ఫ్రంట్. ఓపెన్ ఏఐకి చెందిన అట్లాస్,పెర్ప్లెక్సిటీకి చెందిన కామెట్ వంటి ఏఐ ఆధారిత వెబ్ బ్రౌజర్‌లు వెబ్‌తో వినియోగదారుల పరస్పర చర్యను నియంత్రించేందుకు ప్రయత్నిస్తున్నాయి. దీనిలో యూజర్ అనుభవాన్ని ఎవరు గెలుచుకుంటారనే దానిపై భవిష్యత్తు ట్రాఫిక్, ఆధిపత్యం ఆధారపడి ఉంటుంది. చాట్ జీపీటీ మొదలుపెట్టిన ఈ విప్లవం కొనసాగుతున్నప్పటికీ, టెక్ దిగ్గజాల మధ్య తీవ్రమైన పోటీ కారణంగా.. ఏఐ సామర్థ్యం సాకారం కావడానికి కొంత సమయం పట్టవచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## దేవస్వం బోర్డు మైదానంలో పార్కింగ్‌పై ఫిర్యాదులు..!

**ఎరుమేలి:** దేవస్వం బోర్డు యాత్రికుల వాహనాల పార్కింగ్‌పై ఫిర్యాదుల కలకలం. దేవస్వం బోర్డు ఒప్పందం కుదుర్చుకున్న మొత్తం కంటే అధిక మొత్తంలో వసూలు చేస్తున్నారని ఫిర్యాదులు వెల్లువెత్తాయి.దీనిపై తక్షణమే రెవెన్యూ శాఖ చర్యలు తీసుకోవాలంటూ మండిపడితున్నారు యాత్రికులు. నిజానికి దేవస్వం బోర్డు ప్రయాణికులు వాహనాల పార్కింగ్ ఫీజును రూ. 75గా నిర్ణయించగా, కర్ణాటకు చెందిన యాత్రికుల వాహనాలకు అధిక మొత్తంలో రూ. 250 వసూలు చేశారని ఆరోపణలు వచ్చాయి. హిందూ సంస్థలు, పోలీసులు జోక్యం మేరకు అదనపు మొత్తాన్ని తిరిగి ఇచ్చేసినట్లు సమాచారం. అదీగాక కొంతమొంది యాత్రికులు పోలీసు కంట్రోల్ రూమ్‌కి ఫిర్యాదు చేసిన తర్వాత పోలీసులు వచ్చి రెవెన్యూ కంట్రోల్ రూమ్ బృందానికి ఫోన్ చేశారని, అలాగే వసూలు చేసిన అధిక మొత్తాన్ని తిరిగి ఇవ్వడానికి ప్రయత్నించారే గానీ, ఎలాంటి చర్యలు తీసుకోలేదని హిందూ సంస్థ ఆఫీస్ బేరర్లు ఆరోపించారు. ఈ మేరకు అయ్యప్ప సేవా సమాజం రాష్ట్ర కార్యదర్శి ఎస్. మనోజ్ నేతృత్వంలో కొందరూ సంఘటన స్థలానికి చేరుకుని అధిక రుసుములు వసూలు చేసిన కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అధిక రుసుములు వసూలు చేసినట్లు రెవెన్యూ అధికారులు నిర్ధారించినప్పటికీ, చర్యలు తీసుకోవాల్సింది తాము కాదని చెప్పడం గమనార్హం. అదీగాక లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేస్తేనా చర్యలు తీసుకుంటామనేది పోలీసుల వాదన.



## నాకు క్షమాభిక్ష ప్రసాదించండి

కార్యాలయం న్యాయ విభాగానికి తన అభ్యర్థనను సమర్పించినట్లు తెలిపింది. మరోవైపు.. అధ్యక్ష కార్యాలయం దీనిని అసాధారణ అభ్యర్థనగా పేర్కొంది. ఇది అనేక చిక్కులతో ముడిపడి ఉందని తెలిపింది.నెతన్యాహు మూడు వేర్వేరు కేసుల్లో మోసం, నమ్మకద్రోహం, లంచాలు స్వీకరించడం వంటి అభియోగాలు ఎదుర్కొంటున్నారు. ఇజ్రాయెల్ చరిత్రలో విచారణకు హాజరైన ఏకైక ప్రధాన మంత్రిగా నిలిచారు. సంపన్న రాజకీయ మద్దతుదారులకు ఆయన అనుకూలంగా వ్యవహరించారనే ఆరోపణలు ఉన్నాయి. అయితే.. ఇంకా ఏ కేసులోనూ దోషిగా తేలలేదు. ఆయన కూడా మొదటినుంచి ఆరోపణలను ఖండిస్తూ వస్తున్నారు. నెతన్యాహును క్షమించాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇజ్రాయెల్‌ను కోరిన వారాల వ్యవధిలో ఈ పరిణామం చోటుచేసుకుంది."నాపై విచారణ విషయంలో దేశం ముక్కలుగా విడిపోయింది. క్షమాభిక్ష ప్రసాదిస్తే.. దేశ ఐక్యత పునరుద్ధరణకు తోడ్పడుతాను.

# బీసీల గొంతు నొక్కేందుకే అగ్రవర్ణాల కుట్ర

- దోషులను శిక్షించకుంటే రాష్ట్రవ్యాప్త ఆందోళనలు
- బీసీ సంఘాల నేతల హెచ్చరిక




**పెద్దపల్లి,నవంబర్ 30(జనంసాక్షి) :** నల్గొండ జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల వేళ చోటుచేసుకున్న అమానవీయ సంఘటన యావత్ జిల్లాలో కలకలం సృష్టించింది. సర్పంచ్ పదవికి నామినేషన్ వేసేందుకు సిద్ధమైన బీసీ వర్గానికి చెందిన అభ్యర్థి భర్తను కిడ్నాప్ చేసి,అత్యంత దారుణంగా చిత్రహింసలకు గురిచేయడంపై బీసీ సంఘం నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ దారుణాన్ని ఖండిస్తూ ఆదివారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు కాసిపేట ఉదయ్,నాయకులు గుండవేన స్వామి,ప్రగతి మత్స్య కార్మిక సేవాసమతి వ్యవస్థాపక అధ్యక్షులు ఉస్తెం శ్రీనివాస్ మాట్లాడుతూ నల్గొండ జిల్లా తిప్పర్తి మండలం,ఎల్లమ్మగూడెంకు చెందిన యాదవ సామాజిక వర్గానికి చెందిన యాదగిరి భార్య నాగలక్ష్మి సర్పంచ్ పదవికి నామినేషన్ దాఖలు చేయబోతుండగా,ఆమె భర్త యాదగిరిని కొందరు వ్యక్తులు అపహరించారని ఆవేదన వ్యక్తం చేశారు.కిడ్నాప్ చేసిన దుండగులు యాదగిరిని పలు చోట్లకు తరలించి,నామినేషన్ పత్రాన్ని ఉపసంహరించుకోవాలని బెదిరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ క్రమంలో యాదగిరికి మూత్రం తాగించే విధంగా అత్యంత అమానుషంగా,నమ్మశక్యం కాని రీతిలో చిత్రహింసలకు గురిచేశారని,ఈ ఘటన బీసీ వర్గంపై జరుగుతున్న ఉద్దేశపూర్వక దాడిగా వారు తీవ్రంగా ఖండించారు.ఈ దాడి వెనుక రాజకీయ శక్తులు ఉన్నాయని స్పష్టం చేశారు.అధికార పార్టీకి చెందిన మంత్రి కోమటి రెడ్డి అనుచరగణమే ఈ అఘాయిత్యానికి పాల్పడ్డారని వారు బహిరంగంగా ఆరోపించారు. బీసీలను రాజ్యాధికారం నుంచి దూరం చేయాలనే ఏకైక దురుద్దేశంతోనే,వారి గొంతు నొక్కేందుకు అగ్రవర్ణాలు ఉద్దేశపూర్వకంగా ఈ కిడ్నాప్, చిత్రహింస లకు పాల్పడ్డాయని వారి పేర్కొన్నారు.తమకు వ్యతిరేకంగా నామినేషన్ వేయకుండా బెదిరించడానికే ఈ దారుణానికి ఒడిగట్టారని ఆరోపించారు.బీసీ వర్గంపై జరుగుతున్న ఈ తరహా దాడులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అడ్డుకోవాలని డిమాండ్ చేశారు.నిందితులను తక్షణమే అరెస్ట్ చేసి, చట్టపరంగా అత్యంత కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈ ఘటనతో బీసీ సమాజం భయపడకూడదు. రాజ్యాధికారం కోసం మనం కలిసి పోరాడాలని, యావత్ బీసీ సమాజం ఏకమై ఈ అన్యాయంపై గళం విప్పాలని వారు పిలుపునిచ్చారు.ఈ ఘటనను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోకపోతే, రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని బీసీ నేతలు హెచ్చరించారు.ఈ సమావేశంలో టిఆర్పి సోషల్ మీడియా జిల్లా అధ్యక్షుడు అడ్డూరి గంగరాం, బోప్పు జాషువా, తదితరులు పాల్గొన్నారు.

# కరీంపూర్ గ్రామ కార్యదర్శి సస్పెండ్

**ఎన్నికల విధి నిర్వహణలో నిర్లక్ష్యం అశ్రద్ధ చేస్తే కఠిన చర్యలు తప్పవు**

**జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి ప్రతీక్ జైన్**

**వికారాబాద్ జిల్లా బ్యూరో (జనం సాక్షి):**
స్థానిక సంస్థల ఎన్నికల విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన గ్రామ కార్యదర్శి పై వేటుపడింది. ఎన్నికల విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి ప్రతిక్ జైన్ ఆదేశాలు జారి చేశారు. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. కోట్ పల్లి మండలం కరీంపూర్ గ్రామపంచాయతీ సెక్రటరీగా పనిచేస్తున్న గ్రేట్ అధికారి అమిదోద్దీన్ సస్పెండ్ గురయ్యా రు. గ్రామపంచాయతీ ఎన్నికల విధుల నిర్వహణలో నిర్లక్ష్యం అశ్రద్ధ వహించినందుకు గాను ఆయన పై వేటుపడింది. గ్రామపంచాయతీ ఎన్నికల విధులు నిర్వహిస్తున్న అధికారులంతా అశ్రద్ధ నిర్లక్ష్యం చేయకుండా శ్రద్ధగా విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి ప్రతిక్ జైన్ ఆదేశాలు జారీ చేశారు.

# సితార హాస్పిటల్ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి



**కరీంనగర్, నవంబర్ 30 (జనంసాక్షి) :** ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, ఆరోగ్య పరీక్షల ద్వారా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండే అవకాశం ఉంటుందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. ఖాన్ పుర లోని ప్రభుత్వ ఉర్దూ మీడియం పాఠశాలలో సితార హాస్పిటల్ సౌజన్యంతో మహమ్మద్ జాఫర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ప్రారంభించి రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వైద్య శిబిరాల ద్వారా ఆరోగ్య సమస్యలు ఉంటే బయటపడే అవకాశం ఉంటుందని మొదటి దశలోనే రోగ నిర్ధారణ జరుగుతే మందుల ద్వారా ఆరోగ్య సమస్యను పరిష్కారం చేసుకునే అవకాశం ఉంటుందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ ఉచిత మెగా శిబిరంలో 350 మందికి పైగా హాజరై వివిధ రకాల పరీక్షలు చేయించుకొని డాక్టర్ల సూచన మేరకు మందులు తీసుకొని వెళ్లారు. ఈ వైద్య శిబిరం సితార హాస్పిటల్ ఎండి డాక్టర్ జాదవ్ రాజ్ కుమార్, డాక్టర్ వెంకట్ భరద్వాజ్ పర్యవేక్షణలో జరిగింది.ఈ కార్యక్రమంలో సమద్ నవాబ్, ముఫ్తీ మహమ్మద్ అలీమొద్దిన్, ఎం ఎ కరీం ఖాద్రి, మహమ్మద్ రఫీక్, సయ్యద్ మాజిద్ ఫజల్, ఎంఎ ముజీబ్, జీడి రమేష్, షెహన్నా, శబానా మహమ్మద్, మసూమ్ ఖాన్, బషీర్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

# వివేక్ వెంకటస్వామి మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలి

**'ఖని'లో ఘనంగా మంత్రి బర్త్-డే వేడుకలు**

**గోదావరిఖని, జనంసాక్షి :**
రాష్ట్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని గోదావరిఖని ప్రాంత కాంగ్రెస్ సీనియర్ నాయకులు పి.మల్లికార్జున్ అన్నారు. ఆదివారం మంత్రి వివేక్ వెంకటస్వామి బర్త్-డే వేడుకలను ఘనంగా నిర్వహించారు.గోదావరిఖని విఠల్ నగర్‌లోని అమ్మపరివార్ పిల్లల సంరక్షణ కేంద్రంలో వివేక్ వెంకటస్వామి అభిమాని, కాంగ్రెస్ పార్టీ నాయకులు కామ విజయ్ ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి పండ్లు, బ్రెడ్, పౌష్టిక ఆహారం పంపిణీతో పాటు నిరుపేదలకు అన్నదానం చేశారు.ఈ సందర్భంగా మల్లికార్జున్ మాట్లాడుతూ దివంగత మహానేత కాక వెంకటస్వామి ఆశయాలకనుగుణంగా మంత్రి వివేక్ అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని తెలిపారు.గతంలో మూతపడిన రామగుండం ఎరువుల ఫ్యాక్టరీని తిరిగి ప్రారంభిపచేసి ఈ ప్రాంతంలో ఎంతోమందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించారన్నారు.ఎంపీగా ఉన్న సమయంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో కీలకంగా పనిచేశారని చెప్పారు.రానున్న రోజుల్లో వివేక్ వెంకటస్వామి మరిన్ని ఉన్నత పదవులు ఆధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు.ఈ



కార్యక్రమంలో లీడర్లు కల్వల సంజీవ్, మల్లేష్ యాదవ్, తిప్పారపు మధు, సురేందర్, హకీమ్, తదితరులు పాల్గొన్నారు.అలాగే మంత్రి వివేక్ వెంకటస్వామి బర్త్ డే వేడుకల సందర్భంగా రామగుండం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గోదావరిఖని లక్ష్మినగర్ లేబర్ అడ్డా వద్ద దినసరి కూలీలకు అల్పాహారం, నిరుపేదల మహిళలకు చీరలు, బ్లాంకెట్లను లయన్స్ డిస్ట్రిక్ట్ పిడిజి ప్రమోద్కుమార్‌రెడ్డి, రీజినల్ చైర్మన్ పి.మల్లికార్జున్,జోన్ చైర్మన్ కె.రాజేందర్ పంపిణీ చేశారు. గోదావరిఖని మెయిన్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ మాజీ కార్పొరేటర్ దుబాసి లలిత మల్లేష్ ఆధ్వర్యంలో వివేక్ వెంకటస్వామి జన్మదిన వేడుకలు నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ లీడర్లు గుమ్మడి కుమారస్వామి, బాబర్‌సలీంపాష, పి.మల్లికార్జున్, తదితరులు కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాచకొండ కోటేశ్వర్లు, నర్సింగ్ దొర, మధు, జావెద్, తదితరులు పాల్గొన్నారు.

కార్మిక ఉపాధి కల్పన..భూగర్భ గనుల శాఖ మాత్యులు డాక్టర్ వివేక్ వెంకటస్వామి జన్మదినం సందర్భంగా స్థానిక మెయిన్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుబాసి మల్లేష్ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు జరిగాయి.ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి స్వీట్ల పంపిణి చేసారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఐఎన్‌టియుసి నాయకులు బాబర్ సలీంపాషా,గుమ్మడి కుమారస్వామి,పి.మల్లికార్జున్ అతిధులుగా పాల్గొని వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాచకొండ కోటేశ్వర్లు, నర్సింగ్ దొర, కలువల సంజీవ్, బాబు, దీపక్, ఎరుకల కిషోర్, కామ విజయ్,జావీద్, శ్యామ్, టీ.మధు. తాని శ్రావణ్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# లింగాపూర్‌లో లేదర్ ఇండస్ట్రీకి భూమి కేటాయింపు

**చీఫ్ సెక్రటరీకి లేఖ రాసిన ఎంపీ గడ్డం వంశీ**

**రామగుండం, జనంసాక్షి :** అంతర్గాం మండలంలోని లింగాపూర్ గ్రామ శివారులో లెదర్ఇండస్ట్రీ ఏర్పాటుకు తక్షణమే భూమి కేటాయించి త్వరగా పనులు చేపట్టాలని.పెద్దపెల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావుకు లేఖ రాశారు.దళితులకు ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను చేపడుతుందని. అందులో భాగంగా అంతర్గాం మండలం లింగాపూర్ గ్రామ శివారులో 25సంవత్సరాల క్రితం లెదర్ ఇండస్ట్రీ కోసం భూమి కేటాయించినప్పటికి. తర్వాత వచ్చిన ప్రభుత్వాల వల్ల హద్దులు నిర్వహించకపోవడం మూలంగా కాలయాపన జరిగిందన్నారు. పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కూడా 25 ఎకరాలగాను 10 ఎకరాల భూమిని కేటాయిస్తూ ఉత్తర్వులు ఇచ్చారని. తక్షణమే లెదర్ ఇండస్ట్రీ ఏర్పాటుకు భూమిని. లెదర్ ఇండస్ట్రీ సంస్థకు అప్పగించాలని లేఖలో కోరారు. లింగాపూర్లో లెదర్ ఇండస్ట్రీ ఏర్పాటు జరిగితే సుమారు 500 నుండి 1000 మంది వరకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కలుగుతాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీకి లేఖ రాసిన పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణకు.ఇందుకోసం ప్రత్యేకమైన చొరవ తీసుకొని పూర్తి సహకారాలు అందించిన.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కి.ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ కి.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుమ్మడి కుమారస్వామికి, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్, జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్,రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంపెల్లి సతీష్, జిల్లా కో కన్వీనర్, మండల అధ్యక్షులు ఇండిబిల్లి రవీంద్ర కుమార్ కృతజ్ఞతలు తెలిపారు,

# ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం



**మల్కాజిగిరి, నవంబర్ 30 (జనం సాక్షి) :**
ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందని మౌలాలి డివిజన్ కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ అన్నారు. డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర కాలనీలో జరుగుతున్న 600 డయా పైప్‌లైన్ పనులను కాలనీ వాసులతో కలిసి ఆమె పరిశీలించారు. ఈ పనుల వల్ల స్థానికంగా నెలకొన్న వరద నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుందని తెలిపారు. పైప్‌లైన్ నిర్మాణపు పనులు కేవలం వెంకటేశ్వర కాలనీకే కాకుండా, ప్రక్కన ఉన్న దీన్ దయాల్ నగర్ వాసుల సమస్యలను కూడా పరిష్కరిస్తుందని అన్నారు.గతంలో వెంకటేశ్వర కాలనీ గుండా ప్రవహించే వరద నీరు నేరుగా దీన్ దయాల్ నగర్‌లోని ఇళ్లలోకి ప్రవేశించి ముంపునకు గురయ్యేది.ఈ కొత్త పైప్‌లైన్ ఏర్పాటుతో వరద నీటితో కాలనీలు ముంపునకు గురికాకుండా సమస్య తీరిందని అన్నారు. దీని ఫలితంగా ఈ పైప్‌లైన్ ముంపు ప్రాంతాల ప్రజలకు గొప్ప ఊరట కలిగించిందని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గున్నాల చంద్రశేఖర్ యాదవ్, మల్లారెడ్డి, ఆంజనేయులు పాల్గొన్నారు.

**'డిసిసి కరీంనగర్ జిల్లా' డాక్టర్ల సెల్ చైర్మన్‌గా**

# డాక్టర్ వెంకటేశ్వర్లు నియామకం

**నా ఎన్నికకు సహకరించిన పెద్దలకు, నాయకులకు ధన్యవాదాలు**

**సీనియర్ జనరల్ ఫిజీషియన్ డా.వెంకటేశ్వర్లు.**



**కరీంనగర్ జిల్లా బ్యూరో, నవంబర్ 30 (జనంసాక్షి):** జిల్లా కాంగ్రెస్ కమిటీ డాక్టర్ సెల్ మెడికల్ అండ్ హెల్త్ వింగ్ చైర్మన్ గా కరీంనగర్ జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ సీనియర్ జనరల్ ఫిజీషియన్ డా.వెంకటేశ్వర్లు ని నియమిస్తూ టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... తన నియామకానికి సహకరించిన రాష్ట్ర , జిల్లా నాయకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా జిల్లాలో వైద్యులు ఎదుర్కుంటున్న సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సానుకూలంగా పరిష్కరించే దిశగా కృషి చేస్తానని అన్నారు. ఈ నియామకం పట్ల మానకొండూరు శాసన సభ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ, కరీంనగర్ జిల్లా డిసిసి అధ్యక్షులు, చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం, కాంగ్రెస్ నాయకులు ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి లతో పాటు పలువురు వైద్యులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# పంచాయతీ ఎన్నికలు ఫ్రీ అండ్ ఫెయిర్‌గా నిర్వహించాలి

- సాధారణ ఎన్నికల పరిశీలకులు అనుగు నర్సింహా రెడ్డి
- ఎన్నికల ఫిర్యాదుల నమోదుకు ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు
- ఎన్నికల విధులు నిర్వహించే ప్రతి సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించాలి
- ఎన్నికల ప్రచార ప్రక్రియ రెవెన్యూ అధికారులు రెగ్యులర్ గా మానిటర్ చేయాలి
- పంచాయతీ ఎన్నికల నిర్వహణ పై సమీక్ష నిర్వహించిన సాధారణ ఎన్నికల పరిశీలకులు



**పెద్దపల్లి,నవంబర్ 30(జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లాలో పంచాయతీ ఎన్నికలు పూర్తి స్థాయిలో ఫ్రీ అండ్ ఫెయిర్‌గా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లూ చేయూడాలని సాధారణ ఎన్నికల పరిశీలకులు అనుగు నర్సింహారెడ్డి ఆదేశించారు. ఆదివారం జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, డీసీపీ కరుణాకర్, అదనపు కలెక్టర్లు జె.అరుణశ్రీ, డి.వేణు లతో కలిసి ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు."ప్రతి ఎన్నికనూ మొదటిసారి నిర్వహిస్తున్నట్టు భావించి అధికారులు పనిచేయాలి. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసీసీ) అమలులో ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం సహించేది లేదు" అని పరిశీలకులు స్పష్టం చేశారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రతి సిబ్బంది తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ వినియోగించేలా చూడాలని, ప్రచార సమయంలో అభ్యర్థులు చేసే ప్రతి రూపాయి ఖర్చునూ కచ్చితంగా ఆయా ఖాతాల్లో నమోదు చేయాలని ఆదేశించారు.పోలింగ్, కౌంటింగ్ కేంద్రాలు వేర్వేరుగా ఉన్నచోట బ్యాలెట్ బాక్సుల రవాణాలో అత్యంత అప్రమత్తత అవసరమని, ప్రతి విడత పోలింగ్‌కు రెండు రోజుల ముందే వైన్ షాపులను మూసివేయాలని సూచించారు. అభ్యర్థులు వినూత్న పద్ధతుల్లో ఓటర్లను ప్రలోభపెట్టే ప్రయత్నాలను అరికట్టేందుకు క్షేత్రస్థాయిలో గట్టి నిఘా ఏర్పాటు చేయాలని హెచ్చరించారు. నామినేషన్ల ఉపసంహరణ తర్వాత పోటీలో నిలిచిన ప్రతి అభ్యర్థికీ ప్రచార ఖర్చు రిజిస్టర్ కేటాయించాలని, ప్రభుత్వ ఉద్యోగులు ఎన్నికల ప్రచారంలో ఎక్కడా పాల్గొనకూడదని హెచ్చరించారు.
అభ్యర్థుల ఫిర్యాదులను వెంటనే స్వీకరించి పరిష్కరించేందుకు ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేయాలని, చిన్న ఫిర్యాదును కూడా నిర్లక్ష్యం చేయరాదని స్పష్టం చేశారు. ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ బృందాల ఏర్పాటుకు విస్తృత ప్రచారం కల్పించాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ... మొదటి విడత డిసెంబరు 11న 99 గ్రామ పంచాయతీల్లో 896 వార్డులకు, రెండో విడత డిసెంబరు 14న 73 గ్రామాల్లో 684 వార్డులకు, మూడో విడత డిసెంబరు 17న 91 గ్రామాల్లో 852 వార్డులకు ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. మొదటి విడతకు 823 నామినేషన్లు అందాయని, రెండో విడత నోటిఫికేషన్ ఆదివారమే విడుదలైందని వివరించారు. 24 గంటలూ పనిచేసే హెల్ప్‌డెస్క్, ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ, ర్యాలీలకు అనుమతుల కోసం తహసిల్దార్-పోలీసు అధికారుల సంయుక్త విధానం ఏర్పాటు చేశామని కలెక్టర్ చెప్పారు. కుల-మత రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన వారిని పోటీ నుంచి తప్పించే అవకాశం ఉందని హెచ్చరించారు. రౌడీ షీటర్లు, గతంలో ఇబ్బందులు సృష్టించిన వారిని బైండోవర్ చేయాలని, క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సమావేశంలో ఆర్‌డీఓలు బి.గంగయ్య, సురేష్, డీసీపీ రామ్‌రెడ్డి, ఏసీపీ రమేష్, జడ్పీ సీఈఓ నరేందర్, డీపీఓ వీరబుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టులో అగ్నిప్రమాదం

## 32 దుకాణాలు దగ్ధం.. కోట్ల ఆస్తి నష్టం

- అర్ధరాత్రి మంటల్లో పుణ్యక్షేత్రం వ్యాపారుల ఆశలు బుగ్గిపాలు
- ఫైర్ ఇంజిన్ల ఆలస్యం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం: కేటీఆర్ విమర్శలు
- ప్రాణనష్టం లేకపోయినా బాధితులకు ప్రభుత్వ సహాయం హామీ
- త్వరలో దర్యాప్తు .. మంత్రి సూచనలతో రిలీఫ్ చర్యలు



**జగిత్యాల బ్యూరో, నవంబర్ 30 (జనంసాక్షి):**
జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు పుణ్యక్షేత్రం సమీపంలో శనివారం అర్ధరాత్రి ఘోర అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. అభయాంజనేయ స్వామి ఆలయం దిగువన స్టేజీ ప్రాంగణంలో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో మొదలైన మంటలు క్షణాల్లోనే భారీగా వ్యాపించి, దాదాపు 32 బొమ్మలు, పూజా సామగ్రి, నీటి బాటిల్‌లు అమ్మే దుకాణాలను పూర్తిగా దగ్ధం చేశాయి. హనుమాన్ విగ్రహం నుంచి కరీంనగర్-జగిత్యాల రహదారి వరకు విస్తరించిన 12 గంటల ప్రాంతంలో ఈ మంటలు రెచ్చిపోయి, కోట్ల రూపాయల ఆస్తి నష్టానికి దారితీశాయి. సమ్మక్క సారలమ్మ జాతర సమయంలో భక్తుల కొనుగోళ్లకు సిద్ధంగా దుకాణాల్లో నిల్వలు పెంచుకున్న వ్యాపారులు ఈ ప్రమాదంతో ఒక్కసారిగా రోడ్డున పడ్డారు. దాదాపు రూ. ఒక్క కోటి మించి నష్టం జరిగినట్లు అంచనా.
ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు అలంకరించిన దుకాణాల్లో మంటలు ఎగసిపడటంతో భయభ్రాంతులైన వారు చుట్టూ మొత్తం ప్రాంగణం ఖాళీ చేశారు. రాత్రి 11.30 గంటల సమయంలో ఒక బొమ్మల దుకాణంలో షార్ట్‌సర్క్యూట్‌తో మొదలైన చిన్న స్పార్క్‌లు త్వరగా పెద్ద మంటలుగా మారి, పొర్వుల్లో నిల్వలైన పూజా వస్తువులు, ప్లాస్టిక్ సామాన్లు బూడిదగా మారాయి. మంటల తీవ్రత ఎక్కువగా ఉండటంతో వ్యాపారులు తమ దుకాణాలను కాపాడలేక పోయారు. ఈ ఆలయ ప్రాంగణంలోని దుకాణాలు ఎక్కువగా పేద, మధ్యతరగతి కుటుంబాలే నడుపుతున్నాయి. అప్పులు చేసుకుని జాతర వ్యాపారానికి సిద్ధమైన వారు ఈ మంటల్లో అంతా కోల్పోవడంతో ఘటనా స్థలంలో రోదనలు మిన్నంటాయి
అగ్నిప్రమాదం సమాచారం తెలిసిన వెంటనే అగ్నిమాపక, పోలీసు సిబ్బంది ఘటనా స్థలానికి పరిగెత్తారు. అయితే, జగిత్యాల ఫైర్ ఇంజిన్ మరమ్మతులో ఉండటం, మరో ఇంజన్ పనిచేయకపోవడంతో కోరుట్ల, కరీంనగర్ నుంచి వాహనాలు రావలసి వచ్చాయి. దాదాపు ఒక గంట తర్వాత అగ్నిమాపక బృందాలు చేరుకున్నప్పటికీ, అప్పటికే దుకాణాలు పూర్తిగా కాలిపోయాయి. మల్యాల, ధర్మపురి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌లు రవి, రాంనర్సింహారెడ్డి స్థలాన్ని పరిశీలించారు. ఈ ఆలస్యానికి బాధితులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ, ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యాన్ని ఆరోపించారు. అధికారులు ప్రమాద కారణాలపై దర్యాప్తు ప్రారంభించారు. షార్ట్‌సర్క్యూట్‌తో పాటు సిలిండర్ పేలుడు కూడా కారణమా అన్నది ఇంకా స్పష్టం కాలేదు. ఈ ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి, ఆవేదన వ్యక్తం చేశారు. ఫైర్ ఇంజిన్ల ఆలస్యం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ తక్షణ సహాయ చర్యలు చేపట్టినట్లు కేటీఆర్ అభినందించారు. మరోవైపు, కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్ జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి, బాధితులకు తక్షణ సహాయం అందించాలని, భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ఎస్. సత్యప్రసాద్ ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ప్రమాదానికి గురైన వారికి ప్రభుత్వ తరపున సహాయం అందిస్తామని, నష్టపరిహారానికి నివేదిక పంపుతామని తెలిపారు. బాధితులను తాత్కాలికంగా స్థానిక పాఠశా లకు తరలించి, ఆహారం, వస్త్రాలు, ఇతర అవసరాలు అందజేశారు. రెవెన్యూ, అగ్నిమాపక అధికారులు కలిసి నష్టం అంచనా వేస్తున్నారు. దర్యాప్తు పూర్తయిన తర్వాత మరిన్ని వివరాలు తెలుస్తాయని అధికారులు తెలిపారు. ఈ ప్రమాదంతో కొండగట్టు ప్రాంగణంలో భక్తుల రద్దీ తగ్గినా, భవిష్యత్‌లో భద్రతా చర్యలు పెంచాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# సర్పంచ్‌లకు నామినేషన్లు 539

**వార్డ్ మెంబర్లకు నామినేషన్లు 1696**



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి నవంబర్ 30 (జనంసాక్షి) :**
మొదటి విడుత సర్పంచ్ ఎన్నికలకు గురువారం నామినేషన్లు ప్రారంభమై శనివారం రాత్రి ముగిసాయి. వేములవాడ డివిజన్ పరిధిలోని ఐదు మండలాల్లో మూడు రోజులలో సర్పంచ్,వార్డ్ సభ్యుల కోసం పోటీ చేసే అభ్యర్థులు అధిక సంఖ్యలో అభ్యర్థులు నామినేషన్లు వేశారు. వేములవాడ డివిజన్ పరిధిలోని ఐదు మండలాల్లో 85 గ్రామపంచాయతీలకు 539 మంది సర్పంచ్ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా, 748 వార్డు సభ్యులకు 1696 మంది నామినేషన్ దాఖలు చేసినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.వేములవాడ డివిజన్ పరిధిలోని 5 మండలంలో సర్పంచ్ అభ్యర్థుల నామినేషనలా వివరాలు... రుద్రంగి మండలంలో 10 గ్రామ పంచాయితిలకు సర్పచులుగా 39 మంది, వార్డ్ సభ్యులుగా 180 మంది నామినేషన్లు వేయగా,చందుర్తి మండలంలో 19 గ్రామ పంచాయతీలకు సర్పచులుగా 113 మంది,వార్డ్ సభ్యులుగా 397 మంది నామీనేషన్లు,వేములవాడ అర్బన్ మండలంలో 11గ్రామ పంచాయతీలలో సర్పంచులుగా 87 మంది నామినేషన్లు, వార్డు సభ్యులుగా 270 మంది,వేములవాడ రూరల్ మండలంలో 17 గ్రామ పంచాయతీలు ఉండగా సర్పంచులుగా 98 మంది, వార్డ్ సభ్యులుగా 336 మంది నామినేషన్లు,కోనరావుపేట మండలంలో 28 గ్రామ పంచాయితీలలో సర్పంచులుగా 202 మంది వార్డ్ సభ్యులుగా 513 మంది నామినేషన్లు వేశారు.5 మండలలలో మొత్తం 85 గ్రామ పంచాయితీలలో సర్పంచ్ అభ్యర్థులుగా 539 మంది, వార్డ్ సభ్యులుగా 1696 మంది నామినేషన్లు వేయగా ఆదివారం రోజున నామినేషన్ల పరిశీలన చేస్తున్నట్లు ఎన్నికల ఆదికారులు తెలిపారు.



# బహుదూరపు బాటసారులు

## వసతిగృహాలపై కొరవడిన పర్యవేక్షణ   ఇదీ ఖమ్మం జిల్లాలో పరిస్థితి

**ఖమ్మం, (జనంసాక్షి):**
ఖమ్మం ఎస్సీ అభివృద్ధి శాఖలో విచిత్ర వాస్తవాలు వెలుగు చూస్తున్నాయి. కొలువు ఒకచోట – నివాసం మరోచోట అన్నట్లుగా సిబ్బంది నియామకాల నిర్వహణ అనేక ప్రశ్నలు లేవనెత్తుతోంది. ఫలితంగా వసతి గృహాల నిర్వహణ, పర్యవేక్షణ అన్నీ నామమాత్రంగానే మిగిలిపో యాయి. ఇన్చార్జిల ఏలుబడిలో వసతి గృహాల పురోగతి అంతంత మాత్రంగానే ఉంటుంది.

**సత్తుపల్లి @ 100 కిలోమీటర్ల బాటలో అధికారి**
సత్తుపల్లి డివిజన్ ఏఎస్సీడీవోగా ఉన్న వీరయ్య ప్రతిరోజూ కారేపల్లి–ఖమ్మం–సత్తుపల్లి మార్గమై సుమారు 115 కిలోమీటర్లు ప్రయాణించి కార్యాలయం చేరాలి. తిరుగు ప్రయాణం మరో 115 కిలోమీటర్లు. ఆపై వసతి గృహాల పరిశీలన కోసం మరిన్ని 20–25 కిలోమీటర్లు ప్రయాణించాల్సి వస్తే ఇది సాధారణ అధికారి చేయగలిగేదేనా?. ఖమ్మంలో దీనిని ప్రశ్నించే వారి కరవయ్యారు. ఇటీవలి కాలంలో వసతి గృహ సందర్శనలో ఒక సంక్షేమ అధికారిని నిలబెట్టి, తాను కుర్చీలో కూర్చొని ఫోన్‌లో మాట్లాడు తూ ప్రవర్తించిన తీరు తీవ్ర విమర్శలకు దారితీసింది. 50 ఏళ్లు దాటిన అధికారి ఇంత సుదూర పర్యటనకు ఎందుకు నియమించారో? అనే ప్రశ్నలు జిల్లా స్థాయిలో వినిపిస్తున్నాయి. దీనిపై జిల్లా అధికారి పునరాలోచన చేయాల్సిన అవసరం ఉంది.

**ఖమ్మం డివిజన్ @ పర్యవేక్షణే కానరాని పరిస్థితి**
ఖమ్మం నగరంలో ఉన్న వసతి గృహాల పరిస్థితి దయనీయంగా మారుతున్న వేళ, పర్యవేక్షణ లోపం మరింత ఆందోళనకరంగా మారుతోంది. ఇక్కడ ఏఎస్సీడీ వోగా ఉన్న అబ్దుల్ రవూఫ్ కూసుమంచిలోనే వీలైనంత కాలం ఉంటున్నారని, ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. కార్యాలయానికి హాజరైనా, వసతి గృహాలపై ఈయన కు సరైన పట్టు లేకపోవడం కారణంగా విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**అర్హులకు బాధ్యతలు అప్పగిస్తేనే పునరుజ్జీవం**
ఈ రెండు డివిజన్ల పరిస్థితిని పరిశీలిస్తే, అర్హులైన సంక్షే మ అధికారులు, సీనియర్ గ్రేడ్–1 అధికారులు వసతి గృహాల పర్యవేక్షణ బాధ్యతలు స్వీకరిస్తే పాలన మరింత పారదర్శకంగా, ప్రభావవంతంగా మారే అవకాశముంది. షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ పురోగతికి సరైన నియామకాలు – సమర్థ పర్యవేక్షణ అత్యవసరంగా మారింది. ఈ పరిస్థితిపై జిల్లా అధికారి దృష్టి సారించి అందు బాటులో ఉండి అర్హత గల గ్రేడ్ వన్ సంక్షేమ అధికారుల కు బాధ్యతలు అప్పగిస్తే ఎస్సీ అభివృద్ధి శాఖలో పాలన మరింత పారదర్శకంగా మారి, విద్యార్థులకు న్యాయం జరుగుతుంది.

# ఓటు(కు).... నోటు(కు) మధ్య గ్రామీణ సమరం

- నగదు పంపిణీ తాయిలాలతో ఓటర్ (ఓట్) చోరీ
- అంగబలం, అర్థబలం ఉన్నవాడే పోటీకి అర్హుడా ?
- కొన్నిచోట్ల ద్విముఖ, త్రిముఖ పోటీ, మరికొన్ని చోట్ల ఏకగ్రీవ ఎన్నికలు




**యాలాల్ నవంబర్ 30 (జనం సాక్షి) :** గడచిన సంవత్సరనర కాలం నుండి వాయిదా పడుతూ వస్తున్న సర్పంచుల ఎన్నికల సమరం ఎట్టకేలకు ప్రకటించబడటంతో మొదటి విడత నామినేషన్ల ప్రక్రియ 29వ తేదీన ముగిసింది. బీసీ రిజర్వేషన్ల పెంపు నేపథ్యంలో వాయిదా పడుతూ వచ్చిన ఎన్నికల ప్రక్రియ ఎట్టకేలకు నిర్వహించడం మొదలైన నేపథ్యంలో రిజర్వేషన్ల తారు మారుతో ఆశావాహులకు అదృష్టం అంతగా కలిసి రాకపోవడం, హడావిడిగా నేల వ్యవధిలోనే రాష్ట్రమంతటా ఎన్నికల ప్రక్రియకు ముగింపు తేదీలు ఖరారు కావడంతో అభ్యర్థులను గందరగోళ పరిస్థితిలోకి నెట్టి వేసింది అనేది అందరికి తెలిసిన విషయమే. పార్టీలకు అతీతంగా జరిగే ఎన్నికలు అయినప్పటికిని అధికార కాంగ్రెస్ పార్టీ మరియు ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీలు తెర వెనుక నుండి తమ తమ అభ్యర్థులను గెలిపించుకోవడానికి విశ్వప్రయత్నాలు మొదలుపెట్టాయి. పట్టు నిలుపుకోవడానికి అధికార పార్టీ ప్రయత్నాలు మొదలు పెట్టగా, ప్రతిపక్ష బి ఆర్ ఎస్ పార్టీ కూడా వారి అభ్యర్థులను గ్రామీణ ప్రాంతాల్లో గెలిపించుకోవడానికి పోటాపోటీగా అభ్యర్థులను ఖరారు చేసుకున్నాయి. భారతీయ జనతా పార్టీ తమ తమ అభ్యర్థులను అన్ని ప్రాంతాలలో నిలబెట్టడంలో సఫలీకృతం కాలేకపోయారు. ముఖ్య మంత్రి జిల్లాల పర్యటనకు రానుండడంతో ఆ పార్టీ శ్రేణులు ఉత్సాహంలో నిండగా, బిఆర్ఎస్ పార్టీ కూడా వారి అభ్యర్థులను గెలిపించుకోవడానికి అందుకు తగ్గట్టుగానే వ్యూహాత్మక రచన చేస్తుంది. ఇది ఇలా ఉండగా పోటీ చేసే అభ్యర్థుల నామినేషన్ల ఉపసంహరణ తేదీ ఇంకా మిగిలి ఉండగానే ఏ ఏ గ్రామాలలో ఎవరెవరు అనేది బహిరంగంగానే వెలువడిన నేపథ్యంలో పోరు జోరు అందుకున్నది. కొన్ని కొన్ని చోట్ల పాత కొత్త ముఖాలు వారి వారి అనుయాయులను బరిలోకి దించినారు. కొన్ని చోట్ల ఏకగ్రీవాలు జరగగా, మరికొన్ని చోట్ల ద్విముఖ, త్రిముఖ పోటీలు బడా బాబులకు బలహీన వర్గాలకు మధ్య జరిగే పోరు సన్నద్ధత చూస్తూ ఉంటే అభ్యర్థుల గెలుపు చాలా నిర్ణయాత్మకంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. డబ్బే పరమావధిగా సాగుతున్న గ్రామీణ సమరంలో అంచనాలకు మించి ఓటర్లను మరియు చోటామోటా నాయకులను తమ వైపు తిప్పుకొని ఎలాగైనా నెగ్గడానికి అభ్యర్థులు విశ్వ ప్రయత్నాలు మొదలు పెట్టారు. దీంతో జిల్లాలలో నెలకొంటున్న గ్రామీణ పరిస్థితుల వాతావరణం ఒక్కసారిగా మారిపోనున్నది. గెలవలేని పరిస్థితులలో ఉన్న అభ్యర్థులు బ్లాక్ మేయిలింగ్ చేసైనా గెలవాలని పట్టుదలతో ఉన్నారనే వార్తలు ఊపందుకున్నాయి. ఒక్కో ఓటుకు సరిసగటునా వెయ్యి రూపాయలు ఖర్చు చేసే స్థాయికి ఈసారి ఎన్నికలు వెళ్ళనున్నాయి అనడంలో ఏలాంటి సందేహము లేదు.పోటీ తత్వం పెరగడంతో అభ్యర్థులు నగదు తో పాటు తాయిలాలు కూడా పంచుటకు వెనకడుగు వేయలేని పరిస్థితులు గ్రామీణ ప్రాంతాల ఎన్నికలలో కూడా నెలకొంటున్నాయి అంటే అభ్యర్థుల మధ్య పోటి ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. అయినా అభ్యర్థుల విజయం మాత్రం ఈసారి ఇతరత్రా అంశాలపై కూడా ఆధారపడి ఉండనున్నాయి . నగదు తాయిలాలు తీసుకున్న ఓటర్లు మాత్రం ఓటు ఎటు వేస్తారు అనే సందిగ్ధం మాత్రం అభ్యర్థులలో నెలకొని ఉంది. అభ్యర్థుల గెలుపోటములకు మరి ఒక కారణం కూడా లేకపోలేదు. నగదు తాయిలాలు అభ్యర్థుల నుండి ముఖ్య నాయకులు తీసుకొని ఓటర్లకు నగదు చేరకుండా వారి జేబులలోకే పరిమితం కావడం కూడా అభ్యర్థుల ఓటమికి కారణాలుగా మిగిలిపోనున్నాయి. ఇకపోతే నగదు జేబులో వేసుకున్న తర్వాత నిజాయితీ కలిగిన అభ్యర్థులను కూడా మోసం చేయడంలో ఓటర్లు ముందున్నారు అనేది చెప్పకనే చెప్పవచ్చని ప్రజలు చర్చించుకునే స్థాయికి ఎన్నికలు వెళ్ళనున్నాయి. అభ్యర్థుల మధ్యన పోటీ నువ్వా నేనా అనే స్థాయికి చేరుకున్నప్పుడు నగదు తాయిలాలు కూడా ఒకరికి మించి ఒకరు పంచుకోవడం కూడా ఫలితాన్ని శాసించే స్థాయిలో ఎన్నికలు జరగనున్నాయి అనేది మాత్రం నిర్వివాదాంశము. డబ్బున్న వారే పోటీకి అర్హుడు అనే వాదన నుండి బయటపడి మాములు పౌరులు,యువత కూడా పోటీ చేయాలని సంకల్పించుకున్న నాడే ఎన్నికలు నిజాయితీగా జరుగుతాయి.




# హైకోర్టు ఆర్డర్ కదలని అధికారులు

- అక్రమ కట్టడాలు, అధికారుల, నిర్లక్ష్యంపై హైకోర్టులో పిటిషన్
- వరుస పెట్టి కథనాలు ప్రచురించిన జనంసాక్షి
- నీళ్లు నమ్ములుతున్న అధికారులు
- షాద్ నగర్ మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంపై హైకోర్టును ఆశ్రయించిన వైనం

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి: (జనంసాక్షి) రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో ఎలాంటి అనుమతులు లేకుండా అంతస్తులపై అంతస్తుల నిర్మాణాలు గోరంత అనుమతులు తీసుకొని కొండంత నిర్మాణాలు గృహ నిర్మాణాలకు అనుమతులు తీసుకొని వ్యాపార సముదాయాల నిర్మాణాలు జరపడంతో పాటు పట్టణంలో ఖాళీ స్థలం దొరికితే చాలు ఎక్కడికక్కడ రోడ్లను ఆనుకొని కబ్జా చేస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడుస్తూ పలుకుబడితో అధికారులతో కుమ్మక్కైరయనే విమర్శలు కూడా పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి ఈ అక్రమ నిర్మాణాలపై జనంసాక్షి వరుస కథనాలు ప్రచురించింది అయితే పూర్తి సమాచారం ఇవ్వడానికి అధికారులు ఇప్పటికి నీళ్లు నములుతున్నారు ఇదే క్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు మున్సిపల్ కమిషనర్ సంబంధిత శాఖ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడంతో ఏకంగా ఓ వ్యక్తి హైకోర్టులో రిట్ పిటిషన్ నెంబర్ 31671ఆఫ్ 2025,వేశాడు షాద్ నగర్ పట్టణ శివారులో నేషనల్ హైవే కి ఆనుకొని ఉన్న 16 గజాల స్థలాన్ని కబ్జాకు గురిచేసి అక్రమ నిర్మాణాలు జరుపుతున్నారననే పిటిషన్ పై ఇరు వర్గాలకు నోటీసులు జారీ చేసి తగిన చర్యలు తీసుకోవాలని కోర్టు ఇచ్చిన గడువు దాటిపోయిన ఇప్పటివరకు హైకోర్టు ఇచ్చిన ఆర్డర్ ను షాద్ నగర్ మున్సిపల్ అధికారులు పట్టించుకుంటే ఒట్టు..

**మీకు తెలియంది ఏముంది చెప్పండి**
**మున్సిపల్ కమిషనర్ సునీత**
పట్టణంలో అక్రమ నిర్మాణాలపై ఓ వ్యక్తి హైకోర్టును ఆశ్రయించిన మాట వాస్తవమేనని ఆర్డర్ చూశామని నాలుగు వారాల్లోపు ఇరువు వర్గాల డాక్యుమెంట్స్ పరిశీలించి చర్యలు తీసుకోవాలని ఉందని మున్సిపల్ కమిషనర్ సునీత అన్నారు పట్టణంలో మిగతా అక్రమ కట్టడాల నిర్మాణాలపై ఇప్పటికే నోటీసులు జారీ చేశామని అన్నారు తదుపరి చర్యలు ఏరకంగా ఉండబోతున్నాయని అడిగితే మీకు తెలియంది ఏముంది చెప్పండి అంటూ వివరణ ఇచ్చారు..

# ప్రజా సమస్యలు పట్టించుకోనని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు

- రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్సే గెలుస్తోంది
- జిల్లా అధ్యక్ష పదవితో మరింత బాధ్యతను పెంచింది
- కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే పట్టు కొమ్మలు..త్వరలో పూర్తి స్థాయి కమిటీ
- మీడియాతో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు టి.వజ్రేష్‌యాదవ్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 30 (జనం సాక్షి) :**
బీఆర్ఎస్ నుంచి గెలిచిన జిల్లా ఎమ్మెల్యేలు ప్రజా సమస్యలను గాలి వదలేసి.. .సొంత వ్యాపకాలల్లో మునిగి తేలుతున్నారని మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూరి వజ్రేష్ యాదవ్ విమర్శించారు. కొందరైతే తమ వ్యాపారాల అభివృద్ధిపై మక్కువ చూపుతున్నారని తెలిపారు.ఆదివారం బోడుప్పల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం హాయాంలో మేడ్చల్ జిల్లా అభివృద్ధికి ఎమ్మెల్యేలు చేసింది ఏమిలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లలో జిల్లాలో అనేక అభివృద్ధి ,సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని పేర్కొన్నారు. ఎవ్వరి ప్రభుత్వం హాయాంలో మేడ్చల్%–%మల్కాజిగిరి జిల్లా అభివృద్ధి చెందిందో తెల్చుకోవటానికి బహిరంగ చర్చకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు దమ్ము,దైర్యం ఉంటే లిఖిత పూర్వకంగా ముందుకు రావాలని ఆయన సవాల్ విసిరారు. రెండేళ్లుగా మాజీ సీఎం కేసీఆర్ ఫామ్ హౌజ్‌కే పరిమితమయ్యారన్నారు. పురపాలక శాఖ మంత్రిగా కేటీఆర్ కూడా జిల్లాలోని మున్సిపాలిటీ అభివృద్ధిని పట్టించుకొనలేదన్నారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంతోపాటు ఉచిత గ్యాస్ సరఫరా ,స్వయంసహాయక మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలతోపాటు ఉపాధి అవకాశాలు కల్పిస్తోందన్నారు. అర్హులైన వారందరికి ఇందిరమ్మ ఇళ్లు, పేదలకు రేషన్ కార్డులు ,పింఛన్లు అందజేస్తోందన్నారు. సమగ్ర సామాజిక సర్వే నిర్వహించిన కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ...మంత్రి వర్గం ఆమోదం తో, అసెంబ్లీలో తీర్మానం చేయగా, బీజేపీ ,బీఆర్ఎస్ పార్టీలు కపట నాటకంతో వెన్నుపోటు పొడుస్తున్నాయన్నారు.బీసీ రిజర్వేషన్లపై రెండు నాల్కల దోరణీ ప్రదర్శిస్తున్న రెండు పార్టీల వ్యవహారాన్ని ప్రజలు గమనిస్తున్నారని,స్థానిక సంస్థల ఎన్నికల్లో గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు.

**కాంగ్రెస్ బలోపేతానికి ..**
మేడ్చల్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బలోపేతానికి శాయశక్తులా కృషి చేస్తానని డీసీసీ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్ తెలిపారు. కార్యకర్తలే పట్టుకొమ్మలని వారిని కంటికి రెప్పలా కాంగ్రెస్ పార్టీ కాపాడుకుంటందన్నారు. రానున్న జీహెచ్ఎంసీ ఎన్నికల్లో జిల్లా పరిధిలోని అన్నీ కార్పొరేషన్ డివిజన్లలో కాంగ్రెస్ విజయం సాధించేలా పని చేస్తామన్నారు. పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యేలు,మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు ,ప్రజా సంఘాల సమన్వయంతో కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషి చేస్తామన్నారు.జిల్లా అధ్యక్ష పదవితో మరింత బాధ్యత పెరిగిందని, తనపై నమ్మకంతో పదవిని కట్టబెట్టిన ఏఐసీసీ నేతలు సోనియా,రాహుల్,ఖర్గే, సీఎం రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ ,పార్టీ పెద్దలందరికి ఈ సందర్భంగా వజ్రేష్‌యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు

## ప్రజావాణి కార్యక్రమం తాత్కాలికంగా రద్దు

**ఖమ్మం(జనం సాక్షి) :** స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా, ఎన్నికల విధుల్లో జిల్లా అధికారులు, సిబ్బంది నిమగ్నమైనందున ఎన్నికల ప్రక్రియ ముగిసేవరకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి (గ్రీవెన్స్ డే) కార్యక్రమా న్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికలు నిర్వహణలో భాగంగా ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికముగా రద్దు చేయడం జరిగిందని, ఇట్టి విషయాన్ని ప్రజలు గమనించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



# ఎల్పీ నంబర్ రాకముందే క్రయ విక్రయాలు

## అందమైన బ్రోచర్లతో కస్టమర్లకు బురిడీ కొడుతున్న జేబీ ఇన్ఫ్రా గ్రూప్

- ఫ్యూచర్ సిటీ చుట్టూ భూ మాయ
- పట్టించుకోని అధికారులు

**మహేశ్వరం, నవంబర్ 30 (జనంసాక్షి):**
రంగారెడ్డి జిల్లాలో అంతర్జాతీయ స్థాయి బహుళ కంపెనీలు వస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న భారత్ ఫ్యూచర్ సిటీని కూడా రంగారెడ్డి జిల్లాలోనే ఉండడం వల్ల జిల్లాలో భూముల ధరలకు రెక్కలు వచ్చాయి.అధికార పార్టీ నాయకులు రియల్ ఎస్టేట్ వ్యాపారస్తుల కన్ను అసైన్డ్‌మెంట్ భూములు,చెరువులను,కుంటలను, ప్రభుత్వ భూములు, భూదాన్ భూములను కబ్జా చేస్తున్నారు.ఫ్యూచర్ సిటీ ప్రక్కనే ఉన్న మహేశ్వరం, కందుకూరు, యాచారం, ఇబ్రహీంపట్నం, కడ్తాల్, ఆమనగల్ మండలాలలో అధికార పార్టీ నాయకులు రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు కుమ్మక్కై ఫ్యూచర్ సిటీ పరిధిలో ఉన్న ప్రభుత్వ భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారులు, అధికార పార్టీ నాయకులు మాయం చేస్తున్నారానే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు చెందిన అధికార పార్టీ ఓ ఎమ్మెల్యే తనకు సంబంధించిన జేబీ ఇన్ఫ్రా గ్రూప్ ప్రాజక్ట్, సీమాంధ్ర రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులకు చెందిన కాంక్రీట్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్ వారు మహేశ్వరం మండలం తుమ్మలూరు గ్రామంలో సర్వే నంబర్ 371,372,374,377 లలో సుమారు 55 ఎకరాలలో జేబీ ఇన్ఫ్రా గ్రూప్,కాంక్రీట్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్ పేరుతో విల్లాల నిర్మాణం చేపట్టనుంది.పై సర్వే నంబర్లపై కోర్టు పరిధిలో ఉన్న భూమినీ సీమాంధ్రకు చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు,ఉమ్మడి జిల్లాకు చెందిన అధికార పార్టీ ఓ ఎమ్మెల్యే కలిసి వివాదాల భూములను కొనుగోలు చేశారనే విమర్శలు వినిపిస్తున్నాయి.కొనుగోలు చేసిన భూమిపై కోర్టు పరిధిలో స్టే ఉన్న జేబీ ఇఫ్రా గ్రూప్ విల్లా డెవలప్మెంట్ గేటెడ్ విల్లా ప్లాట్స్ పేరుతో కస్టమర్లకు అందమైన బ్రోచర్లతో,వీడియోలతో ప్రచారం చేస్తూ కస్టమర్లకు బురిడి కొట్టిస్తున్నారు.ఎల్పీ నంబర్, రేరా నుంచి ఎటువంటి అనుమతులు రాలేదు.క్షేత్ర స్థాయిలో జేబీ ఇన్ఫ్రా గ్రూప్ చేపట్టిన లే అవుట్ లో ఎటువంటి మౌలిక సదుపాయాలు కల్పించలేదు.రోడ్డు నిర్మాణ పనులను కూడా చెప్పటలేదు.రెరా నుంచి ఎటువంటి అనుమతులు రాకుండానే ఆన్లైన్ లో అమ్మకాలు చేపట్టారని ఒక్క గజానికి 20- 25 వేల రూపాయలు పెట్టీ అమ్ముతున్నారని స్థానికులు చెబుతున్నారు.శ్రీశైలం జాతీయ రహదారిపై పెద్ద పెద్ద హోర్డింగ్స్ వేసి జేబీ ఇన్ఫ్రా గ్రూప్ విల్లాల ఓపెనింగ్ అని విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు.తుమ్మలూరులో జేబీ ఇన్ఫ్రా గ్రూప్ విల్లాల నిర్మాణం కు రెరా,ఎల్పీ నంబర్ అనుమతులు లేకుండానే అమ్మకాలు జరుపుతున్న జేబీ ఇన్ఫ్రా గ్రూప్‌పై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు పేర్కొంటున్నారు.అధికారులు జేబీ గ్రూప్ వెంచర్ పై ఎందుకు మౌనం వహిస్తున్నారో అధికారులే సమాధానం తెలపాలి.




**రికార్డులో పెరిగిన భూమి**
తుమ్మలూరు గ్రామ రెవిన్యూ పరిధిలోని సర్వే నంబర్ 377లో సేత్వార్,ఖాస్రా రికార్డులో ఉన్న భూమి విస్తీర్ణం కంటే ప్రస్తుత భూ భారతిలో భూమి విస్తీర్ణం పెరిగిందానే ఆరోపణలు వినిపిస్తున్నాయి. బై నంబర్లతో రికార్డును పెంచారు. భూమిని సేత్వార్, ఖాస్రా పహానిల కంటే భూమి విస్తీర్ణం ఏ విధంగా పెంచారో రెవిన్యూ అధికారులే సమాధానం చెప్పాలి.

**రైతులను బెదిరిస్తున్నారు**
జేబీ ఇన్ఫ్రా గ్రూప్ కొనుగోలు చేసిన భూమికి వెళ్ళడానికి రహదారి లేకపోవడంతో కొత్తూరు గ్రామానికి చెందిన రైతులను బెదిరించి దారి ఇవ్వాలని తుమ్మలూరు గ్రామానికి చెందిన స్థానిక రాజకీయ నాయకలతో బెదిరిస్తున్నారాన్ని స్తానిక రైతులు పేర్కొంటున్నారు.తుమ్మలూరు గ్రామంలో కాంక్రీట్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్ వారు కబ్జాలకు పాల్పడుతున్నారు.

# వీరు అందరికీ ఆదర్శం




- పంచాయతీ పోరులో కొన్ని గ్రామాల్లో ఏకగ్రీవం
- కొన్నిచోట్ల కాంగ్రెస్ టిఆర్ఎస్ రాజీ
- సర్పంచ్ ఉప సర్పంచ్ పదవుల పంపకం
- వేలంపాటలో దక్కనున్న సర్పంచ్ పదవులు
- డిసెంబర్ 3న ఏకగ్రీవం కానున్న మరికొన్ని పంచాయితీలు

**వికారాబాద్ జిల్లా బ్యూరో నవంబర్ 30 (జనం సాక్షి) :** స్థానిక సంస్థల ఎన్నికల నగర మోగింది. మొదటి విడత ఎన్నికల్లో ఏకగ్రీవం పరంపర కొనసాగుతుంది. ఇప్పటికే కొన్ని గ్రామపంచాయతీలకు సింగల్ నామినేషన్ రావడంతో ఆ సర్పంచ్ పదవి ఏకగ్రీవం కానున్నది. డిసెంబర్ 3న నామినేషన్ల ఉపసంహరణ అనంతరం ఈ గ్రామ పంచాయతీలకు సర్పంచులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు అధికార ప్రకటన వెలుబడునుంది. కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీల మధ్య రాజీ తో సర్పంచ్ ఉప సర్పంచ్ పదవులు ఏకగ్రీవం కానున్నాయి. మరికొన్ని గ్రామపంచాయతీలో వేలంపాట ద్వారా సర్పంచ్ పదవులను దక్కించుకోనున్నారు. డిసెంబర్ 3న నామినేషన్ల ఉపసంహరణ అనంతరం మరికొన్ని గ్రామపంచాయతీలు ఏకగ్రీవం కానున్నాయి. వివరాల్లోకి వెళితేమొదటి దశ గ్రామపంచాయతీ ఎన్నికల కోసం నవంబర్ 27న నోటిఫికేషన్ జారీ అయింది. అదే రోజు నుంచి నవంబర్ 29 వరకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ జరిగింది. నవంబర్ 30 ఆదివారం నాడు నామినేషన్ల పరిశీలన జరిగింది. నామినేషన్ల సక్రమంగా ఉన్న వారి జాబితాను అదే రోజు అధికారులు విడుదల చేస్తారు. ఏవైనా అభ్యంతరాలు ఉంటే వీటిపై డిసెంబర్ 1న అప్పీలు చేసుకోవచ్చు. ఈ ఆపిల్ పై అధికారులు డిసెంబర్ 2న నిర్ణయం తీసుకుంటారు. డిసెంబర్ 3న నామినేషన్ల ఉపసంహరణ అనంతరం గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేస్తే అభ్యర్థుల జాబితాను అధికారికంగా ప్రకటిస్తారు. ఈ పంచాయతీలకు డిసెంబర్ 11న ఓటింగ్ జరగనుంది. అదే రోజు మధ్యాహ్నం నుంచి ఓట్ల లెక్కింపు అనంతరం అధికారులు అధికారిక ఫలితాలను వెల్లడిస్తారు. వికారాబాద్ జిల్లాలోని తాండూర్ బషీరాబాద్ యాలాల పెద్దేముల్ కొడంగల్ దౌల్తాబాద్ బొమ్రాస్ పేట్ దుద్యాల మండలాలలోని 262 గ్రామ పంచాయతీలకు మొదటి విడత ఎన్నికలు జరగనున్నాయి. చివరి రోజు వరకు 1043 నామినేషన్లు దాఖలయ్యాయి.2198 వార్డు మెంబర్లకు పోటీ చేయడానికి 3943 నామినేషన్లు దాఖలు చేశారు. ఇదిలా ఉంటే మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఏకగ్రీవం పరంప కొనసాగుతుంది. ఇప్పటివరకు బొమ్రాస్ పేట్ మండలంలో సాలిండాపూర్ రిక్కీ బాయి మదనపల్లి తండా శంకర్ జానకంపల్లి వెంకటమ్మ నాగిరెడ్డిపల్లి అనిత కట్టుకాల్వతాండ కిషన్ నాయక్ టేకుల గడ్డ తాండ రాములు నాయక్ పాల బాయి తాండ సరోజినీ బాయి గ్రామపంచాయతీ సర్పంచ్ పదవి కోసం సింగల్ నామినేషన్లు దాఖలు అయ్యాయి. అలాగే ఈ యాలాల మండలం లో లక్ష్మీనారాయణపూర్ గుర్రాల నాగమణి సంగం కుర్దు సుధా లక్ష్మి కిష్టపూర్ స్వప్న పెర్కంపల్లి తాండ శాంతి బాయి సంగాయిపల్లి తండా కిషన్ నాయక్ గంగాసాగర్ మల్లేశం సర్పంచ్ పదవుల కోసం ఏకగ్రీవంగా ఎన్నికయ్యే అవకాశం ఉంది. ఇక్కడ సింగల్ నామినేషన్లు దాఖలయ్యాయి. పెద్దేముల్ మండలంలో సిద్ధన్న మడుగు తాండ విజయ్ వీర్ సింగ్ ల మధ్య ఒప్పందం. దుర్గాపూర్ తాండూర్ చిట్టి ఘనపూర్ పటేల్ విజయ్ బషీరాబాద్ మంతన్ గౌడ్ బీరప్ప దౌల్తాబాద్ తిమ్మాయిపల్లి శ్రావణమ్మ నాగ సార్ సర్పంచ్ పదవుల కోసం సింగల్ నామినేషన్ దాఖలు కావడంతో వీరంతా సర్పంచ్ లుగా ఎన్నికయ్యే అవకాశం ఉంది. డిసెంబర్ 3న నామినేషన్ల ఉపసంహరణ ఉన్న కారణంగా మరిన్ని గ్రామపంచాయతీ సర్పంచులను ఏకగ్రీవంగా ఎన్నుకునే అవకాశం ఉంది. ప్రత్యర్థులను మభ్యపెట్టి మాయ చేసి ఎన్నికల్లో పోటీ నుంచి ఉపసంహరించే అవకాశం ఉంది. ఇప్పటికే కొన్ని గ్రామ పంచాయతీలో ఐదు లక్షల నుంచి 20 లక్షల వరకు వేలంపాట జరిగి గ్రామ సర్పంచ్ పదవిని దక్కించుకోనున్నారు. వేలంపాట సొమ్ముతో పాటు గ్రామపంచాయతీని ఏకగ్రీవంగా ఎన్నుకుంటే వచ్చే నిధులతో గ్రామములో అభివృద్ధి పనులు చేపట్టాలని నిర్ణయించారు. మరికొన్ని చోట ఐదు సంవత్సరాల పదవి కాలంలో ఇద్దరు వేసి రెండున్నర సంవత్సరాల పాటు పదవిలో ఉండడానికి అంగీకారంతో సర్పంచ్ పదవి ఏకగ్రీవం కాబోతుంది. వార్డు మెంబర్ నుంచి సర్పంచ్ పదవి వరకుకాంగ్రెస్ నాయకులు పోటాపోటీగా నామినేషన్లు వేశారు. ఒకే పదవికి ఇద్దరే చొప్పున నామినేషన్లు వేయడంతో టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన వార్డు సర్పంచ్ అభ్యర్థులు గెలుపొంది అవకాశాలు కనిపిస్తున్నాయి. టిఆర్ఎస్ పార్టీ తరఫున ఒక్కొక్క అభ్యర్థి మాత్రమే నామినేషన్లు వేశారు.

# రిజర్వేషన్ తెచ్చిన తంటా

- తాజాగా ప్రేయసితో సర్పంచ్ నామినేషన్ వేయించిన ప్రియుడు
- చివరికి సీన్ రివర్స్
- ఇటీవల ఘటనలతో ముక్కుమీద వేలేసుకుంటున్న ఓటర్లు





హైదరాబాద్ (జనంసాక్షి) : తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికల వేళ పల్లెల్లో సందడి వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో ఆసక్తికర సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. తాజాగా సంగారెడ్డి జిల్లాలోని తాళ్లపల్లి గ్రామానికి చెందిన ఓ యువకుడు.. ప్రియురాలితో సర్పంచ్ పదవికి నామినేషన్ వేయించాడు. దీంతో తమ కుమార్తె కనిపించడం లేదంటూ యువతి తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇక తమకు రక్షణ కల్పించాలని సదరు యువతి, యువకుడు కూడా పోలీసులను ఆశ్రయించడం గమనార్హం. అంతకుముందు కరీంనగర్‌లో సర్పంచ్ అవ్వాలనే కోరికతో తొందరపడి పెళ్లి చేసుకున్న ఓ వ్యక్తి ప్లాన్ రివర్స్ అయిన సంగతి తెలిసిందే.గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంది. నామినేషన్ల పర్వం జోరుగా సాగుతోంది. సంగారెడ్డి జిల్లా తాళ్లపల్లి గ్రామానికి చెందిన చంద్రశేఖర్ గౌడ్ అనే యువకుడు.. తన ప్రియురాలు శ్రీజతో సర్పంచ్ పదవికి నామినేషన్ వేయించాడు. ఈ గ్రామంలో ఎస్సీకి సర్పంచ్ స్థానం రిజర్వ్ అయింది. దీంతో పెళ్లి చేసుకోకుండానే ప్రేయసితో నామినేషన్ వేయించాడు. ఈ ఘటన సర్వత్రా చర్చనీయాంశమైంది. ప్రస్తుతం ఆ యువతి బీటెక్ ఫైనల్ ఇయర్ చదవుతున్నట్లు తెలుస్తోంది. తల్లిదండ్రులకు చెప్పకుండా సదరు యువతి.. ప్రియుడితో కలిసి నామినేషన్ వేసింది. ఈ విషయం తెలుసుకున్న ఆ యువతి తల్లిదండ్రులు.. తమ కూమార్తె కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. మరోవైపు తమకు రక్షణ కల్పించాలంటూ యువతి, యువకుడు కూడా పోలీసులను ఆశ్రయించారు. తన ఇష్టంతోనే చంద్రశేఖర్ వద్దకు వచ్చానని యువతి చెప్పింది. తనను ఎవరూ బలవంతం చేయలేదని తెలిపింది. అనంతరం తనను గెలిపించాల్సిందా గ్రామంలో ప్రచారం చేసింది.

ఇలాంటి ఘటనే కరీంనగర్ జిల్లాలో జరిగింది. గంగాధర మండలం నాగిరెడ్డిపూర్ గ్రామానికి చెందిన ముచ్చె శంకర్ అనే వ్యక్తికి సర్పంచ్ కావాలనే చిరకాల కోరిక ఉంది. ఎన్నికల కోసం ఎప్పటినుంచో సన్నద్ధమవుతున్నాడు. ఇంకా పెళ్లి కాలేదు. పెళ్లి చేసుకుని తన భార్యను సర్పంచ్ కుర్చీలో కూర్చోబెట్టి చక్రం తిప్పుదామనుకున్నాడు. అయితే తాను అనుకున్న సమయం కంటే ముందే ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీ చేసింది. దీంతో హడావిడిగా నల్గొండకు చెందిన ఓ యువతిని పెళ్లి చేసుకున్నాడు. అనంతరం భార్యను ఓటర్ జాబితాలో చేర్చడానికి దరఖాస్తు చేసుకున్నాడు.

దురదృష్టవశాత్తు ఓటర్ జాబితాలో దరఖాస్తు చేసుకునే గడువు ముగిసిపోయింది. దీంతో ఓటర్ జాబితాలో శంకర్.. తన భార్య పేరు నమోదు చేయించలేకపోయాడు. సర్పంచ్ ఎన్నిక కోసం తొందరపడి పెళ్లి చేసుకుంటే.. అసలు పని కాకపోవడంతో తెగ బాధపడిపోతున్నాడట శంకర్. కానీ ఇప్పటికైనా అతడు ఓ ఇంటివాడయ్యాడని చుట్టుపక్కల వాళ్లు అనుకుంటున్నారట.



## నిజాయితీని చాటుకున్న జర్నలిస్టు

- బస్సులో దొరికిన 20 వేలు నగదు కలిగిన పర్సును కండక్టర్ కి అందజేత

బూర్గంపహాడ్ నవంబర్ 30 (జనంసాక్షి) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలంలో ప్రజాతంత్ర దినపత్రిక లో పాత్రికేయుడుగా పనిచేస్తున్న తేజావత్ గాంధీ తన నిజాయితీని చాటుకున్నారు.... కొత్తగూడెం నుండి మణుగూరు వెళ్ళే బస్సులో ప్రయాణిస్తున్న క్రమంలో తనకు దొరికిన ఓ పాత్రికేయుడి కి చెందిన నగదు కలిగిన పర్సును బస్సు కండక్టర్ కి అందజేశారు. పర్సులో 20వేల నగదుతో పాటు ముఖ్యమైన ఏటీఎం కార్డ్స్ వివిధ రకాల కార్డులు సైతం ఉన్నాయి. జర్నలిస్టు మానవత్వం చాటుకోవడంతో బస్సు ప్రయాణికులు, స్థానికులు తన నిజాయితీని చాటుకున్న పాత్రికేయుడు గాంధీ నిబద్ధత కలిగిన జర్నలిస్టు అంటూ అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

## క్యాన్సర్‌తో నటుడు ఉమేశ్ మృతి



హైదరాబాద్ (జనంసాక్షి) : ప్రముఖ కన్నడ నటుడు ఉమేశ్ (80) కన్నుమూశారు. చాలా కాలంగా ఆయన ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. కాలేయ క్యాన్సర్‌తో పోరాడుతూ తుదిశ్వాస విడిచారు. కొద్దిరోజుల కిందట ఆయన ఇంట్లో పడిపోయారు. కాలికి గాయం కావడంతో చికిత్స కోసం ఆసుపత్రిలో చేర్పించారు. ఆ సమయంలో ఆయన కాలేయ వ్యాధితో బాధపడుతున్నట్లుగా గుర్తించారు. ఆ తర్వాత ఆయన చికిత్స తీసుకోవడం ప్రారంభిం చారు. ఈ క్రమంలో ఆయన ఆదివారం ఆసుపత్రిలోనే తుదిశ్వాస విడిచారు. ఆయన నట జీవితంలో 350కిపైగా సినిమాల్లో నటించారు. రజనీకాంత్‌తో పాటు పలు దక్షిణాదికి చెందిన పలువురు అగ్ర నటులతో వెండితెరపై కనిపించారు. ఆయన మృతికి కర్నాటక మాజీ ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి హెచ్‌డీ కుమార స్వామి సంతాపం ప్రకటించారు. ప్రముఖ హాస్యనటుడు ఎంఎస్ ఉమేశ్ మృతి వార్త తెలుసుకొని బాధపడ్డానన్నారు. తన హాస్యంతో ఉమేశ్ ప్రేక్షకులను నవ్వించారని.. కన్నడ చిత్ర పరిశ్రమను ముందుకు తీసుకెళ్లారన్నారు. ఉమేశ్ సినీ ప్రస్థానం 1960లో ప్రారంభిం చారు. బీఆర్ పంతులు 'మక్కల రాజ్య చిత్రంలో బాల నటుడిగా కనిపించారు. ఆ తర్వాత రంగ స్థలంపై కళాకారుడిగా రాణించారు. మళ్లీ సినిమాల్లోకి వచ్చి హాస్య నటుడిగా రాణించారు.

## స్కూల్‌లోకి మొబైల్ తీసుకొచ్చిన విద్యార్థి

- మందలించిన ప్రిన్సిపాల్
- స్కూల్ బిల్డింగ్ పైనుంచి దూకిన విద్యార్థి



భోపాల్ (జనంసాక్షి) : ఒక విద్యార్థి స్కూల్‌కు మొబైల్ ఫోన్ తీసుకువచ్చాడు. స్కూల్ నిబంధనలు ఉల్లంఘించినందుకు ప్రిన్సిపాల్ మందలించాడు. దీంతో ఆ విద్యార్థి 52 సార్లు సారీ చెప్పాడు. ఆ తర్వాత పరుగెత్తి స్కూల్ బిల్డింగ్ పైనుంచి కిందకు దూకాడు. జాతీయ స్థాయి స్కేటింగ్ క్రీడాకారుడైన ఆ బాలుడు తీవ్రంగా గాయపడ్డాడు. మధ్యప్రదేశ్‌లోని రత్లాంలో ఈ సంఘటన జరిగింది. డోంగ్రే నగర్‌లోని ప్రైవేట్ స్కూల్‌లో 13 ఏళ్ల బాలుడు 8వ తరగతి చదువుతున్నాడు. జాతీయ స్థాయి స్కేటింగ్ పోటీల్లో పాల్గొన్న అతడు పలు మెడల్స్ సాధించాడు. నవంబర్ 27న ఆ విద్యార్థి స్కూల్‌కు మొబైల్ ఫోన్ తీసుకువచ్చాడు. క్లాస్‌రూమ్‌లో వీడియో రికార్డ్ చేశాడు. దీనిని సోషల్‌మీడియాలో పోస్ట్ చేశాడు. ఆ స్కూల్ యాజమాన్యానికి ఈ విషయం తెలిసింది. స్కూల్ నిబంధనలకు విరుద్ధంగా మొబైల్ ఫోన్ తీసుకురావడంపై ఆ బాలుడి పేరెంట్స్‌ను పిలిపించారు.

మరోవైపు నవంబర్ 28న ఆ విద్యార్థి తండ్రి ఆ స్కూల్‌కు చేరుకున్నాడు. రెండో అంతస్తులోని వెయిటింగ్ రూమ్‌లో వేచి ఉన్నాడు. అయితే మూడో అంతస్తులో ఉన్న ప్రిన్సిపాల్ రూమ్‌లోకి ఆ విద్యార్థి వెళ్లాడు. నాలుగు నిమిషాల పాటు అక్కడ ఉన్నాడు. భయంతో 52 సార్లు సారీ చెప్పాడు. అయితే ఆ బాలుడ్ని స్కూల్ నుంచి సస్పెండ్ చేస్తామని, స్కేటింగ్‌లో అతడు సాధించిన పతకాలు స్వాధీనం చేసుకుంటామని ప్రిన్సిపాల్ బెదిరించినట్లు సమాచారం. దీంతో తన చదువు, జీవితం నాశమవుతుందని ఆ విద్యార్థి ఆందోళన చెందాడు. ప్రిన్సిపాల్ రూమ్ నుంచి బయటకు పరుగుతీశాడు. స్కూల్ బిల్డింగ్ మూడో అంతస్తు నుంచి కిందకు దూకాడు. తీవ్రంగా గాయపడిన ఆ బాలుడ్ని తొలుత స్థానిక ఆసుపత్రికి ఆ తర్వాత మెరుగైన చికిత్స కోసం ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఆ విద్యార్థి ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉన్నట్లు తెలుస్తున్నది. పోలీసులు ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి దర్యాప్తు తర్వాత బాధ్యులపై తగిన చర్యలు తీసుకుంటామని విద్యాశాఖ అధికారి తెలిపారు.

## కారులో మహిళపై సామూహిక లైంగికదాడి

- మద్యం తాగించి మరీ దారుణం
- కోల్‌కతాలో దారుణం

కోల్‌కతా (జనంసాక్షి) : ముగ్గురు వ్యక్తులు ఒక మహిళను కారులోకి లాగారు. ఆమెతో బలవంతంగా మద్యం తాగించారు. సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఆ తర్వాత ఒక చోట వదిలి పారిపోయారు. బాధితురాలి ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలో ఈ సంఘటన జరిగింది. నవంబర్ 28న రాత్రి 9 గంటల సమయంలో వివాహిత అయిన 28 ఏళ్ల మహిళ ప్రగతి మైదాన్ పోలీస్ స్టేషన్ ప్రాంతంలోని బస్టాండ్ వద్ద యాప్ అగ్రిగేటర్ కారు కోసం వేచి ఉన్నది. కాగా, ఒక కారు అక్కడకు వచ్చింది. ఆ మహిళకు మూడు నెలల నుంచి తెలిసిన వ్యక్తితో సహా ముగ్గురు అందులో ఉన్నారు. ఆమెను బలవంతంగా కారులోకి లాగారు. మత్తు మందు కలిపిన మద్యాన్ని ఆ మహిళతో తాగించారు. ఆ ముగ్గురు వ్యక్తులు ఆమెపై లైంగిక దాడికి పాల్పడ్డారు. ఆ తర్వాత ఆ ప్రాంతంలో వదిలేసి కారులో వెళ్లిపోయారు. మరోవైపు ఆ మహిళ పరిస్థితిని గమనించిన స్థానికులు ఎస్ఎస్‌కేఎం ఆసుపత్రిలో చేర్చారు. హాస్పిటల్ సిబ్బంది పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో పోలీసులు అక్కడకు చేరుకున్నారు. బాధితురాలి నుంచి ఫిర్యాదు తీసుకున్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ అధికారి తెలిపారు. నిందితులను గుర్తించి అరెస్ట్ చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు వెల్లడించారు.


## అందుబాటులోకి ఆర్కేనగర్ రైల్వేస్టేషన్!



హైదరాబాద్ (జనంసాక్షి) : మల్కాజ్‌గిరి పరిధిలోని రాధాకృష్ణ నగర్ (ఆర్కే నగర్) కాలనీ పేరును నూతన రైల్వే స్టేషన్‌కు పెట్టడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కృషి ఫలితంగా ఇది సాధ్యమైంది. ఈ స్టేషన్‌ను చర్లపల్లి-బొల్లారం మార్గంలో దయానంద్‌నగర్ స్టేషన్‌తో పాటు అమృత్ భారత్ పథకం కింద నిర్మిస్తున్నారు. ఈ స్టేషన్ అందుబాటులోకి వచ్చాక.. ఇక్కడ కృష్ణా ఎక్స్‌ప్రెస్‌ను ఆపడానికి ప్లాట్‌ఫామ్‌ను విస్తరిస్తున్నారు. ప్రయాణికులు అదనంగా ఎంఎంటీఎస్ రైళ్లు, ఇతర ఎక్స్‌ప్రెస్‌లు, అలాగే ఆర్టీసీ బస్సు సర్వీసుల కోసం విజ్ఞప్తి చేస్తున్నారు. మల్కాజ్‌గిరి సర్కిల్ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన రైల్వే స్టేషన్‌కు తమ కాలనీ పేరును పెట్టడంపై రాధాకృష్ణ నగర్ (ఆర్కే నగర్) కాలనీ ప్రజలు తీవ్ర హర్షం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక కాలనీ పేరునే రైల్వే స్టేషన్‌కు ఖరారు చేయడం తమకు గర్వకారణమని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం కాలనీ సంక్షేమ సంఘం భవనంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. రైల్వే మరియు రాష్ట్ర ప్రభుత్వ అధికారులను సమన్వయం చేసుకొని ముందుకు సాగడం.. అలాగే కాలనీ సభ్యుల సహకారంతోనే ఆర్కే నగర్ పేరు పెట్టడం సాధ్యమైందని వివరించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ పాల్గొన్నారు. హైదరాబాద్ నగరంలో ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందించడానికి, ఇతర ప్రాంతాలకు రైలు కనెక్టివిటీని పెంచడానికి అనేక రైల్వే స్టేషన్లు కృషి చేస్తున్నాయి. సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడ వంటి రద్దీ స్టేషన్లతో పాటు.. ఇటీవల రూ. 450 కోట్లకు పైగా వ్యయంతో నిర్మించిన చర్లపల్లి రైల్వే టెర్మినల్ కూడా అందుబాటులోకి వచ్చింది. వీటితో పాటు లింగంపల్లి, బేగంపేట, మల్కాజిగిరి స్టేషన్ల నుంచి కూడా రైళ్లు రాకపోకలు సాగిస్తున్నాయి.

## కాలిఫోర్నియాలో కాల్పుల కలకలం

### బర్త్‌డే వేడుకల్లో నలుగురు మృతి



కాలిఫోర్నియా (జనంసాక్షి) : అమెరికాలో మళ్లీ కాల్పుల కలకలం రేగింది. కాలిఫోర్నియా లోని స్టాక్‌టన్‌లో శనివారం రాత్రి ఓ చిన్నారి పుట్టినరోజు వేడుకలు జరుగుతుండగా గుర్తుతెలియని దుండగులు కాల్పులకు పాల్పడ్డారు. ఈ విషయాన్ని శాన్ జోక్విన్ కౌంటీ షెరీఫ్ కార్యాలయం వెల్లడించింది. ఈ ఘటనలో నలుగురు దుర్మరణం పాలయ్యారని, మరో 10 మందికి గాయాలయ్యాయని కౌంటీ తెలిపింది. క్షతగాత్రుల్లో చిన్నారులు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. కాల్పుల్లో గాయపడిన వారిని సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. స్టాక్‌టన్‌లోని హోటల్లో పుట్టిన రోజు వేడుకలు జరుగుతుండగా.. గుర్తుతెలియని దుండగులు పార్టీ హాల్‌లోకి చొరబడ్డారు. వచ్చీరావడంతోనే దుండగులు ఆ హాల్లో ఉన్నవారిపై విచక్షణారహితంగా కాల్పులు జరిపారని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ఉద్దేశపూర్వకంగానే దుండగులు కాల్పులకు పాల్పడి ఉంటారని పోలీసులు అనుమానం వ్యక్తంచేశారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

## బీసీలకు న్యాయం చేయండి


- సర్పంచ్ ఎన్నికల రిజర్వేషన్లను సవరించండి
- రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ జి.నిరంజన్



హైదరాబాద్ (జనంసాక్షి) : బీసీలకు న్యాయం చేయాలని రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ జి.నిరంజన్ కోరారు. బీసీలకు న్యాయం చేయడానికి మొత్తం రిజర్వేషన్ల ప్రక్రియను పునఃపరిశీలించాలని, జీవో 46 వాస్తవాల తప్పులను మరియు తప్పుదారి పట్టించే సమాచారాన్ని కలిగి ఉందని అన్నారు. ఆ జీవోలోని పేరా నెంబర్ 5లో షెడ్యూల్ తెగలు, షెడ్యూల్డ్ కులాలు మరియు వెనుకబడిన తరగతులకు రిజర్వ్ చేయబడాలని వార్డు సభ్యులు మరియు సర్పంచ్‌ల సంఖ్యను సిఫార్సు చేస్తూ డెడికేటెడ్ కమిషన్ తన నివేదికను సమర్పించింది అని చెబుతోంది అని ఉందని ఇది పూర్తిగా అబద్ధం మరియు తప్పుదారి పట్టించేది అని ఆయన ఆరోపించారు. ఈ మేరకు ఆదివారం నిరంజన్ పత్రికా ప్రకటనను విడుదల చేశారు. డెడికేటెడ్ కమిషన్‌ను పరిధి బీసీ రిజర్వేషన్లను మాత్రమే పేర్కొన్నారని, ఆ కమిషన్ తన అధికారాన్ని దాటవేసి అన్ని ఎస్సీ, ఎస్టీ, బీసీ సీట్లకు రిజర్వేషన్లను సిఫార్సు చేసిందా లేదా అనేది స్పష్టం చేయాల్సి ఉందని, దీనికి ఎవరు బాధ్యత వహిస్తారని నిరంజన్ ప్రశ్నించారు. ఈ జీవోలో తప్పులు మరియు తప్పుదారి పట్టించే అంశాలుంటే వాటిని ఉపసంహరించుకోవాలన్నారు.

## చిన్నారిపై ఆయా పాశవిక దాడి

- ఘటనపై స్పందించిన బాలల హక్కుల కమిషన్



హైదరాబాద్ (జనంసాక్షి) : హైదరాబాద్‌లోని జీడిమెట్ల, షాపూర్ నగర్ ప్రాంతంలో ఉన్న పూర్ణిమ స్కూల్‌లో నర్సరీ చిన్నారిపై అదే స్కూల్ ఆయా అత్యంత కర్కశంగా దాడి చేసింది. స్కూల్ ముగిసిన తర్వాత చిన్నారిని కొట్టడమే కాకుండా.. ఆమెపై కాలు వేసి తొక్కిన ఘటన వీడియోగా రికార్డ్ అయి వైరల్ అయింది. తీవ్ర జ్వరంతో ఆసుపత్రిలో చేరిన చిన్నారి తల్లిదండ్రులు జీడిమెట్ల పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి.. ఆయాను అదుపులోకి తీసుకున్నారు. పిల్లలను ఆయాలకు అప్పగించే విషయంలో ఈ ఘటన తల్లిదండ్రుల్లో తీవ్ర ఆందోళన పెంచింది. మానవత్వం, దయ వంటి సుగుణాలు కరువవుతున్న ప్రస్తుత సమాజంలో.. హైదరాబాద్ నగరంలో చోటుచేసుకున్న ఒక దారుణమైన ఘటన ప్రతి ఒక్కరినీ దిగ్భ్రాంతికి గురిచేసింది. జీడిమెట్ల ప్రాంతంలోని ఒక ప్రైవేట్ పాఠశాలలో.. నర్సరీ చదువుతున్న ఒక చిన్నారి పట్ల అదే స్కూల్‌కు చెందిన ఆయా అత్యంత కర్కశంగా.. పాశవికంగా ప్రవర్తించిన తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారడంతో.. పిల్లలను ఆయాలకు, పాఠశాలలకు అప్పగించడానికి తల్లిదండ్రులు తీవ్రంగా భయపడిపోతున్నారు.

జీడిమెట్ల పరిధిలోని షాపూర్ నగర్‌లోని పూర్ణిమ స్కూల్‌లో ఈ దారుణం జరిగింది. శనివారం స్కూల్ ముగిసిన తర్వాత.. నర్సరీ చిన్నారిపై ఆయా విచక్షణారహితంగా దాడి చేసింది. చిన్నారిని ఇష్టానుసారం కొట్టడమే కాక.. ఆమెపై కాలు వేసి తొక్కుతూ దారుణంగా హింసించింది. ఆయా ఆ విధంగా పాశవికంగా దాడి చేస్తుండగా పక్క భవనంలో ఉన్న ఒక యువకుడు తన సెల్ ఫోన్‌లో రికార్డ్ చేశాడు. ఇంటికి వచ్చిన బాలికకు తీవ్ర జ్వరం రావడంతో.. ఆమె తల్లిదండ్రులకు అసలు విషయం చెప్పింది. దీంతో తల్లిదండ్రులు వెంటనే పాఠశాల యాజమాన్యాన్ని ప్రశ్నించారు. రాత్రి నుంచి బాలిక ఆహారం తీసుకోవడం మానేయడం.. తీవ్ర జ్వరంతో బాధపడుతుండటంతో ఆసుపత్రికి తరలించారు. ఆదివారం ఆ వీడియో వాట్సాప్ గ్రూప్‌లలో వైరల్ కావడంతో.. తల్లిదండ్రులు ఆ వీడియో ఆధారంగా జీడిమెట్ల పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం బాలికకు స్థానిక ఆసుపత్రిలో అత్యవసర చికిత్స అందిస్తున్నారు. చిన్నారిపై జరిగిన పాశవిక దాడిని వైద్యులు కూడా ధ్రువీకరించారు. పోలీసులు తక్షణమే కేసు నమోదు చేసి.. ఆయాను అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు పాఠశాల ప్రిన్సిపల్‌తో పాటు యాజమాన్యానికి కూడా నోటీసులు పంపారు. విచారణ అనంతరం తగిన చర్యలు తీసుకుంటామని సీఐ వెల్లడించారు. ఇంతటి కర్కశమైన ఘటన జరిగినందుకు.. ఆ పాఠశాల గుర్తింపును రద్దు చేసి, సీజ్ చేయాలని తల్లిదండ్రులు, స్థానికులు తీవ్రంగా డిమాండ్ చేస్తున్నారు. నేటి నగర జీవితంలో భార్యాభర్తలు ఇద్దరూ ఉద్యోగం చేస్తే తప్ప ఇల్లు గడవడం కష్టంగా మారింది. ఈ పరిస్థితుల్లో.. ఇంట్లో పిల్లలను చూసుకునేందుకు పెద్దవారు లేనప్పుడు.. వేరే దారి లేక చిన్నపిల్లలను డేకేర్ సెంటర్లలో లేదా ఆయాల దగ్గర వదిలి వెళ్లక తప్పని పరిస్థితి. జీడిమెట్లలో జరిగిన ఈ ఘోరం.. ఉపాధి కోసం తాము తీసుకుంటున్న నిర్ణయం పిల్లల భద్రతకు ఏ విధంగా ముప్పు కలిగిస్తుందోనని ప్రతి తల్లిదండ్రులలోనూ భయాన్ని, ఆందోళనను పెంచింది. తమ పిల్లలను చూసుకునే బాధ్యత అప్పగించిన వ్యక్తులు ఇంత ఘోరంగా ఎలా ప్రవర్తించగలుగుతున్నారో అర్థం కాక.. తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు.

### పూర్ణిమ పాఠశాల ఘటనపై బాలల హక్కుల కమిషన్ స్పందన..

వివిధ సామాజిక మాధ్యమాల వేదికల ద్వారా.. జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని పూర్ణిమ పాఠశాలలో ఒక మహిళా సహాయకురాలు (ఆయా) నర్సరీ చిన్నారిని అమానుషంగా హింసించిన సంఘటనపై తనకు ఎన్నో ఫిర్యాదులు అందాయని తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు సరిత గోగుల చెప్పుకొచ్చారు. తాను వ్యక్తిగతంగా ఈ సమస్యను పరిశీలిస్తానని.. ఈ విషయంలో తక్షణమే దృష్టి సారించి.. కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు విజ్ఞప్తి చేస్తానన్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370